# జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

జన శ్రేయస్సే మా బాధ్యత



## విలేకరులు కావలెను

ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న జనం రిపోర్టర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారీగా రిపోర్టర్లు కావలెను. అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు సంప్రదించండి: 9398 15 6948



సంపుటి : 01 సంచిక : 328, ఎడిటర్: మార్పు సాయి కుమార్ పేజీలు : 08, వెల రూ. 5రూ/ మంగళవారం -01 - ఏప్రిల్ - 2025

Published From, Guntur : Circulatedat,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna,Kurnool ,Srikakulam, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad


## మోదీ పదవీ విరమణ చేయాలని ఆలోచిస్తున్నట్లుగా ఉంది



మోదీ పదేళ్లలో ఎప్పుడూ ఆరెస్సెస్ కార్యాలయానికి వెళ్లలేదన్న సంజయ్ రౌత్

పదవీ విరమణ చేయాలనే ఆలోచనతోనే వెళ్లి ఉంటారని వ్యాఖ్య

మోదీ నాయకత్వంలో ఇంకా చాలాకాలం పని చేస్తామన్న ఫడ్నవీస్

## ఆఫ్ షోర్ మైనింగ్ టెండర్లు రద్దు చేయండి...

### ప్రధాని మోదీకి రాహుల్ గాంధీ లేఖ



ఆఫ్ షోర్ మైనింగ్ టెండర్లపై రాహుల్ స్పందన

సముద్ర జీవులకు ముప్పు వాటిల్లుతుందని ఆందోళన

పర్యావరణ ప్రభావాలను అంచనా వేయకుండా అనుమతులు ఎలా ఇస్తారని విమర్శలు

## అరుణాచల్ ప్రదేశ్‌లో భూకంపం



**న్యూఢిల్లీ,:** అరుణాచల్ ప్రదేశ్ లో భూకంపం సంభవించింది. సోమవారం మధ్యాహ్నం 2:38 గంటల సమయంలో భూమి ఒక్కసారిగా కంపించింది. రిక్టరు స్కేలుపై భూకంపం తీవ్రత 3.5గా నమోదైనట్లు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ వెల్లడించింది. అరుణాచల్ ప్రదేశ్‌లోని షియోమి కేంద్రంగా భూమికి 10 కిలోమీటర్ల లోతులో భూకంపం కేంద్రాన్ని గుర్తించినట్లు తెలిపింది. అయితే, భూ ప్రకంపనలు స్వల్ప స్థాయిలోనే ఉండటంతో ప్రాణ,

## ఔరంగజేబ్ సమాధిపై రాజాసింగ్ సంచలన వ్యాఖ్యలు



- ఔరంగజేబ్ సమాధిని కూల్చివేస్తామన్న రాజాసింగ్
- మహారాష్ట్ర హిందువులకు మద్దతుగా తెలంగాణ హిందువులు వెళతారని వ్యాఖ్య
- మోదీ అజెండాలో భారత్ ను హిందూ దేశంగా మారుస్తామనే ప్రకటన ఉండాలని విన్నపం

## హెచ్‌సీఏ, సన్ రైజర్స్ హైదరాబాద్ వివాదంపై స్పందించిన రేవంత్ రెడ్డి

### ఉచిత టిక్కెట్ల కోసం హెచ్‌సీఏ నుంచిబెదిరింపులు వస్తున్నాయన్న సన్ రైజర్స్ ప్రతినిధి

- ముఖ్యమంత్రి దృష్టికి వెళ్లిన హెచ్‌సీఏ, సన్ రైజర్స్ వివాదం
- హెచ్‌సీఏపై వస్తోన్న ఆరోపణల మీద విచారణ జరపాలని సీఎం ఆదేశాలు



**హైదరాబాద్, :** హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ), సన్ రైజర్స్ హైదరాబాద్ (ఎస్ఆర్‌హెచ్) మధ్య నెలకొన్న వివాదంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. ఈ వ్యవహారంపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. హెచ్‌సీఏపై వస్తున్న ఆరోపణలపై విచారణ జరపాలని విజిలెన్స్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఐపీఎల్ టిక్కెట్లు, పాసుల కోసం హెచ్‌సీఏ వేధిస్తోందని సన్ రైజర్స్ హైదరాబాద్ ఆరోపణలు చేసింది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి స్పందించారు. ఉచిత టిక్కెట్ల కోసం హెచ్‌సీఏ నుంచి బెదిరింపులు ఎదురువుతున్నాయని ఆరోపణలు వచ్చాయని, ఈ అంశంపై తీవ్ర ఆందోళన చెందినట్లు హెచ్‌సీఏ కోశాధికారికి సన్ రైజర్స్

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన వాన్ గార్డ్ సంస్థ సీఈవో, ప్రతినిధులు



హైదరాబాద్‌లో గ్లోబల్ కేపబిలిటీ సెంటర్‌ను ఏర్పాటు చేయనున్నట్లు వాన్ గార్డ్ సీఈవో వెల్లడి

దేశంలోనే తొలి కార్యాలయాన్ని హైదరాబాద్‌లో స్థాపించనున్నట్లు వెల్లడి

2,500 మందికి ఉద్యోగ అవకాశాలు వస్తాయన్న సీఈవో

## ఇదేనా సనాతన ధర్మం?... దేవుడు అన్నీ గమనిస్తున్నాడు



తిరుమల శ్రీవారికి నిద్ర కరవు అంటూ ఓ పత్రికలో కథనం

సామాన్య భక్తులకు దర్శనాలు తగ్గించి... బ్రేక్ దర్శనాలు పెంచారన్న రోజా

సిఫారసు లేఖలకు ప్రాధాన్యత ఇచ్చి, డబ్బున్న వారికే అవకాశం కల్పిస్తున్నారని విమర్శలు

## వైసీపీ హయాంలో ఉపాధి హామీ పనుల్లో రూ. 250 కోట్ల అవినీతి: పవన్ కల్యాణ్



- ఉపాధి హామీ నిధుల దుర్వినియోగంపై అసెంబ్లీలో ప్రశ్నోత్తరాలు
- మొత్తం రూ.250 కోట్ల అవినీతి జరిగినట్లు అధికారులు ఇచ్చిన నివేదికల ద్వారా వెల్లడైందన్న పవన్
- ఆ సమయంలో మాట్లాడిన డిప్యూటీ సీఎం

**అమరావతి,:** ఏపీ ఉపాధి హామీ పథకంలో గత వైసీపీ ప్రభుత్వ హయాంలో భారీగా అవినీతి జరిగిందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అసెంబ్లీలో ఆరోపించారు. ఉపాధి హామీ నిధుల దుర్వినియోగంపై అసెంబ్లీలో జరిగిన ప్రశ్నోత్తరాల సమయంలో ఆయన మాట్లాడారు. మొత్తం రూ.250 కోట్ల అవినీతి జరిగినట్లు అధికారులు ఇచ్చిన

## బ్రాండ్ బాబుతో పాటు బ్రాండ్ విశాఖ కూడా తిరిగొచ్చింది

- 10 నెలల్లోనే రాష్ట్రానికి రూ. 8 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయన్న మంత్రి
- ఏపీ ఆర్థికాభివృద్ధిలో విశాఖ నగరం గుండెకాయ లాంటిదని వ్యాఖ్య
- విశాఖ నగరాన్ని ఎకనమిక్ పవర్ హౌస్ గా తీర్చిదిద్దుతామని వెల్లడి
- తాజ్-వరుణ్ బే శాండ్స్ హోటల్ కు మంత్రి లోకేశ్ శంకుస్థాపన



**అమరావతి,:** "బ్రాండ్ బాబు తిరిగి వచ్చాడు... దాంతోపాటు బ్రాండ్ వైజాగ్ తిరిగొచ్చింది. ఒక ప్రభుత్వంగా బ్రాండ్ వైజాగ్‌ను పునరుద్ధరించాలని మేము నిశ్చయించుకున్నాం. గత 10 నెలల చంద్రబాబు నాయుడు గారి నేతృత్వంలోని ప్రజాప్రభుత్వంలో పరిశ్రమదారుల్లో విశ్వాసాన్ని పెంపొందించి, రాష్ట్రాన్ని తిరిగి గాడిలో పెట్టగలిగాం. వ్యాపార అనుకూలమైన వాతావరణాన్ని సృష్టించి, రాష్ట్రానికి పెద్దఎత్తున కంపెనీలను రప్పించగలిగాం" అని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. విశాఖ బీచ్ రోడ్డులో తాజ్-వరుణ్ గ్రూప్ ఆధ్వర్యంలో వరుణ్ బే శాండ్స్ పేరిట నూతనంగా నిర్మించతలపెట్టిన కొత్త అత్యాధునిక హోటల్, ఆఫీస్ టవర్ కు మంత్రి లోకేశ్, తన తల్లి భువనేశ్వరితో

## ఏపీలో కక్ష రాజకీయాలకు బలవుతున్న బడుగు, బలహీన వర్గాలు

- మళ్లీ పగడ విప్పిన ఫ్యాక్షన్ రాజకీయాలు
- "రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయి
- బడుగు, బలహీన వర్గాల వారిని కక్ష రాజకీయాలకు బలిచేస్తున్నారు"
- లింగమయ్య కుటుంబానికి అండగా..
- వైఎస్సార్‌సీపీ నేతలపై తప్పుడు కేసులు నమోదు చేయడం దుర్మార్గం



**గుంటూరు,:** కూటమి పాలనలో రాజకీయ ఆధిపత్యం కోసం టీడీపీ చేస్తున్న అరాచకాలను, అఘాయిత్యాలను వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. మళ్లీ పగడ విప్పిన ఫ్యాక్షన్ రాజకీయానికి.. తాజాగా రాప్తాడులో బలైన వైఎస్సార్‌సీపీ కార్యకర్త కురుబ లింగమయ్య ఉదంతంపై

## రాష్ట్రంలో రెండే రెండు బంగారు కుటుంబాలు ఉన్నాయి



- చంద్రబాబు ఎంత సంపద సృష్టించారో చెప్పాలన్న అంబటి
- పీ4 పేరుతో అందరినీ ఏప్రిల్ ఫూల్ చేశారని వ్యాఖ్య
- రాష్ట్రంలో చంద్రబాబు, పవన్ కుటుంబాలే బంగారు కుటుంబాలని విమర్శ

## పవన్ సెల్ఫ్ గోల్

### జగన్ చేతికి బ్రహ్మాస్త్రం, బీజేపీ అలర్ట్..!!



**అమరావతి,:** ఏపీ రాజకీయాలు అనూహ్యంగా మారుతున్నాయి. కూటమిలోని మూడు పార్టీలు జగన్ లక్ష్యంగా రాజకీయం చేస్తున్నాయి. 2024 ఎన్నికల్లో పవన్ కారణంగా కూటమి అధికారంలోకి వచ్చిందని ప్రధాని సహా ముఖ్య నేతలు ప్రశంసించారు. డిప్యూటీ సీఎం అయిన తరువాత పవన్ చొరవ పైనా సానుకూల స్పందన కనిపించింది. అయితే, కొంత కాలంగా పవన్ తీరు లో మార్పు కనిపిస్తోంది. పవన్ చేస్తున్న భిన్న వ్యాఖ్యలు జనసేన శ్రేణులకే అంతు చిక్కటం లేదు. బలం పెంచుకోవాల్సిన సమయంలో పవన్ తీరు జగన్ పార్టీకి అస్త్రంగా మారుతోంది. దీంతో, బీజేపీ అలర్ట్ అయింది. ఏపీలో కొత్త రాజకీయం ఆసక్తి కరంగా మారుతోంది.

## మోదీ పదవీ విరమణ చేయాలని ఆలోచిస్తున్నట్లుగా ఉంది

**న్యూఢిల్లీ,:** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పదవీ విరమణ చేయాలని ఆలోచనలో ఉన్నారేమోనని, అందుకే ఆయన ఆర్ఎస్ఎస్ కార్యాలయానికి వెళ్లి ఉండవచ్చని శివసేన (యూబీటీ) నేత సంజయ్ రౌత్ అన్నారు. మోదీ నాగ్‌పూర్‌లోని ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించడంపై సంజయ్ రౌత్ స్పందిస్తూ, గత పదేళ్లలో ఆయన ఎప్పుడూ ఆ కార్యాలయానికి వెళ్లలేదని, ఇప్పుడు వెళ్లడానికి ముఖ్య కారణం ఏదైనా ఉండి ఉండవచ్చని అభిప్రాయపడ్డారు. తన పదవీ విరమణ ప్రణాళికల గురించి ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్‌తో చర్చలు జరపడానికి ఆయన అక్కడకి వెళ్లి ఉంటారని భావిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఆర్ఎస్ఎస్ దేశ నాయకత్వంలో మార్పును కోరుకుంటున్నట్లు తాను భావిస్తున్నానని, వారు తదుపరి బీజేపీ చీఫ్‌ను ఎన్నుకోవాలనుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు. ఆర్ఎస్ఎస్ నియమాల ప్రకారం మోదీ కూడా రాజకీయాల నుంచి విరమించాలని కోరుకుంటున్నట్లుగా ఉందని ఆయన అన్నారు. అందుకే ప్రధాని మోదీ మోహన్ భగవత్‌ను కలిసి పదవీ విరమణ పత్రాన్ని సమర్పించి ఉంటారని ఆయన పేర్కొన్నారు. మోదీ రాజకీయ వారసుడు మహారాష్ట్ర నుంచే వస్తాడని తాను బలంగా విశ్వసిస్తున్నానని సంజయ్ రౌత్ అన్నారు.

సంజయ్ రౌత్ వ్యాఖ్యలపై స్పందించిన ఫడ్నవీస్

సంజయ్ రౌత్ వ్యాఖ్యలపై మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ స్పందించారు. మోదీ నాయకత్వంలో తాము ఇంకా చాలా ఏళ్లు పని చేస్తామని అన్నారు. 2029లోనూ ఆయన ప్రధానిగా సేవలు అందిస్తారని ధీమా వ్యక్తం చేశారు. సమర్థవంతమైన నాయకుడు తమను నడిపిస్తున్నప్పుడు వారసుడి కోసం వెతకాల్సిన అవసరం లేదని అన్నారు. నరేంద్ర మోదీ 11 ఏళ్ల క్రితం ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు. ఆయన తొలిసారిగా ఆదివారం నాడు ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించారు.

## ఆఫ్ షోర్ మైనింగ్ టెండర్లు రద్దు చేయండి...
### ప్రధాని మోదీకి రాహుల్ గాంధీ లేఖ

**న్యూఢిల్లీ,:** కేరళ, గుజరాత్, అండమాన్ నికోబార్ దీవుల సముద్ర తీరాల్లో (ఆఫ్ షోర్ మైనింగ్) తవ్వకాలకు అనుమతిస్తూ జారీ చేసిన టెండర్లను రద్దు చేయాలని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి లేఖ రాశారు. ఆఫ్ షోర్ మైనింగ్ వల్ల సముద్ర జీవులకు ముప్పు వాటిల్లుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభావాలను క్షుణ్ణంగా అంచనా వేయకుండా ప్రైవేట్ సంస్థలకు సముద్ర గనుల తవ్వకాల కేటాయింపులు చేయడం ఆందోళన కలిగిస్తోందని తెలిపారు. "కేరళ, గుజరాత్, అండమాన్ నికోబార్ తీరాల్లో సముద్ర గనుల తవ్వకాలకు కేంద్ర ప్రభుత్వం అనుమతించిన నిర్ణయాన్ని నేను తీవ్రంగా ఖండిస్తున్నాను" అని ప్రధాన మంత్రికి రాసిన లేఖలో ఆయన పేర్కొన్నారు. పర్యావరణ ప్రభావాలను అంచనా వేయకుండా సముద్ర గనుల తవ్వకాల టెండర్లను జారీ చేసిన విధానానికి వ్యతిరేకంగా తీర ప్రాంత ప్రజలు నిరసన తెలుపుతున్నారని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. దీనివల్ల తమ జీవనోపాధి, జీవన విధానంపై ప్రభావం చూపుతుందని లక్షలాది మంది మత్స్యకారులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారని వివరించారు. 2023లో సవరించిన ఆఫ్ షోర్ ఏరియాస్ మినరల్ (డెవలప్‌మెంట్ అండ్ రెగ్యులేషన్) చట్టంపై తీవ్ర అభ్యంతరాలు ఎదుర్కొన్నాయని రాహుల్ గాంధీ తెలిపారు. ఆఫ్ షోర్ మైనింగ్ వల్ల సముద్ర జీవులకు ముప్పు, పగడపు దిబ్బలకు నష్టం మరియు చేపల నిల్వలు తగ్గిపోవడం వంటి ప్రతికూల ప్రభావాలు కలుగుతాయని అనేక అధ్యయనాలు సూచిస్తున్నాయని పేర్కొన్నారు.

## అరుణాచల్ ప్రదేశ్‌లో భూకంపం

**న్యూఢిల్లీ,:** అరుణాచల్ ప్రదేశ్ లో భూకంపం సంభవించింది. సోమవారం మధ్యాహ్నం 2:38 గంటల సమయంలో భూమి ఒక్కసారిగా కంపించింది. రిక్టరు స్కేలుపై భూకంపం తీవ్రత 3.5గా నమోదైనట్లు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ వెల్లడించింది. అరుణాచల్ ప్రదేశ్‌లోని షియోమి కేంద్రంగా భూమికి 10 కిలోమీటర్ల లోతులో భూకంపం కేంద్రాన్ని గుర్తించినట్లు తెలిపింది. అయితే, భూ ప్రకంపనలు స్వల్ప స్థాయిలోనే ఉండటంతో ప్రాణ, ఆస్తి నష్టం సంభవించలేదు. భూమి ఒక్కసారిగా కంపించడంతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ఇళ్లు, కార్యాలయాల నుంచి బయటకు పరుగులు తీశారు. కాగా, గత మూడు రోజులుగా భూకంపం అంటేనే ప్రజలు వణికిపోతున్నారు. శుక్రవారం మధ్యాహ్నం మయన్మార్ , థాయ్‌లాండ్ దేశాలను నిమిషాల వ్యవధిలోనే అత్యంత శక్తిమంతమైన భూకంపాలు వణికించిన విషయం తెలిసిందే. ఈ విపత్తు తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. ముఖ్యంగా మయన్మార్‌లో వేల సంఖ్యలో ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. ఈ విపత్తులో 2,028 మంది మరణించినట్లు మయన్మార్ సైన్యాన్ని ఊటంకిస్తూ వాల్ స్ట్రీట్ జర్నల్ నివేదించింది. సుమారు 3,408 మంది గాయపడ్డట్లు పేర్కొంది. 300 మంది ఆచూకీ గల్లంతైనట్లు తెలిపింది. అయితే, మయన్మార్ స్టేట్ మీడియా మాత్రం 1700 మంది మరణించినట్లు వెల్లడించింది. మరోవైపు థాయ్‌లాండ్‌లోనూ పలువరు ప్రాణాలు కోల్పోయారు. ఈ ప్రకృతి ప్రకోపానికి భారీ భవంతులు పేకమేడల్లా కూలిపోయాయి. రోడ్లు, వంతెనలు, ఎయిర్‌పోర్ట్‌లు, ఇళ్లు ధ్వంసమయ్యాయి. ప్రస్తుతం ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఈ విపత్తు కారణంగా మృతుల సంఖ్య 10 వేలు దాటే అవకాశముందని యునైటెడ్ స్టేట్స్ జియోలాజికల్ సర్వే అంచనా వేస్తున్నది.

## ఔరంగజేబ్ సమాధిపై రాజాసింగ్ సంచలన వ్యాఖ్యలు

**హైదరాబాద్, :** మొఘల్ చక్రవర్తి ఔరంగజేబ్ సమాధి అంశం ప్రస్తుతం దేశ వ్యాప్తంగా వివాదానికి కేంద్ర బిందువుగా మారిన సంగతి తెలిసిందే. తాజాగా తెలంగాణ బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ కూడా ఈ అంశంపై సంచలన వ్యాఖ్యలు చేశారు. ఔరంగజేబ్ సమాధిని కూల్చి వేస్తామని, సముద్రంలో పడేస్తామని ఆయన అన్నారు. అవసరమైతే మహారాష్ట్ర హిందువులకు మద్దతుగా తెలంగాణ హిందువులు వెళతారని చెప్పారు. అయోధ్యలో రామమందిర నిర్మాణం పూర్తయిన తర్వాత ఔరంగజేబ్, బాబర్ వారసులు ఆందోళనకు గురవుతున్నారని ఎద్దేవా చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ అజెండాలో భారత్ ను హిందూ దేశంగా మారుస్తామనే ప్రకటన ఉండాలని రాజాసింగ్ కోరారు. వచ్చే ఎన్నికలు హిందూ దేశ భవిష్యత్తు, కాశీ, మథుర అంశాలపై ఆధారపడతాయని చెప్పారు. గత ఏడాది శ్రీరామనవమి శోభాయాత్రకు పోలీసులు అనుమతిని నిరాకరించారని... ఎంఐఎం ఆదేశాలతోనే ఇలా జరిగిందని మండిపడ్డారు. శోభాయాత్రకు ఈసారి దరఖాస్తు కూడా చేయలేదని చెప్పారు. ఔరంగజేబ్ సమాధి వివాదంలోకి వెళితే... సమాధిని కూల్చివేయాలంటూ ఇటీవల డిమాండ్లు వినిపించాయి. దీంతో మహారాష్ట్రలోని శంభాజీనగర్ జిల్లా ఖుల్దాబాద్ లో ఉన్న ఔరంగజేబ్ సమాధి వద్దకు వెళ్లే సందర్శకులపై ప్రభుత్వం ఆంక్షలు విధించింది. వివాదం చాలా సున్నితమైన అంశం కావడంతో... పలు ప్రాంతాల్లో పోలీసు భద్రతను కట్టుదిట్టం చేశారు. ఈ క్రమంలో అక్కడ చోటుచేసుకున్న ఘర్షణలు ఇతర ప్రాంతాలకు కూడా విస్తరించాయి. కొందరు వ్యక్తులు విధుల్లో ఉన్న మహిళా పోలీసు అధికారితో అసభ్యంగా ప్రవర్తించారు. ఈ ఘటనపై కేసు నమోదయింది. నాగపూర్ లో జరిగిన అల్లర్లకు సూత్రధారిగా భావిస్తున్న ఒక వ్యక్తిని అరెస్ట్ చేశారు.

## ఇదేనా సనాతన ధర్మం?... దేవుడు అన్నీ గమనిస్తున్నాడు

**అమరావతి,:** కూటమి ప్రభుత్వంపై మాజీ మంత్రి రోజా మరోసారి ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వంలో మనుషులకే కాదు... చివరికి ఆ దేవదేవుడికి కూడా నిద్ర లేకుండా పోతోందని పేర్కొన్నారు. జగనన్న పాలనలో తిరుమలలో రోజుకు లక్ష మందికి పైగా భక్తులకు దర్శన భాగ్యం ఉండేదని, కానీ ఇప్పుడు స్వామికి నిద్ర లేకుండా చేస్తూ, భక్తుల సంఖ్యను తగ్గిస్తున్నారని విమర్శించారు. దర్శనాల సంఖ్యను 60 వేల వరకు పరిమితం చేస్తూ... రోజుకు 7 వేల నుంచి 10 వేల బ్రేక్ దర్శనాలకు ప్రాధాన్యత ఇస్తున్నారంటూ టీటీడీని తప్పుబట్టారు. దీంతో సామాన్య భక్తులకు స్వామి దర్శనం మరింత దూరమవుతోందని రోజా ఆవేదన వ్యక్తం చేశారు. సిఫారసు లేఖలకు ప్రాధాన్యత ఇచ్చి, డబ్బు ఉన్న వారికే దర్శన అవకాశం కల్పిస్తున్నారని... ఇదేనా కూటమి, పవన్ కల్యాణ్, బీజేపీ సనాతన ధర్మం? ఇదేనా చంద్రబాబు గారి నమూనా ప్రక్షాళన? అంటూ మండిపడ్డారు. భగవంతుడు అన్నీ గమనిస్తున్నాడు అంటూ రోజా ట్వీట్ చేశారు. 'ఏడుకొండల స్వామికి కునుకు కరవు' అంటూ ఓ పత్రికలో వచ్చిన కథనాన్ని కూడా రోజా పంచుకున్నారు.

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన వాన్ గార్డ్ సంస్థ సీఈవో, ప్రతినిధులు

**హైదరాబాద్, :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో వాన్ గార్డ్ సంస్థ సీఈవో సమావేశమయ్యారు. అనంతరం సీఈవో మరియు కంపెనీ ప్రతినిధులు మాట్లాడుతూ, హైదరాబాద్‌లో గ్లోబల్ కేపబులిటీ సెంటర్‌ను ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. దేశంలోనే మొట్టమొదటి కార్యాలయాన్ని హైదరాబాద్‌లో స్థాపించనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యాలయం అందుబాటులోకి వస్తే దాదాపు 2,500 మందికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఏఐ, డేటా సెంటర్, మొబైల్ ఇంజినీరింగ్ రంగాల్లో నిపుణులకు తమ సంస్థల్లో అవకాశాలు లభిస్తాయని వాన్ గార్డ్ ప్రతినిధులు పేర్కొన్నారు. ప్రభుత్వ ప్రోత్సాహకర విధానాల వల్లే హైదరాబాద్‌ను ఎంచుకున్నట్లు వారు తెలిపారు. అంతేకాకుండా, అన్ని రంగాల నిపుణులు హైదరాబాద్‌లో అందుబాటులో ఉన్నారని వారు అభిప్రాయపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, హైదరాబాద్ నగరాన్ని గ్లోబల్ కేపబులిటీ సెంటర్ హబ్‌గా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు.

## రాష్ట్రంలో రెండే రెండు బంగారు కుటుంబాలు ఉన్నాయి



**అమరావతి,:** ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుపై వైసీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు మరోసారి విమర్శలు గుప్పించారు. సంపద సృష్టిస్తామని చంద్రబాబు చెప్పారని... ఈ తొమ్మిది నెలల పాలనలో ఎంత సంపద సృష్టించారో చెప్పాలని అన్నారు. వైసీపీ ప్రభుత్వ పాలనలోని పథకాలకు కూడా పాతర వేశారని మండిపడ్డారు. పీ4 పేరుతో రాష్ట్ర ప్రజలందరినీ చంద్రబాబు ఏప్రిల్ ఫూల్ చేశారని చెప్పారు. పేదలను మరింత పేదలుగా చేస్తున్నారని విమర్శించారు. మెడికల్ సీట్లను డబ్బున్నోళ్లకు ఇస్తున్నారని దుయ్యబట్టారు. వైద్య కళాశాలలు, గ్రామీణ ప్రాంతాల్లోని రోడ్లు, పోర్టులను ప్రైవేటు పరం చేస్తున్నారని ఆరోపించారు. గత టీడీపీ ప్రభుత్వంలో 58 కార్పొరేషన్లను ప్రైవేటు పరం చేసిన ఘనత చంద్రబాబుదని చెప్పారు. పీ4 పేరుతో డబ్బులు ఉన్నవాళ్లని, బడా బాబుల్ని వేదికపై కూర్చోబెడుతున్నారని అన్నారు. గతంలో జన్మభూమి, శ్రమదానం అని ప్రచారం చేసుకున్న చంద్రబాబు... ఇప్పుడు పీ4 పేరుతో ప్రచారం చేసుకుంటున్నారని విమర్శించారు. రాష్ట్రంలో రెండే రెండు బంగారు కుటుంబాలు ఉన్నాయని... ఒకటి చంద్రబాబుది, మరొకటి పవన్ కల్యాణ్ దని అంబటి దుయ్యబట్టారు. పుట్టినప్పటి నుంచి చంద్రబాబు చేసినవన్నీ తప్పులేనని అన్నారు. ఎన్టీఆర్ దగ్గర పని చేసి... ఆయన పని పూర్తి చేశారని విమర్శించారు. లోకేశ్ లాంటి అసమర్థుడిని ప్రజలపై రుద్దాలని ప్రయత్నిస్తున్నారని ఎద్దేవా చేశారు. లోకేశ్ డబ్బులు వసూలు చేసి పవన్ కు ప్యాకేజ్ ఇస్తున్నారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వానికి నూకలు చెల్లాయని... ప్రభుత్వంపై ప్రజలు తిరగబడే రోజు దగ్గరపడిందని చెప్పారు.

# బ్రాండ్ బాబుతో పాటు బ్రాండ్ విశాఖ కూడా తిరిగొచ్చింది

మొదటి పేజి తరువాయి



మంత్రి లోకేశ్, తన తల్లి భువనేశ్వరితో కలిసి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ... "వైజాగ్ ఎల్లప్పుడూ మా హృదయానికి దగ్గరగా ఉంటుంది. ఈ నగరం కేవలం ఒక అందమైన తీరప్రాంతం మాత్రమే కాదు, తెలుగుదేశం పార్టీకి కంచుకోటలాంటిది. దశాబ్దాలుగా వైజాగ్ మాకు అండగా నిలిచింది. ప్రపంచస్థాయి పెట్టుబడి గమ్యస్థానంగా విశాఖను అభివృద్ధి చేసేందుకు మేము కట్టుబడి ఉన్నాం. నేటి ఈ కార్యక్రమం మా దార్శనికతకు నిదర్శనం. తాజ్-వరుణ్ గ్రూప్ అధినేతలు, గౌరవనీయ పరిశ్రమ ప్రముఖులు, ప్రభుత్వ అధికారులు, ఈరోజు ఇక్కడకు వచ్చిన విశిష్ట అతిథులందరికీ నా హృదయపూర్వక శుభాకాంక్షలు. గత పాలకులు విధ్వంసక విధానాలతో ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక, వ్యాపార వాతావరణానికి అపారమైన నష్టాన్ని కలిగించారు. అప్పటి ప్రభుత్వ అస్తవ్యస్త విధానాలతో ఎంతోమంది పెట్టుబడిదారులు పొరుగు రాష్ట్రాలకు తరలివెళ్లారు. ప్రధాన ప్రాజెక్టులన్నీ నిలిచిపోయాయి. గత ప్రభుత్వ తిరోగమన విధానాలు ఆర్థిక స్తబ్దతకు దారితీశాయి. ఫలితంగా రాష్ట్రంలో గణనీయమైన పెట్టుబడులు పెట్టాలని ప్లాన్ చేసిన లూలూ వంటి కంపెనీలు వెనక్కి వెళ్లిపోయాయి" అని మంత్రి లోకేశ్ అన్నారు.

విశాఖలో ఐటీ ద్వారా 5లక్షల ఉద్యోగాలు...

అత్యంత క్లిష్టమైన పరిస్థితుల్లో సైతం విశాఖ ప్రజలు మాకు అండగా నిలిచారు. 2019లో రాష్ట్రమంతటా ఎదురుగాలి వీచినా విశాఖలో మమ్మల్ని ఆదరించారు. చంద్రబాబు నాయుడు గారిని 53 రోజులు జైలులో నిర్బంధించినప్పుడు పెద్దఎత్తున ఆందోళనలు చేపట్టారు. ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణ అన్నది మా నినాదం. వరుణ్ గ్రూప్ నిర్మిస్తున్న ఐకానిక్ టవర్స్ కేవలం విశాఖకే ఐకానిక్ కాదు, యావత్ భారతదేశానికి ఐకానిక్ గా నిలవబోతోంది. గత ఐదేళ్లలో రాష్ట్రంలోని పారిశ్రామికవేత్తలతో పాటు విశాఖ ప్రజలు ఎంతో ఇబ్బందిపడ్డారు. మా అధినేత చంద్రబాబు రామతీర్థం వెళుతుంటే దంపర్లు, టిప్పర్లు అడ్డుపెట్టారు. ఎయిర్ ఇండియా నుంచి త్వరలో రాష్ట్రానికి శుభవార్త రాబోతోంది. భారతదేశ 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీలో విశాఖ రీజియన్ కీలకపాత్ర వహించబోతోంది. విశాఖను ఐటీ హబ్ గా అభివృద్ధి చేసి, రాబోయే అయిదేళ్లలో యువతకు 5 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం. అన్నింటికంటే ముఖ్యమైన ఇన్ ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తున్నాం. రాష్ట్రంలో టూరిజం అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు, టూరిజం మంత్రి దుర్గేశ్ ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారు. రాష్ట్రంలో రాబోయే 5 ఏళ్లలో 50 వేల హోటల్ రూమ్ లు అందుబాటులో ఉండేలా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. విశాఖ నగరంలో అత్యాధునిక సౌకర్యాలతో వరల్డ్ క్లాస్ క్రికెట్ స్టేడియం ఇప్పటికే అందుబాటులో ఉంది. భోగాపురం ఎయిర్ పోర్టు త్వరలో పూర్తి కాబోతోంది. దేశంలో 5వ అతిపెద్ద ఆర్థిక నగరంగా విశాఖపట్నం అవతరించబోతోంది.

విశాఖను ఇన్నొవేషన్, బిజినెస్ హబ్ గా తీర్చిదిద్దుతాం...

విశాఖనగరాన్ని ఆతిథ్యం, వాణిజ్యం, ఆవిష్కరణల కేంద్రంగా మార్చే మా ప్రయాణంలో తాజ్ వరుణ్ గ్రూప్ కొత్త పెట్టుబడి మరో మైలురాయిగా నిలుస్తుంది. ఈ ప్రాజెక్ట్ లో రూ. 500 కోట్ల సంయుక్త పెట్టుబడి రాష్ట్రానికి రానుంది. ఆంధ్రప్రదేశ్ లో ప్రీమియం హోటల్, గ్రేడ్-ఏ ఆఫీస్ బ్లాక్ రెండూ కలిగి ఉన్న ఏకైక పెట్టుబడి ఇది. ఈ పరిణామం విశాఖ నగరం స్కైలైన్‌ను పునర్నిర్వచించడమేగాక లగ్జరీ, వ్యాపారం, ఆవిష్కరణలలో కొత్త ప్రమాణాలను నిర్దేశిస్తుంది. ఈ ప్రాజెక్ట్ ద్వారా ఫేజ్-1లో 3,500 ప్రత్యక్ష ఉద్యోగాలు, అదనంగా 500 పరోక్ష ఉద్యోగాలను లభిస్తాయి. మన యువతకు జీవనోపాధి అవకాశాలు, వైజాగ్‌లో బలమైన ఆర్థిక వ్యవస్థకు పునాదికి దోహదపడుతుంది. ఈ ప్రాజెక్ట్ కేవలం ఒక లగ్జరీ హోటల్ గా మాత్రమే కాకుండా భవిష్యత్తు ఔత్సాహికుల కోసం ఒక మంచి పర్యావరణ వ్యవస్థను సృష్టిస్తుంది. యువ పారిశ్రామికవేత్తలు, ఐటీ నిపుణులు స్థాపించే స్టార్టప్‌లను ఇంక్యుబేట్ చేయడానికి ఆఫీస్ టవర్ ప్రత్యేక ప్రాంతాలను కలిగి ఉంటుంది. విశాఖ మహానగరం భారతదేశ భవిష్యత్తును నిర్దేశించే కొత్త తరం కంపెనీలకు కేంద్రబిందువుగా, ఆవిష్కరణల కేంద్రంగా ఉండాలని మేము కోరుకుంటున్నాం. చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ గ్లోబల్ టెక్నాలజీ, బిజినెస్ హబ్ గా మారే దిశగా వేగంగా అడుగులు వేస్తోంది. వేగవంతమైన పారిశ్రామికీకరణ కోసం స్టార్టప్‌లకు మద్దతు ఇవ్వడం, పరిశ్రమలు అభివృద్ధి చెందగల డైనమిక్ పర్యావరణ వ్యవస్థను అభివృద్ధి చేసేందుకు మేము కట్టుబడి ఉన్నాం.

స్నేహపూర్వక విధానాలతో పెరిగిన నమ్మకం...

ఆంధ్రప్రదేశ్ లో మేము తిరిగి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పెట్టుబడులను ఆకర్షించడానికి అవిశ్రాంతంగా కృషిచేస్తున్నాం. గత పది నెలల్లోనే ఆర్సెలర్ మిట్టల్, బీపీసీఎల్, టీసీఎస్, ఎన్‌టీపీసీ, ఎల్‌జీ, టాటా పవర్ వంటి అనేక ప్రధాన సంస్థలు రూ. 8 లక్షల కోట్ల విలువైన పెట్టుబడులు, 5 లక్షలకు పైగా ఉద్యోగావకాశాలు కల్పించడానికి ముందుకువచ్చాయి. ఈ పెట్టుబడులు మేం నిర్మిస్తున్న ప్రగతిశీల ఆంధ్రప్రదేశ్ కు నిదర్శనం. భారతదేశ మలిదశ ఆర్థికవృద్ధికి నాయకత్వం వహించేందుకు ప్రస్తుతం ఏపీ సిద్ధంగా ఉంది. చంద్రబాబు నేతృత్వంలో చేపడుతున్న స్నేహపూర్వక, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాల కారణంగా పరిశ్రమదారుల్లో నమ్మకం పెరగడమేగాక ఏపీ భవిష్యత్తుపై ఆశలు చిగురించాయి. మా ప్రభుత్వంపై నమ్మకంతో విశాఖనగరాన్ని తమ తదుపరి పెట్టుబడులకు ప్రధాన గమ్యస్థానంగా ఎంచుకున్న తాజ్-వరుణ్ గ్రూప్ నాయకత్వానికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు. మేము మా ఎన్నికల మ్యానిఫెస్టోలో 20 లక్షల ఉద్యోగాలను కల్పిస్తామని రాష్ట్రప్రజలకు ధైర్యంగా వాగ్దానం చేశాం. ఇచ్చిన మాట నిలబెట్టుకునే దిశగా ప్రస్తుతం మేం అడుగులు వేస్తున్నాం. రాష్ట్రంలో సృష్టించబడే ప్రతి ప్రత్యక్ష ఉద్యోగం మరో నాలుగు పరోక్ష ఉద్యోగాలను సృష్టిస్తుంది. ఇది రాష్ట్ర సమగ్రాభివృద్ధికి దోహదపడుతుంది. ఆంధ్రప్రదేశ్ లో పారిశ్రామిక పునరుజ్జీవనం కోసం మేం అనుసరిస్తున్న వ్యాపార అనుకూల విధానాలు... ఏపీని ఆవిష్కరణల కేంద్రంగా, స్థిరమైన ఆర్థికాభివృద్ధి దిశగా ముందుకు నడిపిస్తాయి. ఈ క్రమంలో విశాఖపట్నం ఏపీకి గుండెకాయగా నిలుస్తుంది. ఇది ప్రారంభం మాత్రమే... రాబోయే రోజుల్లో విశాఖను మరింత పచ్చదనంగా, సంపన్నవంతంగా, ఎకనమిక్ పవర్ హౌస్ గా తీర్చి దిద్దేందుకు అందరం కలిసికట్టుగా కృషిచేద్దాం.

విశాఖకే మణిహారంగా తాజ్-వరుణ్ బీచ్ శ్యాండ్స్...

హెరిటేజ్ గ్రూప్ ఎండీ నారా భువనేశ్వరి మాట్లాడుతూ.... వరుణ్ గ్రూప్ ఆధ్వర్యాన నిర్మితం కానున్న తాజ్-వరుణ్ బే శ్యాండ్స్ హోటల్ విశాఖనగరానికేగాక ఏపీకే మణిహారంగా నిలువబోతోందని తెలిపారు. వరుణ్ గ్రూప్ అధినేత ప్రభు కిశోర్ టీమ్ వర్క్ తో ఈ కొత్తప్రాజెక్టును విజయవంతంగా పూర్తిచేస్తారని అన్నారు. పదవులతో సంబంధం లేకుండా ప్రభు కిశోర్ తమ కుటుంబానికి ఎల్లవేళలా అప్యాయత కనబరుస్తూ మద్దతుగా నిలిచారని, ఆయన వండర్ ఫుల్, డిసిప్లెయిన్ ఎంటర్ ప్రెన్యూర్ అని అన్నారు. ఎంత ఎత్తుకు ఎదిగినా హుందాగా నిరాడంబరమైన జీవనాన్ని సాగిస్తూ సంస్థను విజయపథంలో నడిపిస్తున్నారని తెలిపారు. ప్రభు కిశోర్ విజయం వెనుక ఆయన భార్య లక్ష్మి పాత్ర కీలకమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో వరుణ్ గ్రూప్ చైర్మన్ ప్రభు కిశోర్, ఎండీ వరుణ్ దేవ్, డైరెక్టర్ హర్ష, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, మాజీ కేంద్ర మంత్రి అశోక్ గజపతిరాజు, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, విశాఖ ఎంపీ ఎం. శ్రీభరత్, అనకాపల్లి ఎంపీ సీఎం రమేశ్, నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు వంగలపూడి అనిత, నాదెండ్ల మనోహర్, కొల్లు రవీంద్ర, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, విశాఖ ఎమ్మెల్యేలు విష్ణుకుమార్ రాజు, వెలగపూడి రామకృష్ణ, ఏసీఏ మాజీ చైర్మన్ గంగరాజు, మాజీ ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీలో కక్ష రాజకీయాలకు బలవుతున్న బడుగు, బలహీన వర్గాలు



కార్యకర్త కురుబ లింగమయ్య ఉదంతంపై ఆయన దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. "రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయి. ఏపీలో చట్టబద్ధపాలన లేదు. వైఎస్సార్‌సీపీ కార్యకర్తలమీద, నాయకులమీద దాడులు పరిపాటిగా మారాయి. రక్షణ కల్పించాల్సిన పోలీసుల్లో కొందరు అధికారపార్టీ నాయకులతో కుమ్మక్కయ్యారు. రాష్ట్రంలో వ్యక్తుల భద్రతకు భరోసా లేని పరిస్థితులు నెలకొన్నాయి. బడుగు, బలహీన వర్గాల వారిని కక్ష రాజకీయాలకు బలిచేస్తున్నారు" అని ఆవేదన వ్యక్తం చేశారాయన. రామగిరి మండల ఉప ఎన్నికల్లో జరిగిన అరాచకాల వెనుక పోలీసుల వైఫల్యం తీవ్రంగా ఉంది. రామగిరిలో వైఎస్సార్‌సీపీకి చెందిన ఎంపీటీసీ సభ్యులు టీడీపీ నేతల దౌర్జన్యాలతో భయభ్రాంతులకు గురై ఎన్నికలను బహిష్కరించారు. అయినా పోలీసులు అధికార పార్టీకి వంతపాడుతూ పైగా వైఎస్సార్‌సీపీ నేతలపై తప్పుడు కేసులు నమోదు చేయడం దుర్మార్గం.

లింగమయ్య కుటుంబానికి అండగా..

కురుబ లింగమయ్య హత్యను ఖండిస్తున్నా. అధికారపార్టీ అన్యాయాలను ప్రశ్నించినందుకు.. వారి దాడులను వ్యతిరేకించినందుకు వైఎస్సార్‌సీపీకి చెందిన ఓ బీసీ కార్యకర్తను టీడీపీ నాయకులు పొట్టనపెట్టుకున్నారు. అధికార పార్టీ నేతల దారుణాలను అడ్డుకోవడంలో.. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడంలో వైఫల్యం కారణంగానే ఈ ఘటన జరిగింది. కురుబ లింగమయ్య కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా. లింగమయ్య కుటుంబానికి పార్టీ అండగా ఉంటుంది" అని వైఎస్ జగన్ అన్నారు.

## హెచ్‌సీఏ, సన్ రైజర్స్ హైదరాబాద్ వివాదంపై స్పందించిన రేవంత్ రెడ్డి



హెచ్‌సీఏ కోశాధికారికి సన్ రైజర్స్ ప్రతినిధి రాసిన లేఖ వెలుగులోకి వచ్చింది. ఒప్పందం ప్రకారం హెచ్‌సీఏకు 10 శాతం కాంప్లిమెంటరీ టిక్కెట్లను కేటాయిస్తున్నామని, 50 సీట్ల సామర్థ్యం కలిగిన ఎఫ్ 12ఏ కార్పొరేట్ బాక్సు టిక్కెట్లు కూడా అందులో భాగమేనని ఆయన లేఖలో పేర్కొన్నారు. అయితే ఈ ఏడాది దాని సామర్థ్యం 30 మాత్రమేనని, కాబట్టి అదనంగా 20 టిక్కెట్లు కేటాయించాలని అడిగారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ వ్యవహారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి వెళ్లింది. ఈ క్రమంలో హెచ్‌సీఏ తీరుపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. హెచ్‌సీఏపై వస్తున్న ఆరోపణలపై విచారణ జరపాలని ఆదేశించారు.

# పవన్ సెల్ఫ్ గోల్
## జగన్ చేతికి బ్రహ్మాస్త్రం, బీజేపీ అలర్ట్..!!

ఏపీలో కొత్త రాజకీయం ఆసక్తి కరంగా మారుతోంది. డిప్యూటీ సీఎం పవన్ లో భిన్న వైఖరి కనిపిస్తోంది. 2024 ఎన్నికల సమయంలో ఎన్ని విమర్శలు వచ్చినా 21 సీట్లకే పరిమితం అయిన పవన్ కూటమి విజయంలో కీలక పాత్ర పోషించారు. పవన్ ను ప్రధాని సహా ముఖ్య నేతలు ప్రశంసించారు. కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత పవన్ లో క్రమేణా మార్పు కనిపిస్తోంది. ఎన్నికల సమయంలో ప్రస్తావించిన అంశాలు.. ఇచ్చిన హామీల కు అనుగుణంగా పవన్ నడుచుకోవటం లేదనే చర్చ సోషల్ మీడియాలో వినిపిస్తోంది. పిఠాపురం వేదికగా హోం మంత్రి పైన చేసిన వ్యాఖ్యలు.. సీజ్ ది షిప్ వ్యవహారం పైన కూటమిలోనే భిన్నా భిప్రాయాలు వ్యక్తం అయ్యాయి. ఇక, పార్టీ ప్లీనరీ వేదికగా పవన్ తానే 43 ఏళ్ల టీడీపీని నిలబెట్టానని చెప్పుకొచ్చారు. ఇది కొందరు టీడీపీ నేతలకు నచ్చలేదు. టీడీపీని పవన్ నిలబెడితే.. గతంలో పొత్తులు పెట్టుకున్న ఇతర పార్టీలను పవన్ ఎందుకు నిలబెట్ట లేకపోయారనే ప్రశ్నలు ఎదురయ్యాయి. ఈ చర్చ ముగియకముందే.. ఇప్పుడు పీ4 కార్యక్రమంలో పవన్ భిన్నమైన వ్యాఖ్యలు చేసారు. తమ దగ్గర సత్తా లేనందునే 2014 నుంచి చంద్రబాబు నాయుడి కి మద్దతు ఇస్తున్నట్లు వ్యాఖ్యానించారు. పవన్ చేసిన ఈ వ్యాఖ్యలు జనసేన శ్రేణు లు విస్తుపోతున్నాయి. పవన్ తాజా వ్యాఖ్యలు జనసేన భవిష్యత్ కు నష్టం చేస్తాయనే ఆందోళన వారి లో కనిపిస్తోంది. పవన్ ప్రతీ సందర్భంగా మరో 15 ఏళ్లు చంద్రబాబు సీఎంగా ఉంటారని చెప్పటం సైతం జనసేన కేడర్ కు రుచించటం లేదు. పవన్ ను సీఎంగా చూడాలనేది తమ కోరిక అయితే, చంద్రబాబు సీఎంగా కొనసాగుతారని పదే పదే పవన్ చెప్పటం ఏంటనే ఆందోళన వారు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పుడు ఏకంగా సత్తా లేనందునే చంద్రబాబు కు మద్దతు ఇచ్చినట్లు చెప్పటం అంటే ఇంతకు మించిన సెల్ఫ్ గోల్ మరొకటి ఉండదనే అభిప్రాయం జనసేన లోనే వినిపిస్తోంది. కాగా, పవన్ వ్యాఖ్యలు ఇప్పుడు వైసీపీకి అస్త్రంగా మారుతున్నాయి. తొలి నుంచి చంద్రబాబు కోసం పవన్ పని చేస్తున్నారని వైసీపీ ఆరోపిస్తోంది. అదే సమయంలో రాష్ట్రంలో చోటు చేసుకుంటున్న పలు కీలక అంశాల పైన పవన్ స్పందించటం లేదు. ఇప్పటికే దీని పైన పవన్ ను వైసీపీ నేతలు ప్రశ్నిస్తున్నారు. పవన్ వ్యాఖ్యలు రాజకీయంగా కూటమికి.. ముఖ్యంగా జనసేనకు నష్టం చేస్తాయనే వాదన తో బీజేపీ అలర్ట్ అయింది. ఏపీలో కూటమి భాగస్వామిగా కొనసాగుతూ పార్టీని బలోపేతం చేసుకోవాలనే ఆలోచనలో ఢిల్లీ నేతలు ఉన్నారు. తమ భవిష్యత్ రాజకీయ వ్యూహాలకు పవన్ పైన భారీ ఆశలు పెట్టుకున్నారు. ఇప్పుడు పవన్ వ్యాఖ్యలు.. తీరులో వస్తున్న మార్పులు బీజేపీ ముఖ్య నేతలకు అంతు చిక్కటం లేదు. టీడీపీకి మాత్రం పవన్ వ్యాఖ్యలు అనుకూలంగా కనిపిస్తున్నాయి. దీంతో, రానున్న రోజుల్లో పవన్ ఇంకా ఎలాంటి ట్విస్టులు ఇస్తారనే చర్చ.. ఉత్కంఠ కూటమి నేతల్లో మొదలైంది.

## వైసీపీ హయాంలో ఉపాధి హామీ పనుల్లో రూ. 250 కోట్ల అవినీతి: పవన్ కల్యాణ్

మొదటి పేజి తరువాయి



మొత్తం రూ.250 కోట్ల అవినీతి జరిగినట్లు అధికారులు ఇచ్చిన నివేదికల ద్వారా వెల్లడైందని పవన్ పేర్కొన్నారు. ప్రభుత్వం ఇప్పటివరకు 564 మండలాల్లో ఉపాధి హామీ పనులపై సోషల్ ఆడిట్ నిర్వహించిందని తెలిపారు. ఈ పరిశీలనలో అనేక అవకతవకలు బయటపడ్డాయని, ఉపాధి హామీ కింద ఖర్చు చేసిన నిధులపై అనుమానాస్పద లావాదేవీలు జరిగినట్లు గుర్తించామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పథకం ద్వారా వచ్చిన నిధులు లబ్ధిదారులకు చేరకుండా కొందరు మధ్యవర్తుల చేతుల్లోకి వెళ్లాయని డిప్యూటీ సీఎం ఆరోపించారు. ఇప్పటికే మొదలైన ఆడిట్ ప్రక్రియను మరింత వేగవంతం చేసి ఈ నెలాఖరులోగా మిగిలిన మండలాల్లో కూడా పూర్తి చేస్తామని తెలిపారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ఉపాధి హామీ పనులను సమీక్షించి, అవినీతికి కారణమైన అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. భవిష్యత్తులో ఇలాంటి అక్రమాలు జరగకుండా పకడ్బందీ చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. ఇక ఉపాధి హామీ కూలీలకు వేతనాల పెంపు అంశం అనేది కేంద్రం పరిధిలో ఉంటుందని పవన్ వెల్లడించారు.

## సీఎం చంద్రబాబు ఆలోచనలు అద్భుతం.. ఆనంద్ మహీంద్రా ప్రశంసల జల్లు

అమరావతి: ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై ప్రముఖ వ్యాపారవేత్త ఆనంద్ మహీంద్రా ప్రశంసల జల్లు కురిపించారు. ఆయన ఆలోచనలు అద్భుతంగా ఉంటాయని సోషల్ మీడియా వేదికగా పోస్ట్ చేశారు. అరకు కేఫ్‌లు విస్తరిస్తున్న తీరును చూసి ఆయన సంతోషిస్తారని పేర్కొన్నారు. పారిస్ కేఫ్‌ల్లోని ఎలక్ట్రానిక్ స్క్రీన్లపై అరకులోని గిరిజనుల జీవనశైలికి సంబంధించిన చిత్రాలు, వీడియోలు ప్రదర్శించనున్నట్లు తెలిపారు. ఇక్కడి కాఫీ ప్యాకేజింగ్‌ను గిరిజనుల వేషధారణ, ఇండియాలోని వైవిధ్యమైన రంగుల స్ఫూర్తితో రూపొందించినట్లు పేర్కొన్నారు. ఇక ఈ నెల 29న కూడా ఆనంద్ మహీంద్రా ఎక్స్ (ట్విట్టర్) వేదికగా ఆసక్తికర పోస్టు పెట్టిన విషయం తెలిసిందే. పారిస్‌లో మా రెండో అరకు కాఫీ స్టాల్ అంటూ ఒక వీడియోను షేర్ చేశారు. దీనిపై సీఎం చంద్రబాబు స్పందిస్తూ... పచ్చని అరకులోయ నుంచి పారిస్ నడిబొడ్డుకు మేడ్ ఇన్ ఏపీ ఉత్పత్తి చేరడం, వరల్డ్‌వైడ్‌గా తగిన గుర్తింపు లభించడం స్ఫూర్తిదాయకమని అన్నారు.

## ప్రజా ఆరోగ్యానికి 64 వేల కోట్లు ఖర్చు చేశాం



హిసార్ (హర్యానా) : ప్రజారోగ్యం కోసం కేంద్ర ప్రభుత్వం 64 వేల క్లోను ఖర్చు చేసినట్లు కేంద్ర హోంమంత్రి అమిత్ షా వెల్లడించారు. హర్యానా హిసార్‌లో జరిగిన మహారాజా అగ్రసేన్ మెడికల్ కాలేజీ ప్రారంభోత్సవ కార్యక్రమంలో అమిత్‌షా మోదీ ప్రభుత్వ విజయాలను ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. 'గత పదేళ్లలో మోదీ ప్రభుత్వం 25 కోట్ల మందిని దారిద్ర్యరేఖ నుంచి బయటకు తీసుకొచ్చింది. 20 కోట్ల మందికి ఆశ్రయం కల్పించడానికి నాలుగు కోట్ల ఇళ్లను నిర్మించాం. 81 కోట్ల మందికి నెలకు ఐదు కిలలో ఉచిత రేషన్‌ను కేంద్ర ప్రభుత్వం అందించింది' అని ఆయన అన్నారు. 2014 వరకు 12 కోట్ల కుటుంబాలకు టాయిలెట్ సౌకర్యాలు లేవు. రాష్ట్రంలో ప్రతి ఇంటికి టాయిలెట్లు అందించిన రాష్ట్రంగా హర్యానా నిలిచింది. దానికి హర్యానా ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. మోదీ ప్రభుత్వం మౌలిక సదుపాయాల రంగంలో విశేష కృషి చేసింది. ప్రజారోగ్య కేంద్రాలు, కమ్యూనిటీ కేంద్రాల కోసం రూ. 64 వేల కోట్లు ఖర్చు చేశాం. గత పది సంవత్సరాల్లో 700కిపైగా ఇంటిగ్రేటెడ్ పబ్లిక్ హెల్త్ ల్యాబ్‌లు, 382 బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్లు, 602 క్రిటికల్ కేర్ బాక్స్‌లు స్థాపించాము. నేడు దేశంలో 23 ఎయిమ్స్ ఆసుపత్రులు ఉన్నాయి. గతంలో వైద్య విద్యార్థులకు కేవలం 51 సీట్లు మాత్రమే ఉండేవి. నేడు వాటి సంఖ్యను 1,15,000కి పెంచాము. రాబోయే ఐదు సంవత్సరాల్లో మరో 85 వేల సీట్లను పెంచనున్నాం' అని ఆయన పేర్కొన్నారు. గతంలో హర్యానాలో కులతత్వం కారణంగా ఉద్యోగాలలో అవినీతి పెరిగిపోయి రాష్ట్ర పరువుపోయింది. కానీ బిజెపి ప్రభుత్వ హయాంలో 80 వేల ఉద్యోగాలు ఇచ్చి ప్రజాస్వామ్యంలో కులం ఆధారంగా రాజకీయాలు జరగవని నిరూపించింది అని అమిత్‌షా అన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మాజీ ముఖ్యమంత్రి హయాంలో రాష్ట్ర బడ్జెట్ 37 వేల కోట్లు ఉండేది. అదే ఇప్పుడు నయాబ్ సింగ్ సైనీ నేతృత్వంలోని హర్యానాకు కేటాయించిన బడ్జెట్ రెండు లక్షల కోట్లకు పెరిగింది అని అమిత్‌షా హైలెట్ చేశారు.

# క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల మేలు కలయిక - పవిత్ర రంజాన్ విశిష్టత : ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య.



,ఎన్టీఆర్ జిల్లా, నందిగామ, ( జనం రిపోర్టర్ ) : దైవిక భావనలతో, ధార్మిక చిం తనలతో గడుపుతూ... 30 రోజుల పాటు రోజా ఉప వాస దీక్షలు, నిత్యం నమాజుల తర్వాత సోమవారం 'ఈద్- ఉల్-ఫితర్' (రంజాన్) పండుగ ను జరుపుకుంటున్న ముస్లిం సోదర సోదరీమణులకు ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య శుభాకాంక్షలు తెలియజేశారు.పట్టణంలోని ఈద్గా, పెద్ద మసీదు వద్ద జరిగిన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొని, ముస్లింలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ క్రమంలో మాట్లాడుతూ, ఈమాన్, నమాజ్, రోజా, జకాత్, హజ్ అనేవి ఇస్లాం మతానికి మూలస్తంభాలన్నారు. ఈ ఐదు సూత్రాలను రంజాన్ మాసంలో పాటించడం గొప్ప అవకాశంగా ముస్లింలు భావిస్తారన్నారు. ప్రతి మతానికి ఓ మూలగ్రంథం ఉంటుంది. ఈ గ్రంథంలో మతానికి సంబంధించిన ఆచార వ్యవహారాలు ఉంటాయన్నారు. ప్రపంచంలోని ముస్లింలందరికి పవిత్ర ఖురాన్ మార్గదర్శకమైనదన్నారు. అలాంటి ఖురాన్ ఆవిష్కృతమైన సందర్భమే పవిత్ర రంజాన్ అని తెలిపారు.



# నేనింతే నేను మారను అంటున్న గుంటూరు తూర్పు నియోజకవర్గం నెహ్రు నగర్ వార్డు సచివాలయ టౌన్ ప్లానింగ్ మహిళా ఉద్యోగి.




గుంటూరు ( జనం రిపోర్టర్ ) : ఆమె ఒక వార్డు సచివాలయ మహిళా ఉద్యోగి. అందులోనూ ముఖ్యమైన ప్రధాన విభాగంలో పనిచేస్తున్నారు. ఆమె నిత్యం విధులకు హాజరై వార్డులో ఉన్న అన్ని రహదారులను పర్యవేక్షిస్తూ ఉంటే ఎలాంటి సమస్యలు ఎవరికి ఉండవు వారు విధులకు హాజరు కాకుండా ఉంటేనే సమస్యలు ఎక్కువ అయి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు. ఆమె కార్యాలయం పని వేళలు ఉదయం పది గంటల నుండి సాయంత్రం ఐదున్నర గంటల వరకు. కానీ ఆమె మాత్రం ఎప్పుడూ కూడా కార్యాలయంలో ఉండరు. ఆమె గురించి మిగిలిన వారిని అడిగితే ఏమో మాకు తెలియదు అనే సమాధానమే వస్తుంది. సరే మేడం గారు వస్తారు అనుకొని ఉదయం నుండి సాయంత్రం వరకు వెయిట్ చేసినా కూడా ఆమె ఆఫీస్ కు రారు. ఒకటికి పది సార్లు ఫోన్లో ప్రయత్నం చేస్తే ఎప్పటికో ఫోన్ లిఫ్ట్ చేసి సర్వేలు అని సాకులు చెప్పి ఫోన్ కట్ చేస్తారు. తరువాత ఇక ఆ నెంబర్ను ఎప్పటికీ లిఫ్ట్ చేయరు. ప్రతిరోజు ఇదే తంతు జరుగుతూ ఉండటంతో అర్జీదారులు విసుకు చెంది మరలా ఇంటి బాట పడుతున్నారు. ఈ విషయం పైన అర్జీదారులు ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేస్తుంటే ఆ అధికారి కూడా పట్టించుకోవడం లేదు. అధికారులు పట్టించుకోకపోవడంతో అనేక సమస్యలు ఏర్పడుతున్నాయి. ఆ సచివాలయ ఉద్యోగి నెహ్రు నగర్ ప్రధాన రహదారులు అన్నీ వారి సచివాలయం పరిధిలోకి వస్తాయి. ఆ ఉద్యోగిని పట్టించుకోకపోవడంతో ఆ ఏరియాలలో ముఖ్యంగా ట్రాఫిక్ సమస్య ఏర్పడుతుంది. అంతేకాకుండా డ్రైనేజీ వ్యవస్థ కూడా అస్తవ్యస్తంగా తయారైనది. ఆ సచివాలయ ఉద్యోగి కి సంబంధించి వారిపై అధికారులకు ఈ సమస్యలను విన్నవించుకున్నా కూడా వారు కూడా ఆమెపై శాఖాపరమైన చర్యలు తీసుకోకుండా ఉన్న సమస్యలను కూడా పరిష్కరించలేకపోవడం గమనార్హం. వార్డ్ లో ఉన్న సమస్యలపై వార్డు స్థాయి కార్పొరేటర్ చెప్పినా కూడా వారి మాట కూడా లెక్క చేయని వైనం. వార్డులో ఆక్రమణదారులకు పూర్తిగా సహకరిస్తున్నారు అని సమాచారం. ఇటీవల కాలంలో నెహ్రు నగర్ లో సిమెంట్ రోడ్లు వేయడం జరిగినది ఇంటి యజమానులు ఎక్కడ ఖాళీ లేకుండా సిమెంట్ ర్యాంపులు వేయడం జరిగినది ఇలా వేయడం వలన డ్రైనేజ్ వ్యవస్థకు కొంత ఆటంకం గా మారినా అయినా సరే వారిని విచారించకుండా ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా చూసి చూడనట్టుగా వ్యవహరించడం వారికి సహకరించడం కూడా గమనార్హం. ఈ విధంగా అధికారుల ప్రవర్తన వలన వార్డు ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు. ఈ విధంగా విధులు పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఉద్యోగులపై చట్టపరమైన చర్యలు తీసుకొని సక్రమంగా బాధ్యతాయుతంగా పనిచేసే ఉద్యోగులను మా సచివాలయానికి ఇవ్వండి అని స్థానికులు అధికారులను వేడుకుంటున్నారు. కింది స్థాయి ఉద్యోగులు చేసే తప్పిదముల వలన జిఎంసి అధికారులకు మరియు కూటమి ప్రభుత్వమునకు,లోకల్ లీడర్లకు చెడ్డ పేరు వచ్చే అవకాశం ఉన్నది.దయచేసి వార్డు లో ఉన్న సమస్యలను పరిష్కరించగలరు అని స్థానికులు జిఎంసి అధికారులను వేడుకుంటున్నారు.

# నందిగామ, క్రమ శిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలియిక రంజాన్

## రంజాన్ సకల శుభాలను అందించాలి...



ఎన్టీఆర్ జిల్లా, నందిగామ, మార్చి 31 : ( జనం రిపోర్టర్ ) : రంజాన్ మాసంలో వికసించిన ఆధ్యాత్మికత, ప్రేమ,దయ,సామరస్యపు కుసుమాలు ప్రజల జీవితాలలో గుభాళించాలి...-నందిగామ మాజీ శాసన సభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహనరావు రంజాన్ మాసం క్రమశిక్షణ, ధాతృత్వం, ధార్మిక చింతనల కలియిక అని డాక్టర్ మొండితోక జగన్మోహనరావు తెలిపారు.నందిగామ పట్టణం లోని ఈద్గా, పెద్ద మజిద్, చందర్లపాడు మజీద్ లలో ప్రత్యేక నమాజ్ కార్యక్రమం లో పాల్గొని రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసారు.నెలరోజులు కఠోర వ్రతం పాటించిన వారి శ్రమకు పరిపూర్ణ ప్రతిఫలం లభించే రోజు అని ఆయన అన్నారు.రంజాన్ మాసంలో వికసించిన ఆధ్యాత్మికత, ప్రేమ, దయ, సామరస్యపు కుసుమాలు ప్రజల జీవితాలలో గుభాళించాలని ఆయన ఆకాంక్షించారు.ఉపవాసంతో ఆకలి దప్పులతో మనిషిని భాదించడం కాదు పేదవాడి ఆకలి బాధలు తెలుసుకోవడమే “ఇస్లాం” ఉద్దేశ్య మన్నారు. దుష్టచింతల్ని , దురాగతాన్ని, కుహన సంస్కారాన్ని ఎదుర్కొని సత్ప్రవర్తనను నమాజ్ నేర్పిస్తుందన్నారు.ఈ మాసంలోనే పవిత్ర ఖురాన్ గ్రంధం ఆవిష్కరించిందనీ, రోజా (ఉపవాస వ్రతం) ఆరాధనను దైవం ఈ మాసం లోనే నిర్ణయించినందున రంజాన్ పండుగకు పవిత్రత,గొప్పదనం వచ్చాయని ఆయన వివరించారు.ఈ కార్యక్రమం లో ముస్లిం సోదరలు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# భారీగా తగ్గనున్న టోల్ చార్జీలు




సిటీ ఇంచార్జ్ అనిల్ కుమార్, ( జనం రిపోర్టర్ ) : హైదరాబాద్, మార్చి 31:రవాణా మార్గాలు పెరిగిన తర్వాత రోడ్డు ప్రయాణాలు సరదా మారిపోయాయి. ప్రయాణ ధోరణి ప్రారంభమైనప్పటి నుండి, ప్రజలు మరింత ఎక్కువ రోడ్డు ప్రయాణాలు చేయడం ప్రారంభించారు. అయితే కారు తీసుకొని ప్రయాణం ప్రారంభించాలనుకుంటే, ముందుగా మ్యాప్‌ని చూసి, ఆ తర్వాత టోల్ ఎంత ఖర్చవుతుందో చూస్తాం. ఇటీవల టోల్ ట్యాక్స్ చూసిన తర్వాత, కొన్నిసార్లు మన ప్లాన్‌లను కూడా రద్దు చేసుకుంటాం. అయితే కేంద్ర సర్కార్ నిర్ణయంతో భారీగా టోల్ ట్యాక్స్‌లు తగ్గాయి. ముఖ్యంగా రెండు తెలుగు రాష్ట్రాలను కలిపే హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై ప్రయాణించే వారికి ఊరట లభించింది. వాహనాలకు టోల్ ట్యాక్స్ తగ్గిస్తూ జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్-విజయవాడ హైవేపై ఏప్రిల్ 1 తెల్లవారుజాము నుంచి అమలులోకి రానున్నాయి. హైదరాబాద్-విజయవాడ మార్గంలోని 65 జాతీయ రహదారిపై ప్రయాణించే వాహనాలకు టోల్ ట్యాక్స్ తగ్గిస్తూ ఎన్‌హెచ్‌ఏఐ నిర్ణయం తీసుకుంది. తగ్గిన టోల్‌ట్యాక్స్ ఏప్రిల్ 1 నుంచి అమలులోకి రానున్నాయి. తెలంగాణలో చౌటుప్పల్ మండలం పంతంగి, కేతేపల్లి మండలం కొర్లపహాడ్, ఆంధ్రప్రదేశ్‌లోని నందిగామ సమీపంలోని చిల్లకల్లు టోల్‌ప్లాజాల ద్వారా ప్రస్తుతం టోల్ ట్యాక్స్ వసూలు చేస్తున్నారు. అత్యధికంగా పంతంగి టోల్ ప్లాజా వద్ద కార్లు, జీపులు, వ్యాన్‌లకు ఒక వైపు ప్రయాణానికి రూ.15, ఇరువైపులా కలిపి రూ.30, తేలికపాటి ట్రాన్స్‌పోర్టు వాహనాలకు అయితే ఒక వైపు ప్రయాణానికి రూ.25, ఇరువైపులా కలిపి రూ.40, బస్సు, ట్రక్కులకు ఒక వైపు ప్రయాణానికి రూ.50, ఇరువైపులా కలిపి రూ.75 వరకు తగ్గించినట్లు ఎన్‌హెచ్‌ఏఐ పేర్కొంది.అటు ఆంధ్రప్రదేశ్‌లోని చిల్లకల్లు టోల్‌ప్లాజా వద్ద అన్ని వాహనాలకు కలిపి ఒక వైపునకు రూ.5, ఇరువైపులా కలిపి రూ.10 చొప్పున మాత్రమే తగ్గించారు. 24 గంటలలోపు తిరుగు ప్రయాణం చేస్తే అన్ని రకాల వాహనాలకు టోల్ రుసుములో 25 శాతం మినహాయింపు ఉంటుందని ఎన్‌హెచ్‌ఏఐ విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంది. 2026 మార్చి 31 వరకు తగ్గిన టోల్ ధరలు అమలులో ఉంటాయని తెలిపింది.ఇదిలావుంటే, తెలంగాణలోని యాదాద్రి భువనగిరి జిల్లా దండుమల్కాపురం నుంచి ఆంధ్రప్రదేశ్‌లోని నందిగామ వరకు 181.5 కిలోమీటర్లను జీఎమ్మార్ సంస్థ రూ.1,740 కోట్లతో బీవోటీ పద్ధతిలో నాలుగు వరుసల రహదారిని నిర్మించింది. హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై 2012 డిసెంబరు నెల నుంచి పంతంగి, కొర్లపహాడ్, చిలకల్లు వద్ద ఉన్న మూడు టోల్ ప్లాజాల ద్వారా టోల్ వసూళ్లు ప్రారంభమయ్యాయి. 2024 జూన్ 31 వరకు జీఎమ్మార్ సంస్థ టోల్ వసూళ్లు, రహదారి నిర్వహణను పర్యవేక్షించింది. గతేడాది జులై 1 నుంచి టోల్ వసూళ్లను ఎన్‌హెచ్‌ఏఐ ఏజెన్సీల ద్వారా చేపడుతోంది. జీఎమ్మార్ సంస్థ ఉన్నప్పుడు ఏడాదికోసారి టోల్ ట్యాక్స్‌లను పెంచుకునేందుకు ఒప్పందం ఉండేది. ఇప్పుడు ఎన్‌హెచ్‌ఏఐ టోల్ వసూళ్లను చేపడుతున్న నేపథ్యంలో టోల్ టాక్సులను తగ్గిస్తూ నిర్ణయం తీసుకుంది

# రంజాన్ వేళ నిరుపేదలకు భోజన విరాళం దివ్యాంగ్ దక్షక్ ఫౌండేషన్ నూతన సంకల్పం



పొదిలి ( జనం రిపోర్టర్ ) : దివ్యాంగ్ దక్షక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఈ కార్యక్రమాలకు స్ఫూర్తి పొంది, కనిగిరి వాస్తవ్యులు జమీలా మరియు హసినా గారు, రంజాన్ శుభ సందర్భాన్ని పురస్కరించుకుని, నిరుపేదలు మరియు దివ్యాంగులకు సహాయం చేసే మంచి కార్యక్రమాన్ని చేపట్టారు.పొదిలి పరిసర ప్రాంతాలలో తిరుగుతున్న నిరుపేదలకు సౌకర్యవంతమైన భోజన ఏర్పాటును చేశారు. రంజాన్ సందర్భంగా చేసిన ఈ సేవా కార్యక్రమం ఎంతో మందికి ఊరటను కలిగించింది. భోజనం అందుకున్న నిరుపేదలు, తమ కోసం ఈ కార్యక్రమం నిర్వహించినందుకు హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలిపారు.ఈ మహత్కార్యంలో దివ్యాంగ్ దక్షక్ ఫౌండేషన్ ఫౌండర్ నరసింహారావు, ఆంజనేయులు, రాధ, బ్రహ్మారెడ్డి, శ్రీను తదితరులు పాల్గొని, తమ సహాయాన్ని అందించారు. సమాజంలో ఈ తరహా సేవా కార్యక్రమాలు మరింత విస్తరించాలి అనే ఆకాంక్షను వ్యక్తం చేశారు.

# రంజాన్ సందర్భంగా నిరుపేదల సంక్షేమానికి దివ్యాంగ్ దక్షక్ ఫౌండేషన్ సహాయం



పొదిలి ( జనం రిపోర్టర్ ) : హైదరాబాద్ మియాపూర్‌కు చెందిన శ్రీ . జమాల్ బాషా గారు శ్రీమతి . షిరీన్ గారు దంపతులు, రంజాన్ పండుగను మరింత మధురంగా మార్చేందుకు ఒక ఉదారమైన సేవా కార్యక్రమాన్ని చేపట్టారు. తమ పిల్లలు ఫరాజ్, ఇర్ఫాన్, కుటుంబ సభ్యులతో కలిసి నలుగురు నిరుపేదలకు భోజనం అందించాలని సంకల్పించుకున్నారు. ఈ సంకల్పానికి అనుగుణంగా, హెూప్ ఫౌండేషన్ సహాయంతో వారు ఈ మహత్కార్యాన్ని విజయవంతంగా నిర్వహించారు.ఈ భోజన పంపిణీ కార్యక్రమం పొదిలి పరిసర ప్రాంతాల్లో భోజనానికి నోచుకోని యాచకులకు ప్రత్యేకంగా అందించబడింది. హెూప్ ఫౌండేషన్ మరియు దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ సంయుక్త సహకారంతో ఈ భోజన పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమంలో దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ ఫౌండర్ నరసింహారావు, ఆంజనేయులు, బ్రహ్మ రెడ్డి, రాధా, శ్రీను తదితరులు పాల్గొన్నారు.ఈ విధమైన సామాజిక సేవా కార్యక్రమాలు నిరుపేదలకు ఆహారం అందించడంతో పాటు, పండుగల ఉత్సాహాన్ని వారితో పంచుకునే మంచి అవకాశం కల్పిస్తాయి. రంజాన్ అంటే కేవలం ఉపవాస దీక్ష మాత్రమే కాదు, పరస్పర ప్రేమ, దయ, సహాయం, దానం చేసే గొప్ప తత్వశాస్త్రాన్ని కూడా గుర్తుచేసేది. శ్రీ . జమాల్ బాషా గారి కుటుంబం తీసుకున్న ఈ మంచి నిర్ణయం ఇతరులకు స్ఫూర్తిదాయకంగా మారడం అనివార్యం.ఇలాంటి కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించడం ద్వారా సమాజంలో ఉన్న అవసరమైన వారికి మద్దతు అందించవచ్చు. ఈ గొప్ప సేవా కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక అభినందనలు!

# మాదిగ & ఉపకులాలకు .... స్పెషల్ ప్రొవిజన్స్ కల్పించాలి ... అని సుప్రీం కోర్టుకు (లేకాస్త్రం) ఫిర్యాదు



పెదకాకాని దుగ్గిరాల ( జనం రిపోర్టర్ ) : ఎమ్మార్పీఎస్ ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ లీగల్ సెల్ కన్వీనర్ న్యాయవాది చిలువూరు. నాగ రాజు మాదిగ లేఖాస్త్రం ( ఫిర్యాదు)ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో ...సుమారు 8 దశాబ్దాల రిజర్వేషన్ల అసమాన పంపిణీ వలన ( %ూజ% రిజర్వేషన్ల సూక్ష్మీకరణ / వర్గీకరణలేకపోవుట వలన ) అంబేద్కర్ కల్పించిన రాజ్యాంగ హక్కులను కోల్పోయిన మాదిగ మరియు ఉపకులాలకు అదనంగా ప్రత్యేక ప్రొవిజన్స్ / అవకాశాలు కల్పించాలని ఎమ్మార్పీఎస్ ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ లీగల్ సెల్ కన్వీనర్ , న్యాయవాది సుప్రీం కోర్టుకు ఫిర్యాదు చేశారు/ లేఖాస్త్రం సంధించారు. %ూజ% రిజర్వేషన్ల పంపిణీలో ఏక ధృవత్వం వలన ఒకే మాల సామాజిక వర్గం తన జనాభా నిష్పత్తికి విలోమానుపాతంగా ( మించి) అవకాశాలను అందిపుచ్చుకోవడం వలన లక్షలాది మాదిగ మరియు ఉప కులాలు విద్య , ఉద్యోగ, సంక్షేమ మరియు రాజకీయ రంగాల్లో తీరని అన్యాయానికి గురయ్యాయని నాగ రాజు మాదిగ ఆవేదన వ్యక్తం చేశారు. విశ్వ విఖ్యాత ప్రజాస్వామ్య భారత దేశంలో ప్రజాస్వామ్యానికి దేవాలయం లాంటి పార్లమెంటు ( శాసన వ్యవస్థ) కు ప్రాతినిధ్యం వహిస్తున్న వివిధ రాజకీయ పార్టీలు ...ఆయా ప్రభుత్వాలు నియమించిన పలు కమిటీలు రిజర్వేషన్ల పంపిణీలో అసమానతలు తేటతెల్లం చేసి వర్గీకరణ చట్టబద్ధతకై నిర్దిష్ట నివేదికలు సమర్పించినప్పటికి బాధ్యత రాహిత్యంగా ఒకే మాల సామాజిక వర్గానికి కొమ్ము కాచి మిగిలిన మాదిగ మరియు ఉపకులాల అభివృద్ధిని %ఽ% భవిష్యత్ ను అంధకారం చేసాయనన్నారు. అంబేద్కర్ రాజ్యాంగ స్ఫూర్తిని భారత ప్రజాస్వామ్య పిపాసను మరియు సామాజిక న్యాయాన్ని ప్రతిబింబించే %ూజ% రిజర్వేషన్ల వర్గీకరణ కు చట్ట బద్దత కల్పించకుండా 8 దశాబ్దాల సుదీర్ఘ కాలం నిర్లక్ష్యం వహించడం వలన సదరు ఉప కులాల సమగ్రాభివృద్ధి కుంటు పడిందని ఈ నేపథ్యంలో ఆయా కాలాల్లో ప్రభుత్వాల నిర్లక్ష్యం వలన పార్లమెంటు పవిత్రతకు కూడా భంగం వాటిల్లిందని అన్నారు.కావున 8 దశాబ్దాల సుదీర్ఘ కాలం మాదిగ మరియు ఉప కులాలకు జరిగిన అన్యాయాన్ని / నష్టాన్ని నివారించడానికి అంబేద్కర్ రాజ్యాంగం ప్రకారం సదరు ఉప కులాలకు అదనంగా ప్రత్యేక సదుపాయాలు కల్పించాలని సుప్రీం కోరినట్టు తెలియజేసారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని %ూజ% రిజర్వేషన్లు అమలయిన సుమారు 8 దశాబ్దాల సుదీర్ఘ కాలంలో విద్య, ఉద్యోగ, సంక్షేమ మరియు రాజకీయ రంగాల్లో మాదిగ మరియు ఉపకులాల స్థితిగతులపై సమగ్రమైన విచారణ చేసి నిర్దిష్ట నివేదికలను ప్రభుత్వానికి సమర్పించడం ద్వారా మాదిగ మరియు ఉపకిలాలకు అదనంగా ప్రత్యేక సదుపాయాలు / అవకాశాలు కల్పించే కోణంలో ప్రభుత్వానికి రికమెండ్ చేయవలసినదిగా జాతీయ %ఽ% రాష్ట్ర %ూజ% కమీషన్లకు కూడా లేఖ రాస్తున్నట్టు / ఫిర్యాదు చేస్తునట్టు న్యాయవాది నాగ రాజు మాదిగ తెలియజేసారు.

# రంజాన్ పవిత్రత, త్యాగం, శాంతి, సమానత్వానికి ప్రతీక -ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్....



రామగుండం: ( జనం రిపోర్టర్ ) : రామగుండం : మార్చి 31: రంజాన్ సందర్భంగా గోదావరిఖనిలో సోమవారం శారదా నగర్, రామగుండం, ఎన్ టి పి సి, ఫోరిక్లయిన్ ఈద్గాల వద్ద వేరు వేరుగా నిర్వహించిన వేడుకల్లో రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.వారు మాట్లాడుతూ, రంజాన్ పవిత్రత, త్యాగం, శాంతి, సమానత్వానికి ప్రతీక అని తెలిపారు. మత సామరస్యాన్ని పెంపొందించేందుకు ఇలాంటి వేడుకలు ఎంతో దోహదపడతాయని అన్నారు. అన్ని మతాల ప్రజలు స్నేహభావంతో కలిసి ఉండాలని ఆకాంక్షించారు.



రామగుండం నియోజకవర్గం లో ఉన్న ఈద్గాలు కాబ్రస్థాన్ నుల అభివృద్ధికి 4 కోట్ల రూపాయలు, షాదీ ఖానా కు 2కోట్ల రూపాయలు విడుదల చేయించడం జరిగిందని అన్నారు.. రాజీవ్ యువ వికాస పథకం కు అర్హులైన ప్రతి ఒక్కరు అప్లికేషన్ చేసుకోవాలని కోరారు...రామగుండం ప్రాంతాన్ని అభివృద్ధి చేయడమే నా లక్ష్యం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, ముస్లిం పెద్దలు, అభిమానులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుకు వ్యతిరేకంగా ముస్లింల నిరసన




అమరచింత వనపర్తి జిల్లా ప్రతినిధి ( జనం రిపోర్టర్ ) : అమరచింత పట్టణంలో సోమవారం వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును వ్యతిరేకిస్తూ ముస్లింలు నిరసన తెలిపారు.ఈద్గా ప్రాంగణంలో రంజాన్ పండుగ అనంతరం ఈద్-ఉల్-ఫితర్ నమాజ్ ప్రత్యేక ప్రార్థన అనంతరం పట్టణంలోని ముస్లిం యువకులు కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న మొండి వైఖరికి ఖండిస్తూ నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేయడం జరిగింది. బిల్లు ప్రతిపాదనలు ఉపసంహరించుకోవాలని ప్ల కార్డులు చేతబట్టి నిరసన తెలిపారు.

# డాక్టర్ ప్రవీణ్ పగడాల అనుమానస్పద మృతి పై దర్యాప్తు చేయాలి...... దోషులను కఠినంగా శిక్షించాలి







పెదకాకాని ( జనం రిపోర్టర్ ) : పెదకాకాని మండలం పాస్టర్స్ ఫెలోషిప్ వారు సమావేశమై వారు మాట్లాడుతూ గత వారంలో ప్రవీణ్ పగడాల మృతి పై యాక్సిడెంట్ గా వచ్చిన వార్తను క్రైస్తవంలోకమంతా శోకసంద్రంలో మునిగి ఉండగా యాక్సిడెంట్ కాదు హత్య అని తెలిసి మేము మరింతగా దుఃఖానికి విచారణకు గురయ్యాము కావున క్రైస్తవులపై జరుగుచున్న దాడులు ఇంకా ఆగలేదని అవి అక్కడక్కడ జరుగుతున్న సందర్భంలో అక్కడక్కడ కొనసాగింపబడుతుందని గతంలో మణిపూర్ లో జరిగిన సంఘటన లు మరువకముందే క్రైస్తవులను నిందిస్తూ చర్చలపై దాడులు చేస్తూ సేవకులను కొట్టుచు చంపుచూ మతోన్మాదులు చేస్తున్న మారణకాండ అంతా ఇంతా కాదు ఇంత జరుగుతున్న ప్రభుత్వ యంత్రాంగం పోలీస్ యంత్రాంగం పట్టించుకోకుండా చోద్యం చూస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు కావున ప్రవీణ్ పగడాల విషయంలో సోషల్ మీడియాలో బహిరంగంగానే చంపుతామని అనేకమంది సోషల్ మీడియా ద్వారా మాట్లాడటం వారు చెప్పిన విధంగానే హత్య చేయటం ఇంత జరగటం లోకం చూస్తుంది దీనిపై ప్రభుత్వం వారు సమగ్ర విచారణ జరిపి నిజానిజాలు ప్రజలకు తెలియజేస్తూ క్రైస్తవులకు భద్రత కల్పించాలని ఇకమీదట దాడులు జరగకుండా ఇలాంటి దాడులకు వ్యాఖ్యలు చేస్తున్నటువంటి క్రైస్తవులపై దాడులు చేస్తున్న వారిపైన చర్యలు తీసుకోవాలని దీని ద్వారా సమాజంలో క్రైస్తవులకు రక్షణ కవచంగా రాష్ట్ర ప్రభుత్వం ఉండాలని రక్షణ కల్పించాలని మేము మా స్వరం ద్వారా ప్రభుత్వానికి వినిపించడానికి క్రైస్తవులందరం మమేకమై ఒకటవ తారీఖున ఏప్రిల్ సాయంకాలం నాలుగు గంటలకు జరుగుతున్న ర్యాలీ విజయవంతం చేయాలని మన ఐక్యత సాటే విధంగా మనం తలపెట్టిన ర్యాలీకి తరలిరావాలని క్రైస్తవులను దైవ సేవకులుకు పిలుపునిస్తున్నం ఈ విషయంపై పెదకాకాని మండలం పాస్టర్స్ ఫెలోషిప్ లో తదితరులు మాట్లాడాతు మండలంలో ఉన్నటువంటి 13 గ్రామ పంచాయతీల ఉన్నటువంటి క్రైస్తవ సమాజం పాస్టర్స్ అందరు కలిసి ర్యాలీలో పాల్గొని ర్యాలీని విజయవంతం చేయాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెదకాకాని మండల ఫాస్టర్ ఫెలోషిప్ ప్రెసిడెంట్ .వి. ఎలీషా సెక్రటరీ. ఆర్. రాజశేఖర్ .క్రిస్టియన్ ఫోరం లీడర్ ఎల్. సాల్మన్ పెదకాకాని గ్రామ సర్పంచ్ గోళ్ళ .స్వరూప రాణి.శ్యామ్ ముఖర్జీ. ప్రభువు రక్షణ. పి. జాను. ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు

## ఉమ్మడి అమరచింత
## ఆత్మకూరు మండలాల్లో భక్తి శ్రద్ధలతో రంజాన్ వేడుకలు

ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ బీఆర్ఎస్ సిపిఎం నాయకులు



అమరచింత /ఆత్మకూర్/ వనపర్తి జిల్లా ప్రతినిధి/ ( జనం రిపోర్టర్ ) : ఉమ్మడి అమరచింత ఆత్మకూరు మండల కేంద్రాలలో సోమవారం ముస్లిం సోదరులు రంజాన్ పండుగను భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు.



అమరచింత ఆత్మకూరు పట్టణాల్లోని ఈద్గాల వద్ద ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. రంజాన్ పండుగను పురస్కరించుకుని ఉమ్మడి మండలాల మత పెద్దలు అల్తాఫ్ మౌలానా, ముక్త దీర్, అల్లా సందేశాన్ని ముస్లిం సోదరులకు వినిపించారు. అనంతరం ముస్లింలు తమ పూర్వీకుల సమాధుల వద్ద పూలను ఉంచి శ్రద్ధాంజలి ఘటించారు. పండుగ సందర్భంగా కాంగ్రెస్, బీఆర్ఎస్, సిపిఎం నాయకులు టిపిసిసి చైర్మన్ కల్లుగీత డిపార్ట్మెంట్ రాష్ట్ర చైర్మన్, కేశం నాగరాజు గౌడ్, రాజేందర్ సింగ్, రవి కుమార్ యాదవ్, జిఎస్ గోపి, కేజీ మహేందర్ రెడ్డి, అరుణ్ కుమార్, నరసింహులు గౌడ్, చిన్న బాలరాజు, జింక రవి, మనీ వర్ధన్ రెడ్డి, గంగాధర్ గౌడ్, నల్లగొండ శ్రీనివాసులు, పరమేష్, తులసి రాజ్ యాదవ్ తో పాటు పలువురు రాజకీయ నాయకులు ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

## జామియా మసీదులో
## సీసీ కెమెరాలను ప్రారంభించిన మక్తల్ ఎమ్మెల్యే



అమరచింత వనపర్తి జిల్లా ప్రతినిధి ( జనం రిపోర్టర్ ) : వనపర్తి జిల్లా అమరచింత మునిసిపాలిటీ కేంద్రంలోని జామియా మసీదులో పవిత్ర రంజాన్ పండుగను పురస్కరించుకొని మసీదు నిర్వాహకులు జామియా మసీదులో ఏర్పాటు చేసుకున్న సిసి కెమెరాలు మొత్తం ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి టిపిసిసి చైర్మన్ కేశం నాగరాజు గౌడ్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీసీ కెమెరాలు ఏర్పాటులో ముఖ్యపాత్ర వహించిన ఆత్మకూరు సిఐ శివకుమార్ అమరచింత ఎస్సై సురేష్ ను అభినందించారు. మండలంలోని పలు దేవాలయాల్లో గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్న ఎస్ఐని ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. ప్రతి ఒక్కరూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం వల్ల నేరాలు నియంత్రణలో ఉంటాయని అన్నారు. నేరాలు జరిగినప్పుడు దర్యాప్తు చేపట్టేందుకు సీకే కెమెరాల రికార్డ్ అయిన దృశ్యాల తో నిందితులను గుర్తించేందుకు సులువవుతుందని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో సదర్ కమిటీ అధ్యక్షులు అయూబ్ ఖాన్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు కేజీ మహేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు అరుణ్ కుమార్, బాలకృష్ణారెడ్డి, మొగిలి గంగాధర్ గౌడ్, స్థానిక కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## దత్తాత్రేయ బ్రాహ్మణ
## సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణం




రేపల్లె , ( జనం రిపోర్టర్ ) : రేపల్లె దత్తాత్రేయ బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య వారి ఆధ్వర్యంలో రేపల్లె రామకోటి పేటలోని శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానం నందు ఉగాది పర్వదిన సందర్భంగా విశ్వాస



నామ సంవత్సర పంచాంగ శ్రవణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంఘ కార్యదర్శి పి ఎన్ బి శర్మ అధ్యక్షత వహించినారు. శ్రీమాన్ అప్పా జోసుల దక్షిణామూర్తి చే పంచాంగ శ్రవణ కార్యక్రమం జరిగినది. మరియు ఈ కార్యక్రమంలో సంఘ గౌరవ అధ్యక్షుడు సిడి మోహన్రావు మరియు సంఘ కార్యవర్గ సభ్యులు కొండవీటి అగస్త్య మరియు సంఘ కోశాధికారి రొంపిచర్ల విజయ సారధి పాల్గొని సంఘ పురోగతి గురించి ప్రసంగించినారు. మరియు ఉగాది సందర్భముగా పండితులు శ్రీమాన్ దీవి రంగనాథ చార్యులు మరియు నిరాఘాతం హనుమత్ శాస్త్రి కి సన్మాన కార్యక్రమాలు జరిగినవి. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు ఆర్కే ఆప్టికల్ అధినేతరామకృష్ణ న్యాయవాది దీవి శ్రీనివాస హరికుమార్ డివి సుదర్శన భట్టాచార్యులు రొంపిచర్ల శ్రీనివాస్ నల్లూరి లక్ష్మీనారాయణ భట్టాచార్యులు పాల్గొనినారు. నూతన విశ్వాస నామ సంవత్సర తెలుగు క్యాలెండర్ ఆవిష్కరణ జరిగినది. అందరికీ అందజేయడం జరిగింది.

## మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి
## సన్మానించిన జామియా మసీద్ కమిటీ సభ్యులు



అమరచింత వనపర్తి జిల్లా ప్రతినిధి ( జనం రిపోర్టర్ ) : అమరచింత మునిసిపాలిటీ కేంద్రంలోని జామియా మసీదును మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ శ్రీహరి టీపీసీసీ చైర్మన్ కల్లుగీత డిపార్ట్మెంట్ రాష్ట్ర చైర్మన్ నాగరాజ్ గౌడ్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు ముస్లిం



సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ముస్లింలతో కలిసి వారు రంజాన్ వేడుకల్లో పాల్గొన్నారు. సదర్ కమిటీ అధ్యక్షులు ఆయుబ్ ఖాన్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి, నాగరాజు గౌడ్ లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జామియా మసీద్ కమిటీ సభ్యులు, స్థానిక కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీసరస్వతి విద్యా మందిర్ భవనాలకు శంకుస్థాపన




రేపల్లె , ( జనం రిపోర్టర్ ) : గ్రామీణ ప్రాంత లో విద్యాభివృద్ధికి దాతలు అందిస్తున్న సహకారం ఎనలేనిదని రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి అనగానే సత్యప్రసాద్ అన్నారు మండలంలోని మండలంలోని చాట్రగడ్డ గ్రామంలో సోమవారం సనాతన వేదాంత నిష్ట శ్రమ పాఠశాలకు దాతలు అందించిన రూ.9 కోట్ల నిధులతో నూతన భవన నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాదానం మహాదానం అనే విషయాన్ని గుర్తించి వందేళ్ల కిందటే దాతలు వీరమాచినేని ఆంజనేయ శాస్త్రి, మైనేని రాజగోపాల్ రావు, వెలగపూడి రామకృష్ణ, మైనేని సీతారామయ్య గ్రామీణ ప్రాంతాలలో పాఠశాలను స్థాపించి విద్యాభివృద్ధికి కృషి చేశారని కొనియాడారు. వారి స్ఫూర్తిని కొనసాగిస్తూ పాఠశాలను తీర్చిదిద్దుతున్న ఎస్వీఎస్ఏ సరస్వతి విద్యామందిర్ కమిటీ సభ్యులను అభినందించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేద విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం అనేక పథకాలు అమలు చేస్తున్నాయని చెప్పారు. పుస్తకాలు, బూట్లు, యూనిఫామ్, మధ్యాహ్న భోజనం వసతి ఏర్పాటు చేసి కేజీ నుండి పీజీ, విదేశీ విద్య వరకు లక్షలు రూపాయలు అందజేస్తోందని తెలిపారు. విద్యార్థులు ప్రభుత్వ తోడ్పాటును సద్వినియోగ పర్చుకోవాలన్నారు. పాఠశాలల్లో ప్రధానంగా మౌలిక వసతులు కల్పిస్తున్నట్లు తెలిపారు. విద్యా ప్రమాణాలను మెరుగుపరచడానికి టిడిపి నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం విద్యా రంగంలో పలు సంస్కరణలను ప్రవేశపెడుతున్నట్లు తెలిపారు. విద్యాశాఖ మంత్రిగా నారా లోకేష్ బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి ఆ శాఖలో వినూత్న మార్పులకు శ్రీకారం చుట్టారని వెల్లడిరచారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు క్రీడల్లో రాణించేందుకు ఎన్డీయే కూటమి ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తుందన్నారు. రానున్న విద్యా సంవత్సరం నుంచి తల్లికి వందనం పథకం కింద ప్రతి విద్యార్థికి రూ.15 వేలు అందుతాయన్నారు. వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో ఎన్డీయే కూటమి ప్రభుత్వం అభివృద్ధే లక్ష్యంగా పాలన చేస్తుందన్నారు. కార్యక్రమంలో అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు
## ఆర్టీసీ నూతన సర్వీసులను ప్రారంభించిన మంత్రి అనగాని



రేపల్లె ( జనం రిపోర్టర్ ) : ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించాలని ఆశయంతో ప్రభుత్వం ప్రత్యేక చొరవతో నూతన సర్వీసులను ఏర్పాటు చేసిందని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. ఆర్టీసీ డిపో వచ్చిన 10 నూతన బస్సులను సోమవారం మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించాలని లక్ష్యంతో నూతన సర్వీసులు కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని అడిగిన వెంటనే పది ఆర్టీసీ సర్వీసులను అందించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యమంత్రి సారథ్యంలో ఆర్టీసీని మరింత బలోపేతం చేసి ప్రజలకు మరింత నాణ్యమైన సేవలను అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు త్వరలోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని ప్రారంభించనున్నట్లు చెప్పారు. రేపల్లె నుండి తిరుపతి పుణ్యక్షేత్రానికి బస్ సర్వీస్ ను ప్రారంభించారు. ఆర్టీసీ చైర్మన్ కొనకల్ల నారాయణ మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థను బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఆయన అన్నారు. రాష్ట్రంలో ప్రజల సౌకర్యార్థం అదనపు సౌకర్యాలు కల్పిస్తామన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో రాబోయే రోజుల్లో ఎలక్ట్రికల్ బస్సులు నడిపే విధంగా కృషి చేస్తామన్నారు. ఈ కార్క్రమంలో వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణ, సురేష్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ సాంబశివరావు, డిపో మేనేజర్ ఎస్ సునీల్ కుమార్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు నిత్యవసర సరుకుల పంపిణీ
## కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్



హసన్ పర్తి మండలం ( జనం రిపోర్టర్ ) : రంజాన్ పర్వదినం సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు 66వ డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ నాయకులతో కలిసి 66వ డివిజన్ లోని పేద ముస్లిం సోదరులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేసి వారికి రంజాన్ పర్వదిన శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మారుపెల్లి రామచంద్ర రెడ్డి, రైల్వే బోర్డు మెంబర్ దాసరి రాజు, మేకల హరిశంకర్, ఓబిసి మోర్చా జిల్లా అధికార ప్రతినిధి పెద్దమ్మ నాగరాజు, హసన్పర్తి మండల అధ్యక్షులు మారం తిరుపతి, డివిజన్ ప్రధాన కార్యదర్శి మట్టెడ సుమన్, ఎర్రగట్టు దేవస్థానం మాజీ చైర్మన్ పెద్దమ్మ శ్రీనివాస్, మాజీ మార్కెట్ డైరెక్టర్ చెకిలం రాజేశ్వరరావు, సీనియర్ నాయకులు శీలం బిక్షపతి, ఆర్మీ శ్రీనివాస్, నంద రవితేజ,కుంబర్కర్ సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు...



రామగుండం ( జనం రిపోర్టర్ ) : రామగుండం:మార్చ్ 31. సప్తగిరి కాలనీ, గోదావరిఖని శ్రీ చైతన్య పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఎంతో ఉత్సాహంగా, ఘనంగా జరిగాయి. గ్రాడ్యుయేషన్ విద్యార్థుల జీవితాల్లో ఇది ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలిచింది. ఈ కార్యక్రమాన్ని పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రాడ్యుయేషన్ లో భాగంగా విద్యార్థి తన జీవితంలో విజయం సాధించడానికి చేయాల్సిన కృషి, సహనం, అంకితభావం మొదలైన అంశాల గురించి వివరించారు. గ్రాడ్యుయేషన్ డే వేడుక ఒక చిరస్మరణీయ సందర్భం అని, ఇది ఒక అధ్యయనానికి ముగింపు పలుకుతూ క్రొత్త ప్రయాణానికి నాంది పలుకుతుందని కొనియాడారు. గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమంలో భాగంగా విద్యార్థులను పలు రకాలుగా సత్కరించారు. తదనంతరం వారు టోపీలు ధరించి, చిన్నపిల్లలు తమ గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లు అందుకుంటూ, సంతోషంతో వేదికపై అలరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించే పాటలు, నృత్యాలు, సాంస్కృతిక ప్రదర్శనలు కూడా చేస్తూ, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను మంత్రముగ్ధులను చేశారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం అరవింద్ రెడ్డి, కోఆర్డినేటర్ నాగరాజు, జయ శ్రీ , రోజా రాణిలు, పాఠశాల డీన్ శ్యాంసుందర్, సి బ్యాచ్ ఇంచార్జ్ కిరణ్, సతీష్, ఇన్చార్జులు స్రవంతి, తస్లీమ్, వీరితోపాటు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో ముస్లిం లు రంజాన్ పర్వదిన వేడుకలు
## ఉపవాసాలు ముగించిన ముస్లిం లు



రేపల్లె , ( జనం రిపోర్టర్ ) : పవిత్ర ఖురాన్ ఆవిష్కరణను పురస్కరించుకొని ముస్లింలు గత 30 రోజులుగా ఉపవాసాలు ఉంటూ కఠోర దీక్షను



చేశారు. సోమవారం స్థానిక ఈద్గా వద్ద పట్టణ మరియు పరిసర ప్రాంత ముస్లిం సోదరులు ఒకచోటకు హాజరై రంజాన్ పర్వదిన ప్రత్యేక ప్రార్థనలను చేశారు. ముదిలీ సంఘ పెద్దలు పవిత్ర ప్రార్థనలు చేసేందుకు ఏర్పాట్లను చేశారు ముస్లింలు పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని తెల్లవారుజామునే పవిత్ర స్నానాలు చేసి ఈద్గా వద్దకు వచ్చి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న ప్రార్థన పేదలకు దానధర్మాలు చేస్తూ ఆనంద వ్యక్తం చేశారు ఒకరినొకరు పాలింగణం చేసుకుంటూ శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు రంజాన్ మాసం ప్రారంభమైన నాటి నుండి కఠోర దీక్షలు ఉపవాసాలు చేస్తూ ఉన్న వారు దీక్షను విరమించారు గడిచిన 30 రోజుల్లో వారు సంపాదించుకున్న దానిలో కొంత భాగం పేదలకు దానం చేస్తూ వచ్చారు. ముస్లింలలోని పేద కుటుంబాలను పర్వదినాన్ని జరుపుకునేందుకు చేయూతను అందించారు

## అంగ రంగ వైభవంగా
## సీతా రాముల విగ్రహ ప్రతిష్టా మహోత్సవం





వేలేరుపాడు ( జనం రిపోర్టర్ ) : వేలేరుపాడు మండలం పెద్ద బుర్రతోగు గ్రామంలో మేళ తాళాలతో అంగరంగ వైభవంగా సీతా రాముల విగ్రహ ప్రతిష్టా కార్యక్రమం జరిగింది, హోమంతో మొదలైన కార్యక్రమం విగ్రహ ప్రతిష్టతో ముగిసింది, ఈ యొక్క విగ్రహ ప్రతిష్టకు వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ వారు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో అనేక ప్రాంతాల నుంచి భక్తులు పెద్దఎత్తున తరలి వచ్చారు

## డీలర్ల దేవరాజు మృతదేహానికి నివాళి అర్పించిన
## వైఎస్ఆర్సిపి మడకశిర న ఇన్చార్జ్ యస్ యల్ ఈరలక్కప్ప



గుడిబండ ( జనం రిపోర్టర్ ) : మండలంలోని మోపురుగుండు డీలర్ దేవరాజు అనారోగ్యంతో బాధపడుతు ఆదివారం హాస్పిటల్ లో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. విషయం తెలుసుకున్న మడకశిర ఇన్చార్జి ఈరలక్కప్ప మరియు స్థానిక సర్పంచ్ జి బి కరుణాకర్ మండల కన్వీనర్ డి ఎల్ యంజరే గౌడ్ సోమవారం మృతిని స్వగ్రామం అయిన మోపురుగుండు గ్రామానికి చేరుకుని దేవరాజు మృతదేహానికి పూలమలతో నివాళి అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు, వైఎస్ఆర్సీపీ పార్టీ తరపున మీకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గుడిబండ తిప్పేస్వామి,లింగరాజు, విశ్వనాథ,శీరామప్ప,యం. లింగన్న,మంజునాథ్,బంగారులింగప్ప,కరేలింగప్ప,గ్రామస్థులు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు

## పుట్లూరు మండలంలోని
## శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి గుడి దగ్గర
## 76 వ సోమవారం అన్న ప్రసాద కార్యక్రమం



పుట్లూరు ( జనం రిపోర్టర్ ) : మండలంలోని ఎమ్మార్వో ఆఫీస్ దగ్గర ఉన్నటువంటి శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి గుడి దగ్గర 76 వ సోమవారం అన్నదాన కార్యక్రమం చేయడం జరిగినది. ఈ కార్యక్రమం ఈ గుడిని అభివృద్ధి చేయడానికి జరుగుతున్నది. ఈ కార్యక్రమంలో దాతలు ఆర్. ఓబులేసు, ఎం.వి సుబ్బయ్య, వి. శ్రీనివాసుల రెడ్డి, కే. దామోదర్ రెడ్డి మరియు భారతీయ జనతా పార్టీ అసెంబ్లీ కో కన్వీనర్ కుందు శ్రీనివాసుల రెడ్డి ఈ కార్యక్రమంలో భాగం కావడం జరిగింది.

## టిడిపి తీరని లోటు: రాష్ట్ర అధికార ప్రతినిధి అలం నరసానాయుడు...



నార్పల మండలం ( జనం రిపోర్టర్ ) : కేసేపల్లి గ్రామం టీడీపీ సీనియర్ కార్యకర్త హనుమంత రెడ్డి అనారోగ్యం తో మరణించడంతో ఈ విషయాన్ని తెలుసుకున్న టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి, ద్విసభ్య కమిటీ సభ్యులు అలం నరసానాయుడు వెళ్లి టిడిపి సీనియర్ కార్యకర్త హనుమంత రెడ్డి భౌతికాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుమారుడు



లోకనాథ్ రెడ్డిని, కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యంగా ఉండాలని చెప్పారు. ఈ సందర్భంగా టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, ద్విసభ్య కమిటీ సభ్యులు ఆలం నరసానాయుడు మాట్లాడుతూ సీనియర్ కార్యకర్త హనుమంత రెడ్డి మృతి చెందడంతో కేశపల్లి గ్రామంలో టిడిపి పార్టీకి తీరని లోటు అని అన్నారు. టిడిపి పార్టీ కోసం ఎంతగానో శ్రమిస్తూ కష్టపడి పనిచేసే వారన్నారు. ఈ కార్యక్రమంలో పిట్టు రంగారెడ్డి, ఎర్రినాగప్ప,తలారి కుల్లాయప్ప,నాగేంద్ర,కేశవరెడ్డి,శ్రీరాములు ,వెంకటనారాయణ,ఆది,భాస్కర్,నాగిరెడ్డి, గోపాల్ రెడ్డి,శేఖర్ రెడ్డి,రామచంద్రారెడ్డి,నాగరాజు,ఎర్రినాగప్ప, బుజ్జులు,టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## డిఆర్ బకాయిలు తక్షణం చెల్లించాలని పెన్షనర్స్ నిరసన




రాజవొమ్మంగి, మార్చి 31 జనం రిపోర్టర్:అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల కేంద్రంలోని స్థానిక పెన్షనర్స్ కార్యాలయంలో మండల పెన్షనర్స్ కన్వీనర్ కృష్ణ వర్మ అధ్యక్షతన సోమవారం మండలంలోని పెన్షనర్స్ అందరూ సమావేశం అయ్యారు ఈ సమావేశంలో పెన్షనర్స్ సమస్యలపై చర్చించారు డిఆర్ బకాయిలు తక్షణం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు 2025-26 సంవత్సరానికి సంఘం బడ్జెట్ ఆమోదం పొందడం జరిగిందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో రాధాకృష్ణ,పోతురాజు,సూరిబాబు,మరిడి రాజు రాజేశ్వరరావు పెద్ద సంఖ్యలో పెన్షనర్లు పాల్గొన్నారు.

## 2.47 కోట్లతో తారు రోడ్లు పనులకు శంకుస్థాపన ఎమ్మెల్యే శిరీష విజయభాస్కర్ దంపతులు



రాజవొమ్మంగి, రంపచోడవరం మార్చి 31 జనం రిపోర్టర్:అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ పరిధిలోని అడ్డతీగల మండలంలో డి రామవరం నుంచి వీరంపాలెం వరకు 3.2 కిలో మీటర్ల రోడ్డుకు సోమవారం 2.47 కోట్ల రూపాయలతో చేపడుతున్న తారు రోడ్డు పనులకు నియోజకవర్గం ఎమ్మెల్యే మిరియాల శిరీష విజయభాస్కర్ దంపతులు కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రం ప్రగతి పథంలో నడవాలన్నా ప్రతి పల్లె అభివృద్ధి చెందాలన్నా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తోనే సాధ్యమని అన్నారు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొద్దికాలంలోనే రాష్ట్రం ప్రగతి పథంలో నడుస్తుందని,ఇక ముమ్మందు రంపచోడవరం నియోజకవర్గంలో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టేందుకు కూటమి ప్రభుత్వానికి కొత్త పనులను గుర్తించి నివేదికలు పంపించడం జరిగిందని ఆమె తెలియజేశారు అనుమతులు రాగానే మరింతగా అభివృద్ధి పదంలో నియోజకవర్గం ముందుకు వెళుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు అనంతరం డి రామవరం గ్రామంలో పార్టీ కార్యకర్త వెంకటరమణ, ఎస్ నాగమణి కుటుంబాలకు ఎమ్మెల్యే దంపతులు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ తెలుగు యువత అధ్యక్షులు మఠం విజయభాస్కర్, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు జర్తా వెంకటరమణారెడ్డి, బిజెపి జిల్లా కార్యదర్శి స్వప్న కుమారి,బిజెపి పార్టీ ప్రెసిడెంట్ రాజబాబు,బాలయోగి, జనసేన నాయకులు రాజేంద్ర,స్థానిక సర్పంచ్, ఎన్డీఏ కూటమి పార్టీల నాయకులు,కార్యకర్తలు,అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అమరచింతలో ట్రాక్టర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రివర్స్ పోటీలు



అమరచింత వనపర్తి జిల్లా ప్రతినిధి ( జనం రిపోర్టర్ ) : అమరచింత మున్సిపాలిటీ కేంద్రంలోని



శ్రీకృష్ణ నగర్ లో పట్టణ ట్రాక్టర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉగాది పండుగను పురస్కరించుకొని సోమవారం ట్రాక్టర్ రివర్స్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో ఔత్సాహికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పోటీలను బహుమతి దాతలు రాకేష్ గౌడ్, మంగ అంజి, జింక రవి, ప్రారంభించారు. అతి తక్కువ సమయంలో ట్రాక్టర్ రివర్స్ నడిపి పామిరెడ్డిపల్లి కి చెందిన మహేష్ ప్రథమ స్థానంలో నిలిచారు. రెండవ స్థానంలో అమరచింతకు చెందిన డ్రైవర్ శీను, మూడవ స్థానంలో మస్తీపురం చెందిన ప్రవీణ్ నిలిచారు. విజేతలకు దాతలు నిర్వాహకులు రాకేష్ గౌడ్ 5016లు, 3016, 2016 నగదును అందజేశారు.

## ఆర్జి-1జియం కార్యలయం పర్సనల్ డిపార్ట్ మెంట్ నందు విధులు నిర్వహించి పదవి విరమణ పొందుతున్న బంగారు సారంగపాణి...

### పూలమాలలు శాలువాలతో సన్మానించి వారికి జ్ఞాపికను అందజేసిన ఆర్జీ-1 జియం డి.లలిత్ కుమార్...



రామగుండం: ( జనం రిపోర్టర్ ) : రామగుండం ఏరియా-1 జియం కార్యలయం పర్సనల్ డిపార్ట్ మెంట్ నందు విధులు నిర్వహించి, సోమవారం ఈ రోజు పదవి విరమణ పొందుతున్న బంగారు సారంగపాణి, సీనియర్ పిఒ ని రామగుండం ఏరియా -1 జియం కార్యలయం సమావేశ హాలు నందు వారికి ఆర్జీ-1 జియం డి.లలిత్ కుమార్ పూలమాలలు శాలువాలతో సన్మానించి, వారికి జ్ఞాపికను అందజేసి వారు చేసిన పనులను కొనియాడారు.ఈ సందర్భముగా జియం మాట్లాడుతూ.. వారు క్రమశిక్షణతో, స్నేహపూర్వకంగా మెదిలి అందరి మన్ననలను పొందారని, పదవి విరమణ అనేది అనివార్యమని, ప్రతి ఒక్కరూ పదవి విరమణ పొందుతారని, వారి



శేష జీవితం సుఖ శాంతులతో, ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో ఉండాలని కోరారు. అనంతరం వివిధ డిపార్ట్ మెంట్ల అధికారులు కుటుంబ సభ్యులు వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో యస్.ఓ.టు జియం గోపాల్ సింగ్, ఏరియా ఇంజనీర్ డి.వి.రావు, సి.ఎం.ఓ.ఐ ప్రతినిధి క్రాంతి, ఎఐటియుసి ప్రతినిది రాజు, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, సీనియర్ పిఒ హనుమంత రావు, శ్రవణ్, ఇతర అధికారులు కుమార స్వామి, ధన లక్ష్మి బాయి, సాయి ప్రసాద్, వీరా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేడే శ్రీలక్ష్మి వెంకటేశ్వరస్వామి కళ్యాణమహొత్సవం..



చొప్పదండి ( జనం రిపోర్టర్ ) : ఏప్రిల్1,2025 మంగళవారం రోజున చొప్పదండి మండలంలోని గుమ్లాపూర్ లో శ్రీలక్ష్మివేంకటేశ్వర స్వామివారి కల్యాణహెూత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించనున్నారు.ప్రతియేటా ఉగాది తెలుగు నూతనసంవత్సరం రోజున కళ్యాణవేడుకలు ఆరంభమై గుట్టబండ్ల జాతరతో పూర్తవుతాయి. ఈవిశ్వావసుఉగాది రోజున గ్రామంలోని వేణుగోపాల ప్రధాన ఆలయంలో శ్రీలక్ష్మివేంకటేశ్వర స్వామి ఉత్సవవిగ్రహాలకు పూజక్రతువులు నిర్వహించి, గ్రామంలోని పురవీధులగుండా దప్పువాయిద్యాలతో ఊరేగింపుతో గుట్టకువద్దకు తరలిస్తారు. అనంతరంచైత్రశుద్ధమీ మంగళవారం ఆలయసన్నిధిలో పూజారులచేశ్రీ లక్ష్మివెంకటేశ్వర స్వామివారి కళ్యాణమహొత్సవవేడుకల ఘనంగా నిర్వహించే కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిఆశీస్సులు, అనుగ్రహం పొందాలని నిర్వాహకులు కోరారు. కళ్యాణం అనంతరం అన్నదానం దాతలచే నిర్వహించినబడును. తదియరోజుఏప్రిల్ 2,2025బుధవారంగుట్ట బండ్లజాతర జరుగును. దాతలు భక్తులకు దాహం తీర్చుటకుచల్లని తాగునీటివసతి ఏర్పాట్లు కల్పిస్తున్నారు...ఆర్థిక,ఇతర రూపేణఅందిస్తున్నారు:రామోజీ లక్ష్మి లక్ష్మణచారి,నాగెల్లి లత శ్రీనివాస్ రెడ్డి,ఎరవెల్లి కళావతి శ్రీనివాస్,కోట మణెమ్మ సమ్మయ్య, కొసన్న లక్ష్మారెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,రామోజు శ్రీనివాస్, అనసూరి రఘువీర్,బీసవేని ఓదెలు,ఎరవెల్లి భారతమ్మ మొదలగువారు.

## మెయిన్ హాస్పిటల్ లోని నూతన నర్సింగ్ కళాశాల బిల్డింగ్ ను ప్రారంభించిన సింగరేణి చైర్మన్, మేనేజింగ్ డైరక్టర్ ఎన్. బలరామ్.....



రామగుండం ( జనం రిపోర్టర్ ) : రామగుండం:మార్చ్31. సింగరేణి మెయిన్ హాస్పిటల్ నందు నూతనముగా నిర్మించిన సింగరేణి నర్సింగ్ కళాశాల భవనాన్ని సోమవారం సింగరేణి చైర్మన్, మేనేజింగ్ డైరక్టర్ శ్రీ ఎన్. బలరామ్, ఐఆర్ఎస్ పూజా కార్యక్రమం నిర్వహించి ప్రారంభించారు. సిఎంఓ పి.సుజాత అధ్యక్షతన జరిగిన ఈ ప్రారంబొత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా చైర్మన్, మేనేజింగ్ డైరక్టర్ ఎన్. బలరామ్, విశిష్ట అతిధులుగా డైరక్టర్(ఈ%డ%ఎం) డి.సత్యనారాయణ రావు, డైరక్టర్(పింపి) పా శ్రీ కే.వెంకటేశ్వర్లు, డైరక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి. సూర్యనారాయణ, గుర్తింపు సంఘం(ఏఐటియూసి) బ్రాంచ్ సెక్రటరీ ఎస్.వి.రమణ మూర్తి, ప్రాతినిధ్య సంఘం జనరల్ సెక్రటరీ సి.త్యాగరాజన్, కార్పొరేట్ సిఎంఓఏఐ ప్రెసిడెంట్ సిహెచ్.వెంకటా చారి హాజరైనారు. ఈ సందర్భంగా డైరక్టర్ సింగరేణి




చైర్మన్, మేనేజింగ్ డైరక్టర్ ఎన్. బలరామ్, ఐఆర్ఎస్ మాట్లాడుతూ సింగరేణి మెయిన్ హాస్పిటల్ నందు నూతనముగా 3.46 కోట్ల వ్యయం తో అత్యదునికముగా నిర్మించిన సింగరేణి నర్సింగ్ కళాశాల బిల్డింగ్ ను ప్రారంభించుకోవటం చాలా సంతోషకరం అని తెలిపారు. వైద్య రంగం లో నర్సుల పాత్ర చాలా గొప్ప అని పేషెంట్ హాస్పిటల్ లో అడ్మిట్ అయిన దగ్గర నుండి డిశ్చార్జ్ అయ్యే వరకు ఎంతో అంకిత భావముతో సేవ చేస్తారని అలాంటి అలాంటి కోర్సును సింగరేణి నర్సింగ్ కళాశాల నందు విజయవంతముగా 1960 సంవత్సరము నుండి నిర్వహింకూకుంటున్నామని, మన నర్సింగ్ కళాశాల లో విధ్య పూర్తి చేసుకున్న నర్సింగ్ విద్యార్థులు మొత్తం 825 మందిలో 500 మంది సింగరేణి సంస్థలో, 200 మంది విద్యార్థులు ప్రభుత్వ ఆసుపత్రులలో, 153 మంది విదేశాలలో, ప్రైవేటు ఆసుపత్రులలో ఉద్యోగం పొందారని, 54 మంది ప్రస్తుతం కళాశాలలో చదువుతున్నారని, 21 మంది పరీక్షలు వ్రాసి ఫలితాల గురించి ఎదురుచూస్తున్నారని తెలిపారు. ప్రస్తుతం ఉన్న జిఎన్ఎం నర్సింగ్ కోర్సు తో పాటు బిఎస్సి నర్సింగ్ కోర్సు ను కూడా ప్రవేశపెట్టడానికి ప్రయత్నం చేస్తామని, సింగరేణి ఉద్యోగుల పిల్లలతో పాటు ఇతర ఏరియాల పిల్లలకు కూడా నాణ్యమైన నర్సింగ్ విద్యను అందించటమే మన లక్ష్యం అని తెలిపారు.సింగరేణి సంస్థ కార్మికుల, ఉద్యోగుల సంక్షేమం విషయములో ముందు వరుసలో ఉంటుంది అని కార్మికులకు మెరుగైన వైద్యం అందించేందుకు మన సింగరేణి ప్రధాన ఆసుపత్రి సహా అన్ని ఏరియా ఆసుపత్రులను ఆధునికరించుకున్నామని, అదే విధముగా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులవలే సింగరేణి సంస్థలో పనిచేసే డాక్టర్లు, నర్సులు, ఉద్యోగులు మరింత ద్రుడనిశ్చయం తో పని చేయాలని, తద్వారా రోగులకు బయట ఆసుపత్రులకు రిఫర్ చేయకుండా మనదగ్గరనే రోగ నిర్ధారణ చేసి మెరుగైన వైద్యం అండిచగలమని తెలిపారు. త్వరలో మెయిన్ హాస్పిటల్ నందు సిటి మరియు ఎంఆర్ఐ స్కాన్ ను ప్రారంభించుకోబోతున్నామని, మన ఆసుపత్రులలోనే కీళ్ల మార్పిడి ఆపరేషన్లను కూడా విజయవంతముగా నిర్వహించుకున్నామని తెలిపారు. సింగరేణి లో మెయిన్ హాస్పిటల్ ఒక కీర్తి కిరీటం అని, ఆ కీర్తిని ఇనుమడింపజేసేందుకు సింగరేణి మెయిన్ హాస్పిటల్ నందు సేవలను మెరుగు పర్చడానికి సింగరేణి సంస్థ ముందు ఉంటుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్, మేనేజింగ్ డైరక్టర్ ఎన్. బలరామ్, డైరక్టర్(ఈంఎం) డి.సత్యనారాయణ రావు, డైరక్టర్(పింపి) పా కే.వెంకటేశ్వర్లు, డైరక్టర్(ఆపరేషన్స్) శ్రీ ఎల్.వి.సూర్యనారాయణ, గుర్తింపు సంఘం(ఏఐటియూసి) బ్రాంచ్ సెక్రటరీ ఎస్.వి.రమణ మూర్తి, ప్రాతినిధ్య సంఘం జనరల్ సెక్రటరీ సి.త్యాగరాజన్, కార్పొరేట్ సిఎంఓఏఐ ప్రెసిడెంట్ సిహెచ్.వెంకటా చారి డైరక్టర్ (పింపి) పా కే. వెంకటేశ్వర్లు, సిఎంఓ పి.సుజాత, జిఎం(పర్సనల్) వెల్ఫేర్, ఐఆర్ంపిఎం కవితా నాయుడు, జిఎం(సివిల్) టి.సూర్యనారాయణ, జిఎం(సెంట్రల్ వర్క్ షాప్) ఎన్.దామోదర రావు, జిఎం(సేఫ్టీ) సిహెచ్.శ్రీనివాస్, జిఎం(సెక్యూరిటీ) సిహెచ్.లక్ష్మీనారాయణ, ఏసిఎంఓ శ్రీమతి ఎం.ఉష, ఏజిఎం(ఈంం) మెయిన్ వర్క్ షాప్ పి.రాజీవ్ కుమార్, డివై.సిఎంఓ శ్రీమతి జి.సునీల, డిజిఎం(సివిల్) పి.రాజశేఖర్, డాక్టర్ మాలతి, నర్సింగ్ సూపరింటెండ్ మేట్రన్ మిస్ శాలి, నర్సింగ్ కాలేజీ సిబ్బంది రేణుక, ఇతర అధికారులు, ఉద్యోగులు, యూనియన్ నాయకులు, నర్సింగ్ కళాశాల సిబ్బంది, విద్యార్థులు, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపన భూమిపూజ



గుడిబండ (జనం రిపోర్టర్) :మండలంలోని మోపూరుగుండు గ్రామంలో సోమవారం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి విగ్రహ ప్రతిష్టాపన భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా దళిత నాయకుడు మాజీ సింగల్ విండో అధ్యక్షులు చంద్రశేఖర్ మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం ప్రతి ఒక్కరూ ప్రతి ఒక్క గ్రామాల్లో ఏర్పాటు చేసుకొని అన్ని సామాజిక వర్గ న్యాయం చేసిన వ్యక్తి డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ అయిన చేసిన త్యాగాలను గుర్తుచేసుకొని ఆయన అడుగుజాడలో నడవాలని ప్రపంచ మేధావి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని కొనియాడారు.ఈ కార్యక్రమంలోఅడ్వకేట్ ,దివాకర్,ఎంఎల్.శివ,లోకేష్, బొజ్జప్ప,నరసింహమూర్తి, మారుతి,మాలింగప్ప,తదితరులు గ్రామ ప్రజలు పాల్గొని భూమి పూజ చేశారు

## ముస్లిం సోదర సోదరీమణులు అందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన , నార్పల సత్యనారాయణ రెడ్డి



నార్పల(జనం రిపోర్టర్) :అనంతపురం మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్నార్పల మండల వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు అనంతపురం మాజీ మార్కెట్ చైర్మన్ నార్పల సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూరంజాన్ పండుగ మత సామరస్యానికి, సర్వమానవ సమత్వానికి, కరుణకు, దాతృత్వానికి ప్రతీక అని చెప్పారు. అదేవిధంగాఅల్లాహ్ దీవెనలతో ప్రజలందరికీ సకల శుభాలు కలగాలని ఆకాంక్షించారు.క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్ మాసం విశిష్టత అని పేర్కొన్నారుక్రమశిక్షణతో ఉండడం, ఐకమత్యంతో మెలగడం,ఈ పండుగ మానవాళికి ఇచ్చే సందేశమని తెలిపారు.మనిషిలోని చెడు భావనల్ని, అధర్మాన్ని, ద్వేషాన్ని రూపుమాపే గొప్ప పండుగ రంజాన్ అని ఈ పండుగను ముస్లిం సోదర సోదరీమణులు సంతోషంగా జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

## ఘనంగా ఎన్ క్లేవ్ కాలనీ సంక్షేమ సంఘ భవనం ప్రారంభోత్సవం డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహ్మ రెడ్డి



సిటీ ఇంచార్జ్, ఎల్బీ నగర్, మర్చి 31:(జనం రిపోర్టర్) :మన్సూరాబాద్ డివిజన్, ఎన్ క్లేవ్ కాలనీలో 22.00 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన కాలనీ సంక్షేమ సంఘం భవనాన్ని కాలనీ వాసులతో కలిసి జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ... దశలవారీగా డివిజన్లో ప్రజా అవసరాల దృష్ట్యా నిర్దిష్టమైన ప్రణాళికలతో అభివృద్ధి పనులు రాజకీయాలకు అతీతంగా చేయడం జరుగుతుందని తెలిపారు. కాలనీ వాసులు సంక్షేమ భవనాన్ని తమ సొంత ఇంటిలా భావించి పూజలతో, సన్నాయి మేళంతో ఘనంగా గృహప్రవేశం చేయడం వారిని అభినందించారు. అనంతరం కాలనీ వాసులు తమ సొంత నిధులతో కాలనీ కమాన్ ను నిర్మించుకోవడం సంతోషకరమైన విషయం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు బిక్షం రెడ్డి, రవీందర్ రావు, నరసింహారెడ్డి, రాజేందర్ రావు, వెంకట్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, లింగారెడ్డి, భాస్కర్ మరియు డివిజన్ బిజెపి అధ్యక్షుడు మునగాల హరీష్ రెడ్డి, పాతూరి శ్రీధర్ గౌడ్, బీమనపల్లి సిద్దు తదితరులు పాల్గొన్నారు.

## రామరాజు నుపరామర్శించిన సీఐటీయూ నాయకులు.



రాజవొమ్మంగి, మార్చి 31 జనం రిపోర్టర్:ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పుట్టా రామరాజును సిఐటియు, అంగన్వాడీ యూనియన్ జిల్లా నాయకులు సోమవారం ఇంటి వద్ద కలసి పరామర్శించారు. రామరాజు ఇటీవల జరిగిన రోడ్డు ప్ర మాదంలో బైక్ పై నుండి అదుపుతప్పి రోడ్డుపై పడిపోవడంతో తీవ్రంగా గాయపడ్డారు.చికిత్స అనంతరం రామరాజు ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న నేపథ్యంలో విషయం తెలుసుకున్న కార్మిక సంఘాలు జిల్లా నాయకులు కె శాంతి రాజు,అంగన్వాడీ నాయకులు కె వెంకటలక్ష్మి, మంగ, రమణి,పలు గ్రామాల అంగన్వాడీ వర్కర్లు, అలాగే సదూర ప్రాంతంలో ఉన్న రామరాజు 1988 పదవ తరగతి బ్యాచ్, స్నేహితులు గాడి శ్రీను,నానిబాబు,పి శ్రీను,పి రామలక్ష్మి, హైమా,కె సత్యనారాయణ,నాగేశ్వరావు,తదితరులు పరామర్శించి ప్రమాదానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్లు సత్యవతి రత్నం రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## జనగామ గ్రామంలో కామాక్షి దేవి, ఏకామ్రేశ్వర స్వామి వారి కళ్యాణ బ్రహ్మోత్సవాలు ప్రారంభోత్సవం....

### కళ్యాణ బ్రహ్మోత్సవాని కి కుటుంబ సమేతంగా హాజరై దర్శించుకున్న ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు...



రామగుండం(జనం రిపోర్టర్) :రామగుండం:మార్చ్ 31. రామగుండం నియోజకవర్గంలోని జనగామ గ్రామంలో కామాక్షి దేవి, ఏకామ్రేశ్వర స్వామి వారి కళ్యాణ బ్రహ్మోత్సవాల ప్రారంభోత్సవ కార్యక్రమం భక్తి శ్రద్ధలతో





ఘనంగా ప్రారంభమైంది. ఈ పవిత్ర కార్యక్రమానికి రామగుండం శాసనసభ్యులు మక్కాన్‌సింగ్ రాజ్ ఠాకూర్ సతీమణి మనాలి ఠాకూర్, వారి కుమారులు ప్రతీక్, నితీష్ హాజరై అమ్మవారిని ప్రత్యేకంగా దర్శించుకుని ప్రార్థనలు నిర్వహించారు.అనంతరం అమ్మవారి కళ్యాణ బ్రహ్మోత్సవాలకి కావలసిన ఏర్పాట్లు అన్ని దగ్గరికి తానే స్వయంగా అందిస్తామని హామీ ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా మనాలి ఠాకూర్ మాట్లాడుతూ, ఈ బ్రహ్మోత్సవాలు భక్తులందరికీ దైవిక అనుగ్రహాన్ని అందించే పవిత్ర సందర్భం. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆరోగ్యంగా ఉండాలని ప్రార్థిస్తున్నాను అని తెలిపారు.

## నిర్వాసితులకు న్యాయం చేయాలి - సీపీఐ జిల్లా కార్యదర్శి మన్నవ, కృష్ణ చైతన్య




వేలేరుపాడు:(జనం రిపోర్టర్) : పోలవరం ప్రాజెక్టు నిర్మాణం వలన నష్టపోతున్న కుటుంబాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తి న్యాయం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య డిమాండ్ చేశారు. మండలంలో పలు గ్రామాలలో సోమవారం సిపిఐ ప్రచార జాత నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణ చైతన్య మాట్లాడుతూపోలవరం ప్రోజెక్టును 45.72 కాంటూర్ పరిధిలో నిర్మించటంతో పాటు ప్రతి నిర్వాసితుడికి న్యాయం చేయాలన్నారు. పోలవరం నిర్వాసితులను మండలం మొత్తం యూనిట్ గా తీసుకుని ఆర్ అండ్ ఆర్ సమస్యలు పరిష్కరించాలన్నారు. నిర్వాసితులకు పూర్తి పరిహారం అందించడంతో పాటు, పునరావాస ప్రాంతంలో ఉపాధి చూపించాలన్నారు. గోదావరి ముంపు ప్రాంతాలలో వరదలకు ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. రోజు రోజుకు నిర్వీర్యం చేస్తున్న ప్రభుత్వరంగ సంస్థలను, పరిశ్రమలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. చింతలపూడి ఎత్తిపోతల పథకమును త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. గిరిజనులు సాగు చేస్తున్న పోడు భూములకు, నూజివీడు నియోజకవర్గంలో పేద ప్రజలు సాగు చేస్తున్న ప్రభుత్వ భూములకు పట్టాలు ఇవ్వాలన్నారు. వన సంరక్షణ సమితులకు కేటాయించిన భూములలో సమితి సభ్యులకు హక్కు కల్పిస్తూ పత్రాలు ఇవ్వాలన్నారు.గ్రామీణ ప్రాంతాలలో 3 సెంట్లు, పట్టణ ప్రాంతాలలో 2 సెంట్లు ఇంటి స్థలం అర్హులైన పేదలకు ఇచ్చి, ఇంటి నిర్మాణానికి ప్రభుత్వమే 5 లక్షల రూపాయలు కేటాయించాలన్నారు. ఏలూరు, నూజివీడు, జంగారెడ్డిగూడెం పట్టణాలలో ప్రభుత్వం నిర్మించిన టిడ్కో ఇళ్ళను డీ.డీ లు కట్టిన లబ్ధిదారులకు స్వాదీన పరచాలన్నారు.జిల్లా సమగ్రాభివృద్ధికి ప్రభుత్వం పరిశ్రమలను స్థాపించి, నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలన్నారు. కోనేరు రంగారావు భూకమీషన్ సిఫార్సులను అమలు చేసి భూమి లేని నిరుపేదలకు అటవీ, బంజర్లు, మిగుల భూములు ఇతర ప్రభుత్వ భూములు సాగు భూములుగా పంపిణీ చేయాలన్నారు. పేద కుటుంబాలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వాలు గుర్తించి వారికి అండగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు కారం దారయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వసంతరావు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సన్నేపల్లి సాయిబాబు, మండల కార్యదర్శి, బాడిశ రాము, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు డి శివకుమార్, కురిమేళ్ల, వెంకటేశ్వర్లు, తాటి దుర్గారావు, కట్టి రాంబాబు, కారం కుమారి, కారం రాజమ్మ, మిరియాల శివ, మిరియాల రాము తదితరులు పాల్గొన్నారు

## కామారెడ్డిలో బీసీ రౌండ్ టేబుల్ సమావేశం
## ముఖ్య అతిథిగా హాజరైన బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



సిటీ ఇంచార్జ్ అనిల్ కుమార్, కామారెడ్డి, మర్చి 31: (జనం రిపోర్టర్) :రౌంట్ టేబుల్ సమావేశంలో ఎమ్మెల్సీ కవిత వ్యాఖ్యలు. రాష్ట్ర చట్టసభలు ఆమోదించిన బీసీ బిల్లుల స్థితిపై ప్రభుత్వం ప్రకటన చేయాలి. ఈ బిల్లులను కేంద్రం ఆమోదించడంపై కాంగ్రెస్, బీజేపీ పార్టీలు సమాధానం చెప్పాలి బీసీల బిల్లులను కేంద్రం ఆమోదించేలా బీజేపీ ఒత్తిడి తేవాలి.కేసీఆర్ నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వేలో బీసీల జనాభా 52 శాతం అని తేలింది. కాంగ్రెస్ చేసిన కుల సర్వే ద్వారా బీసీల జనాభా తగ్గించి ఓసీల జనాభాను పెంచారు. గ్రామాల వారీగా కులాల వారీగా ప్రభుత్వం జనాభా లెక్కలు బయటపెట్టాలి.డెడికేటెడ్ కమిషన్ నివేదికను ఎందుకు బయటపెట్టడం లేదు,ఎంబీసీ కులాలకు మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది. ఇంత వరకు ఎంబీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయలేదు, కామారెడ్డి డిక్లరేషన్ లో కేవలం రాజకీయ రిజర్వేషన్లు పెంచుతామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది కానీ మా పోరాటం వల్ల విద్యా, ఉద్యోగ రంగాల్లో కూడా ప్రభుత్వం బీసీలకు రిజర్వేషన్లను పెంచుతూ చట్టాలు చేసింది. పదేళ్ల బీఆర్ఎస్ పార్టీ హయాంలో బీసీలకు లక్షా 55 వేల కోట్లకుపైగా ఖర్చు చేశాం. కులవృత్తులను బలోపేతం చేస్తుంటే కొంత మంది ఎగతాళి చేశారు. కానీ గత 15 నెలలుగా కులవృత్తులు ఏ విధంగా కుదేలయ్యాయో చూస్తున్నాం. బీసీ నాయకత్వం బలపడదానికి ఐదుగురిని రాజ్యసభకు, 8 మందికి ఎమ్మెల్సీ,58 మందికి కార్పొరేషన్ చైర్మన్ల పదవిని ఇచ్చాము.బీఆర్ఎస్ పార్టీ బీసీలకు పెద్దపీట వేసింది. ఉస్మానియా యూనివర్సిటీ వీసీ పదవీ ఎప్పుడూ బీసీ బిడ్డలకు దక్కలేదు. మొట్టమొదటి సారి రవీందర్ యాదవ్ ను కేసీఆర్ చేశారు. అడ్వొకేట్ జనరల్ గా బీసీ బిడ్డ అయిన ప్రసాద్ ను నియమించిన ఘనత కేసీఆర్ దే, కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం డబ్ల్యూఎస్ రిజర్వేషన్లు తీసుకొచ్చింది. దాంతో తెలంగాణలో రిజర్వేషన్లు 54 శాతం అమలవుతున్నాయి. రాష్ట్రంలో 50 శాతం పరిమితి మించింది కాబట్టి కామారెడ్డి డిక్లరేషన్ ను అమలు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాటం చేశాము.

## ఇద్దరు అర్చక స్వాములకు ఉగాది పురస్కారంతో ఘనంగా సత్కరించిన ఆలయ ఉప కమిషనర్



పెదకాకాని(జనం రిపోర్టర్) :పెదకాకాని శివాలయములో విశ్వావసు నామ సంవత్సర ఉగాది పంచాంగ శ్రవణమువేదపారాయణదారుని, ఇరువురి అర్చకస్వాములకు ఉగాది పురస్కారముతో ఘనముగా సత్కరించిన ఆలయ ఉపకమీషనరు గోగినేని లీలాకుమార్. పెదకాకాని శివాలయములో ఆదివారము విశ్వావసు నామ సంవత్సర తెలుగు సంవత్సరాది పురస్కరించుకొని దేవాలయములో శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వరస్వామి వారికి అర్చకస్వాములు ప్రత్యేక అభిషేకము, పూజలు నిర్వహించినారు. ఆలయ ప్రాంగణము అంతయూ ప్రత్యేక పూల అలంకరణ చేసినారు. భక్తులు శ్రీస్వామి, అమ్మవార్లను భక్తి శ్రద్ధలతో దర్శించుకున్నారు. సాయంకాలము దేవాలయ ప్రాంగణములో ఆలయ స్థానాచార్యులు, వేదపండితుల వారిచే విశ్వావసు నామ సంవత్సర పంచాంగ శ్రవణము జరిగినది. భక్తులకు విశ్వావసు నామ సంవత్సర రాశి ఫలితాలు, వర్షభావము తదితర విషయములపై పంచాంగ శ్రవనము చేసినారు. పంచాంగ శ్రవణము అనంతరము భక్తులకు విశ్వావస్సు నామ సంవత్సర పంచాంగము, ప్రసాదము పంపిణీ చేసినట్లు ఆలయ ఉపకమీషనరు గోగినేని లీలాకుమార్ తెలిపారు. శ్రీ యుత్ కమీషనరు దేవదాయశాఖ వారి ఆదేశముల ప్రకారము ఇరువురు అర్చకస్వాములకు ఒక వేదపండితుల వారికి విశ్వావసు నామ సంవత్సర ఉగాది పర్వదినము పురస్కరించుకొని ఒకొక్కరికి రూ. 10,116/-లు నగదు, శ్రీస్వామి వారి శేష వస్త్రము, ఫలములు, శ్రీ స్వామి వారి చిత్రపటముతో ఘనముగా ఆలయ ఉపకమీషనరు గోగినేని లీలాకుమార్ సత్కరించినారు. ఉగాది పురస్కారములు అందుకున్న వారిలో తెనాలి వాస్తవ్యులు విష్ణుభట్ల సత్యనారాయణ ఘనాపాటి, వేదపారాయణదారు, పెదకాకాని శ్రీ వేణుగోపాలస్వామి వారి దేవస్థాన ప్రధాన అర్చకస్వామి వేదాంతం లక్ష్మీ నరసింహాచార్యులు, దుగ్గిరాల మండలము మోరంపూడి శివాలయ అర్చకస్వామి కొలకలూరి వెంకట మారుతీ ప్రసాదు ఉన్నారు. ఉగాది పురస్కారములలో ఆలయ స్థానాచార్యులు పొత్తూరి సాంబశివరావు, ప్రధాన అర్చకస్వామి పొత్తూరి లక్ష్మీనారాయణవరప్రసాదు, ఉప ప్రధాన అర్చకస్వాములు చదలవాడ జాలయ్య, పేటేటి ధనమహేశ్వరప్రసాదు, అర్చకస్వాములు, వేదపండితులు, భక్తులు పాల్గొన్నట్లు ఆలయ ఉపకమీషనరు గోగినేని లీలాకుమార్ తెలిపారు. (సం/-గోగినేని లీలాకుమార్)ఉపకమీషనరు మరియు కార్యనిర్వహణాధికారి

## ఆపదలో ఉన్న కుటుంబానికి, అండగా నిలిచిన రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్.....



రామగుండం:(జనం రిపోర్టర్) :స్థానిక మాతంగి కాలనీలో నివాసముంటున్న ముద్దల్లు నవీన్ అనే సింగరేణి కార్మికుడి కుమారుడు దేవాన్ష్ కిగత 10రోజుల కిందట ఫిట్స్ రావడంతో హైదారాబాద్లోని రెయిన్ బో హాస్పిటల్ లో చేర్పించడం జరిగింది.దురదుష్టవశాత్తు ఆ బాబు నిన్న రాత్రి బ్రెయిన్ డెడ్ తో మరణించాడు.వైద్య ఖర్చుల నిమిత్తం ఆ కుటుంబం అప్పటికే అప్పులు చేసి మరి దాదాపుగా 18 లక్షల రూపాయల వరకు కట్టగా, ఇంకా 5 లక్షల రూపాయలు కడితేనే బాబు డెడ్ బాడీని తల్లిదండ్రులకు అప్పజెప్పుతామని హాస్పిటల్ యాజమాన్యం తెలుపగా, దిక్కుతోచలేని పరిస్థితుల్లో ఉన్న నవీన్ పరిస్థితిని, అతని స్నేహితులు రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ని కలిసి, పూర్తి విషయం తెలియజేయగా, వెంటనే ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ స్పందించి, హాస్పిటల్ యాజమాన్యంతో ఫోన్లో మాట్లాడి, ఆ 5 లక్షల రూపాయలను మాఫీ చేయించి, బాబు డెడ్ బాడీని వారి తల్లిదండ్రులకు ఇవ్వాలని కోరగా, హాస్పిటల్ యాజమాన్యం వారి విన్నపాన్ని పరిగణలోకి తీసుకొని, అయిదు లక్షల రూపాయలను మాఫీ చేసి, ఆ బాబు డెడ్ బాడీని వారి తల్లిదండ్రులకు అప్పజెప్పడం జరిగింది.ఇట్టి విషయంలో వెనువెంటనే స్పందించి, సహాయం అందించిన రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ని సోమవారం మధ్యాహ్నం క్యాంపు కార్యాలయంలో కలిసి కృతజ్ఞతలు తెలిపిన నవీన్ స్నేహితులు.

## రామయ్యనహట్టి లో టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్



గుడిబండ (జనం రిపోర్టర్) :మండల పరిధిలోని రామయ్యనహట్టి గ్రామం నందు యూత్ టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ సోమవారం నిర్వహించారు ఈ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా మాజీ సర్పంచ్ శ్రీనాథ్ చేతుల మీదుగా ప్రారంభించారు ఈ కార్యక్రమం రెండో తేదీ వరకు నిర్వహించబడును కావున అధిక సంఖ్యలో క్రీడాకారులు క్రికెట్ జంటలు పాల్గొని క్రికెట్ టోర్నమెంట్ విజయవంతం చేయాలని క్రికెట్ టోర్నమెంట్ అసోసియేషన్ తెలియజేశారు ఈ కార్యక్రమం అన్నదాత ఎస్ సిద్దేశ్ డీలర్ల,విన్నర్ కు 15 వేలు రూపాయలు రన్నర్ కు 8వేలు రూపాయలు బహుమతులు అందజేస్తామని శ్రీ శివ చిత్రలింగేశ్వర క్రికెట్ అసోసియేషన్ ఆర్గనైజేషన్,ఈరచిక్కప్ప, తిప్పేస్వామి,ఫోన్,నెంబర్ :7799004302,8008670045, 8978440366 తెలియజేశారు ఈ ప్రారంభోత్సవంలో విచ్చేసిన జై గొల్లహట్టి గోవింద, దొడ్డన్న,తిప్పేస్వామి,ఫీల్డ్అసిస్టెంట్లురమేష్, చంద్ర,శివన్న,మంజునాథ్, సిద్ధలింగ చంద్రశేఖర్,తదితరులు పాల్గొన్నారు

# ఏప్రిల్ 3న కేబినెట్ విస్తరణ
# సామాజిక న్యాయం దిశగా అడుగులు



సిటీ ఇంచార్జ్ అనిల్ కుమార్, (జనం రిపోర్టర్) :తెలంగాణలో మంత్రివర్గ విస్తరణకు రంగం సిద్ధమైనట్టు కనిపిస్తోంది. ఏప్రిల్ 3న కేబినెట్ విస్తరణ ఉంటుందని తెలుస్తోంది. ఇప్పటికే దీనికి సంబంధించిన ఏర్పాట్లు పూర్తైనట్టు సమాచారం. ఉగాది పర్వదినం రోజున సీఎం రేవంత్ రెడ్డి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో భేటీ అయ్యారు. కొత్తగా నలుగురు లేదా ఐదుగురిని మంత్రివర్గంలోకి తీసుకునే అవకాశం ఉంది. మంత్రులతో పాటు డిప్యూటీ స్పీకర్, చీఫ్ విప్ పదవుల భర్తీకి సైతం కసరత్తు చేస్తున్నారు. ప్రాతినిధ్యం లేని జిల్లాల నుంచి నేతలకు కేబినెట్లో చోటు దక్కే ఛాన్స్ ఉంది. ఇక గతంలో హామీ ఇచ్చిన మరో ఇద్దరికి సైతం బెర్త్ దక్కే అవకాశం ఉంది. ఇద్దరు రెడ్లు, ఇద్దరు బీసీ, ఒక ఎస్సీ నేతను ఎంపిక చేసినట్లు సమాచారం. బీసీ ముదిరాజ్ కోటాలో వాకాటి శ్రీహరి పేరు విన్పిస్తోంది. ఇక ఉమ్మడి నిజామాబాద్ జిల్లా నుంచి సుదర్శన్‌రెడ్డి, ఎస్సీ కోటాలో వివేక్, హామీలో భాగంగా రాజగోపాల్‌రెడ్డికి కేబినెట్‌లోకి తీసుకునే అవకాశం కన్పిస్తోంది.తెలంగాణ కాంగ్రెస్ లో క్యాబినెట్ విస్తరణ హడావిడి మొదలైంది. ఉగాది లేదా ఏప్రిల్ మూడవ తేదీన కేబినెట్ విస్తరణ ఉండొచ్చన్న ప్రచారం జరుగుతోంది కేబినెట్ విస్తరణలో బెర్త్ కోసం.. ఎందరో ఆశావహులు ఎంతో ఆశగా ఎదురు చూస్తున్నారు. ఇందులోనూ సామాజిక వర్గాల వారీగా ఎవరికి వారు తమ తమ ప్రయత్నాలు ముమ్మరంగా కొనసాగిస్తున్నారట. ఈ విస్తరణలో ఆరు ఖాళీలు మాత్రమే ఉండటంతో.. డిమాండ్ భారీగా ఉందట.వివిధ సామాజిక వర్గాల వారి నుంచి సముచిత ప్రాతినిథ్యం కోసం ఒత్తిడి తీవ్రంగా పెరుగుతోందట. మరీ ముఖ్యంగా మాదిగ, లంబాడ, మున్నూరు కాపు, యాదవ వంటి సామాజిక వర్గాల ఎమ్మెల్యేలు మంత్రి పదవుల కోసం గట్టిగానే పోరాడుతున్నారట. తెలంగాణ కేబినెట్ విస్తరణలో చోటు దక్కించుకోవడం కోసం ఎస్సీ, ఎస్టీ ఎమ్మెల్యేలు తమకు ప్రాతినిధ్యం కల్పించాలని తీవ్ర యత్నాలు సాగిస్తున్నారట. ఇప్పటికే అధిష్టానం పెద్దలకు రాష్ట్రంలోని ముఖ్య నాయకులు లేఖలు రాస్తున్నారట. మాదిగ సామాజిక వర్గానికి చెందిన ఆరుగురు ఎమ్మెల్యేలు ఇటీవల కాంగ్రెస్ హై కమాండ్ కి లేఖలు రాశాట. తమ వర్గానికి కేబెట్ లో చోటు కల్పించాలని కోరారట.2024 లోక్ సభ ఎన్నికల్లో నాగర్ కర్నూల్, పెద్దపల్లి, వరంగల్ వంటి ఎస్సీ రిజర్వుడు స్థానాల్లో మాదిగ వర్గానికి ఒక్క ఎంపీ సీటు కూడా ఇవ్వలేదు కాబట్టి.. కేబినెట్ విస్తరణలో మరో ఛాన్స్ ఇవ్వమండీ అంటూ వీరు తీవ్ర యత్నం సాగిస్తున్నారట.ఈ కేబినెట్ విస్తరణలో వివేక్ పేరు ప్రముఖంగా వినిపించడంతో.. మాదిక సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్యేలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారట. మాల సామాజికవర్గానికి చెందిన వివేక్ కు మంత్రి పదవినిస్తే తమకు అన్యాయం జరుగుతుందంటూ.. మాదిగ సామాజికవర్గ ఎమ్మెల్యేలు తీవ్ర ఆవేదన చెందుతున్నారట. మరో వైపు.. రాష్ట్ర జనాభాలో సుమారు 45 లక్షల పైచిలుకు మాదిగలున్నారు. అందుకే తమకు మరో ఛాన్స్ కల్పించాలని వీరు కోరుతున్నారట. ఇప్పటికే మాదిగ సామాజిక వర్గం నుంచి దామోదర రాజనరసింహ ప్రాతినిథ్యం వహిస్తుండగా.. ఆ వర్గానికి చెందిన మరొకరికి అవకాశమిస్తే.. ఈవర్గానికి పార్టీ నుంచి సరైన సంకేతాలను పంపినట్టు అవుతుందని వీరు అంటున్నారట.ప్రస్తుతం కేబినేట్‌లో ఆరుగురికి మాత్రమే ఛాన్స్ ఉండటంతో.. లాంబాడా నుంచి మరొకరికి అవకాశమివ్వాలని కోరుతున్నారట.. ఈ లిస్టులో ఫస్ట్ ప్లేస్ లో దేవరకొండ ఎమ్మెల్యే బాలూ నాయక్ పేరు ప్రముఖంగా వినిపిస్తోందట. ఇక సెకండ్ ప్లేస్ లో డోర్నకల్ ఎమ్మెల్యే రాం చంద్రు నాయక్ పేరు వినిపిస్తోందట.ప్రస్తుతం రాంచంద్రు నాయక్ ప్రభుత్వ విప్ గా ఉన్నారు. అంతేగానీ కేబినేట్ లో లంబాడా సామాజిక వర్గం నుంచి ఎవరూ లేరు. దీంతో ఎస్టీల్లోని లంబాడా వర్గానికి చెందిన నేతకు తప్పక అవకాశమివ్వాలని కోరుతున్నారట ఈ వర్గం నేతలు. ఐతే బాలూ నాయక్ కి మాత్రం డిప్యూటీ స్పీకర్ పదవి కట్టబెట్టే అవకాశాలున్నట్టు తెలుస్తోంది. ఇదే జరిగితే లంబాడాలకు కేబినెట్ లో చోటు దక్కేనా? అన్న ప్రశ్న వినిపిస్తోంది.ఏది ఏమైనా లాంబాడాలకు కేబినేట్ లో చోటు కల్పించాల్సిందే అంటూ.. ఈ వర్గం నేతలు.. రౌండ్ టేబుల్ సమావేశాలు పెట్టుకుని మరీ డిమాండ్ చేస్తున్నారు. ఇక్కడితో ఆగకుండా ఢిల్లీకి సైతం లేఖలు రాస్తున్నారు. ఎస్సీ, ఎస్టీ వర్గాల వారు చేస్తున్న ఈ తీవ్ర యత్నాలు ఫలించేనా? మాదిగ సామాజిక వర్గానికి మరో పదవి దక్కేనా? లంబాడాలకు డిప్యూటీ స్పీకర్ పదవితో సరిపెట్టేనా? ఏం జరగనుంది? అన్న ఉత్కంఠభరిత వాతావరణం నెలకొంది.మొత్తంగా తెలంగాణ కేబినెట్ విస్తరణలో సామాజిక వర్గ న్యాయం పాటించేలా తెలుస్తోంది. ఎన్నికల హామీలను నెరవేర్చే దిశగా.. పార్టీ వ్యూహాత్మకంగా ముందుకు సాగేలా కనిపిస్తోందంటున్నారు. మరి ఈ పరిస్థితుల నడుమ ఈ సామాజిక వర్గాల యత్నాలు ఎంత వరకూ ఫలిస్తాయో తెలియాలి. ఏప్రిల్ మొదటి వారం వరకూ వేచి చూడాల్సిందేనంటున్నారు.

# సీఎం గారు మీకు మానవత్వం లేదా

జుట్టు పట్టుకుని గొడ్డులాగా బాదుతారా..?

కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్



(జనం రిపోర్టర్) :సిటీ ఇంచార్జ్ అనిల్ కుమార్, హైదరాబాద్, మర్చి 31: అప్పులు తెచ్చి భూములమ్మితే తప్ప పాలించే పరిస్థితి లేదా ఆ మాత్రానికి మీరెందుకు కేఏ పాల్ కు అప్పగించినా అదే పనిచేస్తారు కదా, ఇంత జరుగుతుంటే విద్యా కమిషన్ ఏం చేస్తోంది. వాళ్ల నోళ్లెందుకు మూతపడ్డాయి, హెచ్ సీయూ ఘటనపై తక్షణమే విచారణ జరపాలి బాధ్యులైన పోలీసులపై చర్యలు తీసుకోవాలి.సన్నబియ్యం కార్యక్రమంలో ప్రధాని ఫోటో ఏది?రేషన్ బియ్యం ఖర్చులో రూ.10 వేల కోట్లకుపైగా ఖర్చు చేసేది కేంద్రమేరాష్ట్ర ప్రభుత్వ వాటా రూ.2 వేల కోట్లు మాత్రమే, కిలోకు రూ.40లు చెల్లిస్తోంది మేమే... మీరు భరించేది కిలోకు రూ.10 మాత్రమే, ఈ విషయంలో మోదీ ప్రభుత్వం గొప్పదా రాష్ట్ర ప్రభుత్వం గొప్పదా, అయినా కేంద్ర సహకారంపై ఎందుకు నోరు విప్పరు. జీహెచ్ఎంసీ లోకల్ బాడీ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్, మజ్లిస్ ఒక్కటైనయ్.. మజ్లిస్ ను గెలిపించేందుకే కాంగ్రెస్, బీఆర్ఎస్ పోటీ చేయడం లేదు.ఈ మూడు పార్టీల కుట్రలను తెలంగాణ సమాజం గమనించాలి100 శాతం బీజేపీ పోటీ చేయాలన్నదే ఆలోచన త్వరలోనే పార్టీ నిర్ణయం ప్రకటిస్తుంది.గ్రూప్ 1 పరీక్షల్లో అవకతవకలపై విద్యార్థుల్లో అభ్యంతరాలున్నాయివెంటనే న్యాయ విచారణ జరపండిమెరిట్ విద్యార్థులందరికీ న్యాయం చేయాలన్నదే బీజేపీ డిమాండ్బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ...హైదరాబాద్ సెంట్రల్ వర్సిటీ భూములను రక్షించేందుకు ఆందోళన చేస్తున్న విద్యార్థులపై పోలీసుల విచక్షణారహితంగా లాఠీఛార్జ్ చేయడంపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ నిప్పులు చెరిగారు. ముఖ్యమంత్రికి కనీస మానవత్వం లేదా? హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల రక్షణ కోసం విద్యార్థులు ఆందోళన చేస్తుంటే.. వాళ్లను గొడ్డును బాదినట్లు బాదుతారా? అమ్మాయిలని చూడకుండా జుట్టుపట్టుకుని గుంజుకుపోయి చితకబాదుతారా? ఇదేం పద్దతి? భూములు అమ్మకుంటే రాష్ట్రాన్ని పాలించే పరిస్థితి లేదా? భూములన్ని వేల కోట్లు సంపాదించి దండుకోవడమే మీ పనా? రాబోయే తరాలకు గజం భూమి కూడా ఉంచకుండా చేస్తారా? ఇదేం పాలన? అంత మాత్రాన మీరెందుకు. కేఏ పాల్ కు అప్పగించినా అదే పని చేస్తారు కదా అంటూ మండిపడ్డారు. బీజేపీ రాష్ట్ర పదాధికారులు, జిల్లా అధ్యక్షుల సమావేశంలో పాల్గొనేందుకు పార్టీ రాష్ట్ర కార్యాలయానికి విచ్చేసిన బండి సంజయ్ ఈ సందర్భంగా మీడియా అడిగిన పలు ప్రశ్నలకు సమాధానాలిచ్చారు.ఆయనేమన్నారంటే. అందరికీ ఉగాది, శ్రీరామనవమి శుభాకాంక్షలు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీలో విద్యార్థులపై పోలీసులు చేసిన లాఠీఛార్జీ చూసి బాధపడని వాళ్లు లేరు. ప్రతి ఒక్కరికి కళ్లల్లో నీళ్లు తిరిగాయి. కాంగ్రెస్ వాళ్లు మాత్రం ఏదో గొప్ప పనిచేశామని అనుకుంటున్నారు. ఈ విషయంలో ముఖ్యమంత్రికి కనీస మానవత్వం లేనట్లుంది. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ భూముల రక్షణ కోసం విద్యార్థులు ఆందోళన చేస్తుంటే.. వాళ్లను గొడ్డును బాదినట్లు బాదుతారా, అమ్మాయిలని చూడకుండా జుట్టు పట్టుకుని గుంజుకుపోయి చితకబాదుతారా ఇదేం పద్దతి, భూములు అమ్మకుంటే రాష్ట్రాన్ని పాలించే పరిస్థితి లేదా, ఈనెల జీతాలివ్వాలంటే భూములు అమ్మాల్సిందేనా, భూములన్ని వేల కోట్లు సంపాదించి దండుకోవడమే మీ పనా రాబోయే తరాలకు గజం భూమి కూడా ఉంచకుండా చేస్తారా ఇదేం పాలన, ఏబీవీపీ విద్యార్థులు ఆందోళన చేస్తుంటే రూముల్లో దూరి కొడతారా, రాత్రివేళ ఇష్టమొచ్చినట్లు కొట్టి అరాచక పాలన చేస్తారా లాఠీఛార్జ్ చేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలి. మొత్తం ఘటనపై విచారణ జరపాలి. ఇంత జరుగుతుంటే విద్యా కమిషన్ ఏం చేస్తోంది, వాళ్లంతా విద్య గురించి మాట్లాడేవాళ్లు కదా, కమ్యూనిస్టు భావజాలంతో కొట్లాడతామని చెప్పుకుంటారు కదా, మరి వాళ్ల నోళ్లెందుకు మూతపడ్డాయి. వేల కోట్లకు భూములమ్మితే మీకు కూడా కమీషన్లు వస్తున్నాయని మౌనంగా ఉన్నారా స్పష్టం చేయాలి.అసలు వర్సిటీ భూములు అమ్మాల్సిన కర్మ ఏంది అమ్మడానికి మీరెవరు, అభివృద్ధి పేరుతో భూములను అమ్మి పాలించడానికి మీరెందుకు, కేఏ పాల్ కు అప్పగించినా అదే పని చేస్తారు కదా మరి అప్పులు తెచ్చి, భూములు అమ్మి, ప్రజల ఆస్తులను అమ్ముతామని ఎన్నికలకు ముందే ఎందుకు చెప్పలేదు, చెబితే ఒక్క ఓటు కూడా పడకపోయేది కదా? అందుకే హెచ్ సీయూ భూముల అమ్మకాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలి.ఈ విషయంలో విద్యార్థులు చేస్తున్న ఆందోళనకు భారతీయ జనతా పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తోంది.మెరిట్ విద్యార్థులకు అన్యాయం జరగకుండా న్యాయ విచారణ జరపాలని డిమాండ్ చేస్తున్నాం.

## పెదకాకానిలో పందులు దొంగతనం .....సుమారు
## రెండు లక్షల రూపాయలు విలువ చేసే పందులను ఎత్తుకెళ్లిన దొంగలు



పెదకాకాని((జనం రిపోర్టర్) :పెదకాకాని మండలంలో భ్రమరాంబ కాలనీ ప్రక్కన ఉన్న ఖాళీ స్థలాల్లో పందుల పెంపకం కొంతమంది యువకులు పెంచుతున్నారు వారి ఆదాయం పందుల మీద ఆధారపడి జీవనోపాధిగా జీవిస్తూ నిరంతరం పందులకు ఆహారం పెట్టుకుంటూ వాటిని పెంచే ప్రయత్నం చేసుకుంటున్నారు ఈ క్రమంలో గత మార్చి 9 వ తారీఖున అర్ధరాత్రి సమయంలో గుర్తు తెలియని దుండగులు వ్యక్తులు కొంతమంది సుమారుగా 12 పందులను ఒక్కొక్కటి కింట పైచీలుకు బరువు ఉన్న వాటిని గుర్తుతెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లిన సంఘటన శంకర్ కంటి ఆసుపత్రి ఎదురుగల భ్రమరాంబ కాలనీ రోడ్ లు చోటుచేసుకుంది లేటుగా ఈ విషయంపై విలేకరులకు వారి ఆవేదనను వ్యక్తం చేసుకున్నారు పెంపకం దారులు అధికారులు కలిసిన ప్రయోజనం లేదని విలేకరుల ముందు వారి ఆవేదన వ్యక్తం చేశారు అయితే ఒక్కొక్క దాని విలువ 20 నుంచి 25 వేల మధ్య ఉంటుందని వాళ్ళు ఆవేదన చెందుతున్నారు వాటి పెంపకం కోసం సుమారుగా లక్ష రూపాయలు పైనే ఉంటుందని ఆ పంపకం దారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి వారికి నష్టపరిహారం చెల్లించే విధంగా ఎవరైతే దొంగతనం చేశారు ఆ దొంగిలించారు వారిను అరెస్టు చేసి పందులను తిరిగి అప్పగించాలని మాకు జీవనోపాదిగా ఉన్నటువంటి చివరి దశలో మంచి రేటు వచ్చే సమయంలో మాకు ఉపయోగకరంగా ఉన్న వాటిని దొంగిలించటం బాధాకరంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు దొంగిలించిన వాళ్లని పోలీసులు దొంగలను పట్టుకొని దొంగిలించబడిన వాటిని పట్టుకోవాలని వారు వేడుకుంటున్నారు ఈ క్రమంలో మేము అనేక అప్పులు పాలై మా కుటుంబ సభ్యులు ఆవేదన చెందుతున్నామని మా ఆవేదను వ్యక్తం చేస్తున్నామన్నారు కనుక మా ఆవేదనను అర్థం చేసుకొని అధికారులు మా నష్టపరిహంగా దొంగిలించబడినటువంటి వారిని పట్టుకుని వాటి విలువను మాకు చెల్లించాలని ఆవేదన వెలపుచ్చుకున్నారు ఒక సామాన్య మధ్యతరగతి చెందిన ఒక ఎస్ .టి .కుటుంబానికి చెందినటువంటి వారం కాబట్టే మాకు న్యాయం జరగలేదని ఈ పందుల పెంపకం వాళ్ళుం వృత్తిని కొనసాగిస్తున్న పరిస్థితుల్లో ఇలాంటి సంఘటన మమ్మలని కోలుకోని దెబ్బతీసే విధంగా ఈ విధంగా చేయటం వల్ల నష్టపోయామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇది కేవలం దీని మీద అవగాహన ఉన్నవాళ్లు ఇలాంటి దొంగతనాలు పాల్పడుతున్నారని వాళ్లు భావిస్తున్నారు అయితే వారిని తొందరగా పట్టుకొని నష్టపరిహారం చెల్లించే విధంగా పోలీసులు చొరవ తీసుకోవాలని లేని పక్షంలో మా కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఉంటుందని వాళ్ళు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు వారి మాట్లాడుతూ మేము ఐదు సంవత్సరాలుగా ఇక్కడ ఈ పందులు పెంపకం చేస్తున్నాము ఈ స్థలంలో భ్రమరాంబ కాలనీ పక్క స్థలంలో పర్మిషన్తో తో వారిని రిక్వెస్ట్ చేసుకొని ఏదైతే పందులు పెంపకం నడుస్తుందో ఈ ఐదు సంవత్సరాలలో ఎప్పుడు కూడా ఇలాంటి పరిస్థితి మాకు ఎదురవలేదని వాళ్ళ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు దీనివల్ల మేము ఆర్థికంగా చాలా నష్టపోతున్నామని తక్షణమే అధికారులు దీనిపైన స్పందించి ఒక ఎస్.టి . కులానికి చెందిన వారం కాబట్టి ఎరుకల కులానికి చెందిన వారముగా మా ఆవేదనను ఏ ఒక్క అధికారి పట్టించుకోకపోవడం లేదని ఆవేదనగా ఉందని తక్షణం మా ఆవేదన అర్థం చేసుకొని పై అధికారులు దీనిపైన చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నాం ఈ కార్యక్రమంలో నష్టం కలిగిన పందుల పెంపకం దారులు కాంట్రగుంట కిషోర్ కుమార్. కాంట్రగుంట సాంబశివరావు. కట్ట వీరయ్య. మీరు ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు

## భక్తి శ్రద్ధలతో ముస్లింలు రంజాన్ పర్వదిన వేడుకలు



గుడిబండ (జనం రిపోర్టర్) :మండల కేంద్రంలో రంజాన్ (ఈద్ ముబారక్) వేడుకలను ముస్లిం సోదరులు సోమవారం ఘనంగా జరుపుకున్నారు. నెల రోజులపాటు ఉపవాస దీక్షలో ఉండి సోమవారం ఆఖరి రోజు కావడంతో ముస్లిం సోదరులు చిన్న పెద్ద తాయతర్మం లేకుండా ఈద్ ముబారక్ ప్రాంతానికి ర్యాలీగా తరలి వెళ్లి నమాజ్ గుట్ట వద్ద దర్గా ప్రాంతంలో ఉన్న ఈద్గా మైదానాల్లో మత పెద్దల ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు అనంతరం ఒకరికి ఒకరు ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు ముస్లిం తదితర సోదరులు పాల్గొన్నారు



## పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివని-
# కళా బంధు చిక్కాల బాలాజీ రావు



నందలూరు, (జనం రిపోర్టర్) : మండలంలోని నాగిరెడ్డిపల్లె మేజర్ గ్రామపంచాయతీలో పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికుల సేవలు వెలకట్టలేనియని కళాబందు చిక్కాల బాలాజీ రావు కొనియాడారు. ఆదివారం నాడు బాలాజీ రావు సతీమణి స్వర్గీయ చిక్కాల జయలక్ష్మి స్మారకార్థం నాగిరెడ్డి పల్లె గ్రామ పంచాయతీ లో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు 17 మందికి ఉగాది పండుగను పురస్కరించుకుని నూతన వస్త్రాలు కొనుగోలు నిమిత్తం ఒక్కొక్కరికి వెయ్యి రూపాయలు నగదును ముఖ్య అతిథి నాగిరెడ్డి పల్లె గ్రామ పంచాయతీ సర్పంచ్ జంబు సూర్య నారాయణ మరియు దాత చిక్కాల బాలాజీ రావుల చేతుల మీదుగా స్థానిక లైబ్రరీ నందు నిర్వహించిన కార్యక్రమంలో అందజేశారు. అనంతరం సర్పంచ్ జంబు సూర్య నారాయణ మాట్లాడుతూ దాతృత్వం కొందరికే వుంటుందని, అటువంటి వారిలో బాలాజీ రావు ఒకరని, పారిశుద్ధ్య కార్మికుల సేవలు గుర్తించి వారికి వస్త్ర దానం చేయడం ఆనందదాయకం అని ఆయన్ను అభినందించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రోపాధ్యాయ సంఘం రాష్ట్ర కన్వీనర్ అల్లం అశోక్ కుమార్ మాట్లాడుతూ బాలాజీ రావు ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం కార్మికుల దినోత్సవం మేడే నాడు పంచాయతీ లోని పారిశుద్ధ్య కార్మికులందరికీ నూతన వస్త్రాలు అందజేస్తామని, అలాగే పదవ తరగతి పరీక్షలలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివి అత్యధిక మార్కులు సాధించిన ముగ్గురు విద్యార్థులకు కూడా నగదు పారితోషికం అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ఆకుల చలపతి, గాయకులు బాలసుబ్రహ్మణ్యం స్వామి, విశ్రాంత రైల్వే ఉద్యోగి చామంచి పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

# అల్లం అశోక్ కుమార్ కు ఉగాది పురస్కారం



నందలూరు,(జనం రిపోర్టర్) :అన్నమయ్య జిల్లా రాయచోటి నందు నిర్వహించిన ఉగాది సంబరాలలో భాగంగా నిర్వహించిన కవి సమ్మేళనం లో పాల్గొన్న నందలూరు కి చెందిన ఉపాధ్యాయుడు అల్లం అశోక్ కుమార్ కు ఉగాది పురస్కారం అందజేశారు. అన్నమయ్య జిల్లా కలెక్టర్ ఆహ్వానం మేరకు శనివారం నాడు కవి సమ్మేళనం లో పాల్గొన్న అల్లం అశోక్ కుమార్ ను కలెక్టర్ చామకూరి శ్రీధర్ మరియు ఎస్పీ విద్యాసాగర్ నాయుడు చేతుల మీదుగా పట్టు శాలువా, పూలమాల, జ్ఞాపిక తో సన్మానించడం జరిగింది. ఈయన ప్రస్తుతం పెనగలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు గణిత ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సంక్షేమం - స్వర్ణాంధ్ర ప్రదేశ్ సాకారం పై వచన కవితను వినిపించి ప్రశంసలు అందుకున్నారు. ఈ పురస్కారం నందలూరు వాసి కి దక్కడం ఎంతగానో సంతోషించదగ్గ, గర్వించదగ్గ విషయమని ఎస్ టి యు నందలూరు మండల శాఖ అధ్యక్ష్య, కార్యదర్శులు ఎస్ ఎమ్డీ షఫీవుల్లా, లీలా కృష్ణయ్య, జిల్లా నాయకులు మోహన్ రాజు, సంజీవ్ ప్రసాద్, రవిశంకర్ రెడ్డి, భరత్ కుమార్, నరసింహా రావు , జేవీ రమణ, మండల నాయకులు మహేశ్వర బాబు, మార్కండేయ రెడ్డి, వెంకటేష్, సురేష్ బాబు, శివ ఫణీంద్ర లు హర్షం వ్యక్తం చేశారు. పలువురు సాహితీవేత్తలు, సాహిత్యాభిలాషులు, ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు.

## శ్రీ మంచాలమ్మ
## అమ్మవారిని దర్శించుకున్న మేడా విజయ శేఖర్ రెడ్డి



నందలూరు,(జనం రిపోర్టర్) :మండలంలోని ఆడపూరు గ్రామంలో వెలిసిన శ్రీ మంచాలమ్మ దేవత జాతర మహోత్సవంలో భాగంగా గ్రామస్తులు, ఆలయ కమిటీ సభ్యులు పిలుపుమేరకు ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మేడా విజయ శేఖర్ రెడ్డి పాల్గొన్నారు. ఆదివారం నాడు స్థానిక ఎన్డీఏ కూటమి నాయకులతో కలిసిఆలయానికి విచ్చేసిన ఆయనకు జాతర కార్యనిర్వాహకులు, ఆలయ కమిటీ సభ్యులు స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికి పూలమాలలు వేసి శాలువాతో సత్కరించి, సన్మానించారు. అనంతరం ఆలయ పూజారులు ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నందలూరు మండలం మాజీ ఎంపీపీ భువన బోయిన లక్ష్మీ నరసయ్య, రాజంపేట అగ్రికల్చర్ మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ ఎద్దుల విజయసాగర్,నాగిరెడ్డిపల్లి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ జంబు సూర్యనారాయణ,ఆడపూరు సర్పంచ్ భాస్కర్ రెడ్డి, టంగుటూరు పెంచలయ్య, మదన్ మోహనపురం సర్పంచ్ చుక్క యానాది, ఆడపూరు బాబు,దిలీప్,జయచంద్ర రెడ్డి, పాటూరు శ్రీను, శంకర,శంకర్ రాజు, నీలిపల్లి రెడ్డయ్య, బద్దిరెడ్డి,టంగుటూరు గుజ్జుల ఈశ్వరయ్య,గుగ్గిల సుబ్బరాయుడు, చుక్క పుల్లయ్య, నీటి సంఘం అధ్యక్షుడు చుక్క కొండయ్య,స్కూల్ కమిటీ చైర్మన్ తోకల వెంకటరమణ,చుక్క వెంకటేశు ,చింతకాయల వెంకటరత్నం,నందిమపల్లి నీటి సంఘం అధ్యక్షుడు పాలగిరి మల్లీ,బీగాల బాబు,మండెం నాగరాజు ఎల్లమ్మరాజు పల్లి సుబ్బారెడ్డి, తెదేపా పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామప్రజలు అభిమానులు భారీ ఎత్తున పాల్గొన్నారు.



# భక్తి శ్రద్ధలతో రంజాన్ పండుగ



నందలూరు, (జనం రిపోర్టర్) :మండలంలోని ముస్లిం సోదరులు భక్తి, శ్రద్ధలతో సోమవారం నాడు రంజాన్ పండుగను జరుపుకున్నారు. ఈ పవిత్ర రంజాన్ మాసంలో 30 రోజులు కటిక ఉపవాసం ఆచరించి పవిత్ర ఖురాన్ గ్రంధాన్ని పటిస్తూ తమ సంపాదనలో జకాత్, పిత్రా, ధన ధాన్యములను పేదరికంలో ఉన్న వారికి దానం చేస్తూ ఈ పవిత్ర రంజాన్ పండుగను ఎంతో పవిత్రంగా ముస్లిం సోదరులు అందరూ ఎంతో సంతోషంగా జరుపుకున్నారు. తెల్లవారుజాము నుంచి మసీదులు,ఈద్గా మైదానాలలో ముస్లిం సోదరులు ఒకరినొకరు ఆలింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు నిర్వహించారు. ప్రతి ఒక్కరు సుఖ సంతోషాలతో సంతోషకర జీవితాన్ని గడపాలని ప్రార్థించారు.

# ఉషశ్రీ చరణ్ నమోదుచేసిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలి



మడకశిర (జనం రిపోర్టర్) ::వైఎస్ఆర్సిపి జిల్లా ఎస్సీ సెల్ జమానపల్లి మూర్తి మాట్లాడుతూ స్థానిక ఉప ఎన్నికలలో రామగిరి ఎంపీపీ ఉప ఎన్నిక భాగంగా వైయస్సార్ పార్టీ గుర్తుపై గెలిచినటువంటి ఎంపీటీసీలను కూటమి ప్రభుత్వం వారు పోలీసుల సమక్షంలోనే పార్టీ ఎంపీటీసీలను అదుపులో ఉంచుకొని ఎలక్షన్ జరగనీయకుండా అడ్డంకులు సృష్టిస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్న సందర్భంలో జిల్లా పార్టీ అధ్యక్షురాలుగా ఉషాశ్రీ చరణ్ అక్కడికి వెళ్లి మా ఎంపీటీసీ లను ఎందుకు మీరు అదుపులో ఉంచుకున్నారు అక్కడ ఎంపీపీ ఎలక్షన్ జరగాలి అని ప్రశ్నించినందుకు వైఎస్ఆర్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఉషాశ్రీ చరణ్ మరియు ఉమ్మడి అనంతపురం జిల్లా పరిషత్ చైర్మన్ బోయ గిరిజమ్మ రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి మరియు రాప్తాడు నియోజకవర్గం స్థానిక నాయకులపై అక్రమ కేసులు పెట్టడం చూస్తే విడ్డూరంగా ఉన్నది అక్కడ పోలీసులు ప్రవర్తించిన తీరు చూస్తే ఇరు పార్టీల వారికి రక్షణ కల్పించాల్సింది పోయి ఒకే పార్టీకి కొమ్ముకాస్తూ మా నాయకుల పైన అక్రమ కేసులు బనాయించడం ఎంతవరకు సభావంని ఈ కూటమి ప్రభుత్వ పెద్దలను ప్రశ్నిస్తు రామగిరి ఎంపీపీ ఉప ఎన్నిక సజావుగా జరిగేందుకు ఎలక్షన్ కమిషన్ మరియు పోలీస్ ఉన్నత అధికారులు చర్యలు తీసుకోవాలని మా నాయకులపై అక్రమ కేసులు వెంటనే ఎత్తివేయాలని సత్య సాయి జిల్లా వైయస్సార్ పార్టీ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు నరసింహమూర్తి డిమాండ్ చేశారు

## ముస్లిం సోదరులకు
## రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన కాడిగారి రాజశేఖర్ రెడ్డి



రంగారెడ్డి జిల్లా (జనం రిపోర్టర్) :పవిత్ర రంజాన్ పర్వదినం సందర్భంగా మండల పరిధిలోని మహాలింగాపురం గ్రామంలోని ముస్లిం సోదరులతో కలిసి రంజాన్ వేడుకలో పాల్గొని, శుభాకాంక్షలు తెలిపిన పిఏసి ఎస్ డైరెక్టర్ కాడిగారి రాజశేఖర్ రెడ్డి. సోమవారం రోజు ఆయన సొంత గ్రామమైన మహాలింగపురం గ్రామంలోని ముస్లిం సోదరులతో కలిసి పవిత్ర రంజాన్ వేడుకలో పాల్గొన్నారు. ప్రతి ఒక్క ముస్లిం సోదరులతో కలిసి ఆప్యాయతగా పలకరిస్తూ రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... ముస్లిం సోదరులందరూ సంతోషంగా, ఆహ్లాదకరమైన వాతావరణంలో రంజాన్ వేడుకలు జరుపుకోవడం ఆనందంగా ఉందని, రంజాన్ మాసం అనేది ప్రతి ఒక్క ముస్లిం సోదరుని జీవితంలో ఎంతో పవిత్రమైందని అన్నారు. ఎంతో నిష్టగా రంజాన్ మాసంలో ఉపవాస దీక్ష చేసిన ముస్లిం సోదరులందరికీ తన తరుపున హృదయపూర్వక రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.

# రంజాన్ పండుగ అందరి పండుగ



నందలూరు, (జనం రిపోర్టర్) :రంజాన్ పండుగ పేద, ధనిక అనే బేధం లేకుండా అందరూ కలిసి మెలసి చేసుకునే పండుగ అని నందలూరు మండల మైనారిటీ నాయకులు షేక్ మౌలా, పటాన్ మెహర్ ఖాన్ లు అన్నారు. ఆదివారం నందలూరు మండలంలోని నాగిరెడ్డిపల్లి మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలోని గాంధీ నగర్, రాజంపేట లోని ఈడిగా పాలం మరియు ఇన్ఫాంట్ పాఠశాల ప్రాంతలలో నిరుపేదలైనటువంటి ముస్లిం మైనారిటీలు 10 మందికి రంజాన్ తోఫా ను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంతో పవిత్రమైన రంజాన్ మాసంలో నందలూరు మండలంలో పేద, ధనిక అనే భేదము లేకుండా ప్రతి ముస్లిం కుటుంబం రంజాన్ పండుగను సంతోషంగా జరుపుకోవాలని మంచి ఉద్దేశంతో ఈ రంజాన్ తోఫా కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని అన్నారు. రంజాన్ పండుగను అందరూ సంతోషంగా జరుపుకునేందుకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. తమ స్నేహితులు, బంధువులు, ఉద్యోగస్తులు, వ్యాపారస్తులు, పార్టీలకతీతంగా నాయకుల సహాయ సహకారాలతో పేద కుటుంబాలను ఎంపిక చేసి వారికి పండుగకు కావాల్సినటువంటి 15 రకాల సరుకులను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో పాలు పంచుకున్న ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఇంకా మేము చేయబోయే కార్యక్రమాలకు ప్రతి ఒక్కరు మంచి మనసుతో సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్న ప్రతి ఒక్కరూ అల్లా దయవల్ల వారు సుఖసంతోషాలతో ఉండాలని మా తరుపున అల్లాను ప్రార్థిస్తామని తెలియజేశారు.

# పవన్, లోకేష్ ఫ్లెక్సీకి పాలాభిషేకం



మొగల్తూరు,మార్చి31. జనం రిపోర్టర్: మొగల్తూరు అభివృద్ధికి సంకల్పించిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, గ్రామంలోని ఉన్నత పాఠశాల అభివృద్ధికి నిధులు మంజూరు చేసిన విద్యాశాఖామంత్రి నారా లోకేష్ చిత్ర పాఠాలకు సోమవారం విద్యాకమిటి, కూటమి నాయకులు పాలాభిషేకం చేశారు మొగల్తూరు మొగల్తూరు ఉన్నత పాఠశాలకు రూ.1.71లు నిధులు మంజూరు అయిన సందర్భంగా మొగల్తూరు ఉన్నత పాఠశాలలో సోమవారం సాయంత్రం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉప మ ఖ్యమంత్రి పవన్ కల్యాణ్, విద్యాశాఖామంత్రి లోకేష్, ఎమ్మెల్యే నాయకర్ కలిగియున్న ఫ్లెక్సీ కి పాలాభిషేకం చేశారు. ఈసందర్భంగా పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ మొగల్తూరు అభివృద్ధి గ్రామ సభలో తీసుకున్న వినతి ఆధారంగా 24 గంటల్లోనే ఉన్నత పాఠశాలకు నిధులు మంజూరు చేసిన పవన్, లోకేష్లకు గ్రామస్థులంతా రుణపడి ఉంటామన్నారు. గ్రామ సభలో ఇచ్చిన వినతులు త్వరిత గతిన పరిష్కారం అవుతాయన్న ఆశాబావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ కొల్లాటి విశాలాక్షీ, వైస్ చైర్మన్ గాది సత్తిబాబు, ప్రధానోపాధ్యాయుడు వర్ధమాన రవిశంకర్ సర్కార్, సర్పంచ్ పడవల మేరీ సత్యనారాయణ, ఉప సర్పంచ్ బోణం నర్సింహరావు, కూటమినాయకులు కలిదిండి కుమార్ బాబు, మామిడిశెట్టి సత్యనారాయణ, కొల్లాటి గోపి, ,మెట్ల రాంబాబు, లక్కు బాబి, వాటాల దుర్గరాజు, కొప్పాడి నాగరాజు, కైలా సుబ్బారావు, దేశంశెట్టి శ్రీను, ముక్కు పుల్లయ్య, మెండి రాజేష్, లక్కు బాలాజీ, దూసనపూడి దొరబాబు, ముక్కు గిరి, దాసరి కృష్ణాజీ, వెలిది పుల్లారావు,వాటాల.కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## : ఘనంగా విశ్వావసు నామ ఉగాది వేడుకలు
### ఆలయాల్లో ప్రత్యేక పూజలుపంచాంగ శ్రవణాలు పాల్గొన్న భక్తులు





నర్వ /అమరచింత/ వనపర్తి జిల్లా ప్రతినిధి(జనం రిపోర్టర్) : ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం నారాయణపేట జిల్లా నర్వ, అమరచింత మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని పాతర్ చేడు,రాజు పల్లి,రాయికోడు, సిపూర్,కల్వాల్,యాంకి,పెద్ద కడుమూర్,నాగిరెడ్డిపల్లి, లంకాల,రాంపూర్,ఉందే కోడ్ తదితర గ్రామాల్లో ఉగాది పండగ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.విశ్వావసు నామ సంవత్సరంలో ప్రజలు ఆయురారోగ్యాలతో ఉంటారని వేద పండితులు పంచాం గం పఠించి,రాశుల ఫలితాలు వివరించారు.మండలం తోపాటు రాంపూర్,పెద్ద కడుమూరు,లంకాల,ఉందే కోడు తదితర దేవాలయాల్లో పంచాంగ శ్రవణాన్ని పఠించారు. అమరచింత మండల కేంద్రంలోని ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద ప్రముఖ సిద్ధాంతి శివానంద్ పంచాంగ శ్రవణాన్ని వినిపించారు.ఈ సందర్భంగా ఉగాది పచ్చడి పంపిణీ చేశారు.దేవాలయాల్లో ఉదయం నుంచిసాయంత్రం వరకు భక్తులు ప్రత్యేక పూజలు అర్చనలు,అభిషేకాలు,సహస్రనా మార్చన,హెూమాల వంటి ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, భక్తులు,మహిళలు పాల్గొన్నారు.

### నమాజ్ చేస్తున్న ముస్లింలపై పూల వర్షం కురిపించిన హిందువులు




నార్పల(జనం రిపోర్టర్) : భారతదేశ వ్యాప్తంగా ముస్లింలు ఈద్-ఉల్-ఫితర్ వేడుకలు ఆనంద్ ఆనందోత్సాహాలతో జరుపుకుంటున్నారు, అయితే రాజస్థాన్ రాష్ట్రం జైపూర్ లో రంజాన్ వేల ఆసక్తికర ఘటన చోటు చేసుకుంది జైపూర్ లోని ఢిల్లీ రోడ్డులో ఉన్న ఈద్గా వద్ద రోడ్డుపై ముస్లిం సోదరులు భారీ సంఖ్యలో వచ్చి నమాజ్ చేస్తుండగా హిందూ ముస్లిం ఐక్యత కమిటీ ఆధ్వర్యంలో కాషాయ దుస్తులు ధరించిన హిందువులు మేడ పై నుంచి వారిపై పూల వర్షం కురిపించారు..

# 1 కాదు, 2 కాదు..
# 10 ప్రభుత్వ ఉద్యోగాలు..



సింగనమల(జనం రిపోర్టర్) : ఒక ప్రభుత్వ ఉద్యోగం సాధించడమే కష్టం అవుతున్న ఈ రోజుల్లో భూపాలపల్లి గుంటూరుపల్లికి చెందిన .గోపీకృష్ణ 10 ఉద్యోగాలు సాధించారు. తాజాగా, రిలీజ్ చేసిన గ్రూప్-1 ఫలితాల్లో 70వ ర్యాంకర్గా నిలిచారు. ఈయన ఇప్పటి వరకు 7 కేంద్ర, 3 రాష్ట్ర ప్రభుత్వ కొలువులు సాధించారు. ప్రస్తుతం గోపి మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్గా ట్రైనింగ్ పొందుతున్నారు. త్వరలో గ్రూప్-1 పోస్టులో జాయిన్ అవుతానని చెప్పారు..

# సమయం లేదు మిత్రమా ...
# తాగండి ... ఉగండి ... చావండి

## జిల్లా, అనంతపురం,,
## సింగనమల,
## కాంసెన్సీ, నార్పల మండలం,

నార్పల గ్రామంలో(జనం రిపోర్టర్) : యదేచ్చగా మద్యం విక్రయాలు.రాత్రి 11:30 సమయంలో యాదేచ్చగా మద్యం విక్రయాలు పట్టించుకోని ఎక్సైజ్ అధికారులు.ప్రతి రోజు ఇదే విధంగా మద్యం దుకాణం అర్ధరాత్రి వరకు తెరిచే ఉంటుంది అంటు స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.రాష్ట్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం 10 గంటల వరకే మద్యం అమ్మకాలు జరపవలసిన దుకాణదారులు కానీ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా మద్యం విక్రయాలు జరుగుతున్న సింగనమల కాంసెన్సీ నార్పల మండలం లోని సింధూర వైన్స్.నీకు దిక్కు ఉన్న చోట చెప్పుకోపో అంటు ప్రశ్నించిన రిపోర్టర్ పై తిరగపడుతున్న సింధూర వైన్స్మన అనంతపూర్ డిస్టిక్ సింగనమలలో కనిపించని ఎక్సైజ్ అధికారులు ... ఉన్నట్టా లేనట్టా...?అధికారులకు వైన్స్ షాపు నుండి ముడుపులు అందుకోవటమే ఇందుకు కారణవ... ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అర్ధరాత్రి వరకు మద్యం అమ్మకాలు జరుపుతున్న సింధూర, వైన్స్ పై చర్యలు తీసుకుంటారు లేదో వేచి చూడాల్సి ఉంది.

# సినిమా చిత్రం

## ఈ వారం చిత్రాలు.. కంటెంట్ లో ఏది బెస్ట్ అంటే..?



ఎప్పటిలాగే ఈ వారం కూడా థియేటర్లలో వివిధ సినిమాలు రిలీజ్ అయిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఎగ్జామ్స్ టైమ్ అయినా.. పలు చిత్రాలు విడుదలయ్యాయి. రాబిన్ హుడ్, మ్యాడ్ స్క్వేర్, ఎంపురాన్, వీర ధీర సుర మూవీలు సందడి చేశాయి. మరి ఆ సినిమాలు ఎలా ఉన్నాయి? వంటి పలు విషయాలపై అనాలిసిస్ మీకోసం..అయితే ఈ వారం రిలీజ్ అయిన వాటిలో కంటెంట్ పరంగా బెస్ట్ ఆప్షన్ విక్రమ్ వీర ధీర శూర అని అంతా చెబుతున్నారు. తంగలాన్ తర్వాత విక్రమ్ నటించిన ఆ సినిమాను ఎస్ యూ అరుణ్ కుమార్ తెరకెక్కించారు. ఎస్ జే సూర్య, దుషార విజయన్ తదితరులు నటించిన ఆ మూవీ.. కంటెంట్, సినిమాటిక్ వాల్యూస్ పరంగా పర్వాలేదు అని అంటున్నారు.అదే సమయంలో మూవీలో కాస్త తమిళ పైత్యం ఎక్కువైందని, అందుకే తెలుగు ప్రజలు పెద్దగా ఆసక్తి చూపించకపోయే అవకాశం ఉందని అభిప్రాయపడుతున్నారు. క్రిటిక్స్ కు పెద్దగా ఎక్కలేదు కానీ, ఒక వర్గం ఆడియన్స్ కు మాత్రం బాగా నచ్చిందని చెబుతున్నారు. ఖైదీ మూవీ అంత కాకపోయినా.. అలానే అనిపిస్తుందని అంటున్నారు.అయితే నితిన్ రాబిన్ హుడ్, సూపర్ హిట్ మూవీ సీక్వెల్ మ్యాడ్ స్క్వేర్ కూడా రిలీజ్ అయిన విషయం తెలిసిందే. వెంకీ కుడుముల రాబిన్ హుడ్ ను తెరకెక్కించగా.. మ్యాడ్ స్క్వేర్ కు కళ్యాణ్ శంకరే దర్శకత్వం వహించారు. రెండు సినిమాలకు కూడా తెలుగు ఆడియన్స్ నుంచి పర్వాలేదు కొన్ని నవ్వుల కోసం అనే టాక్ వస్తుంది అని చెప్పాలి. రెండు చిత్రాలు కూడా కొన్ని నవ్వులు పూయిస్తున్నాయి.అదే సమయంలో రెండు మూవీల్లో కొన్ని నెగిటివ్స్ ఉన్నా.. కామెడీ పరంగా మాత్రం పర్వాలేదు అనే చెప్పాలి. స్టోరీ విషయంలో ఇంకాస్త వర్క్ చేయాల్సిందని రివ్యూస్ వస్తున్నాయి. మరోవైపు, మోహన్ లాల్, పృథ్వీరాజ్ సుకుమారన్ నటించిన ఎంపురాన్ మూవీ.. భారీ హైప్, బిల్డప్ మధ్య రిలీజ్ అయిన విషయం అందరికీ తెలిసిందే.కానీ ఎంపురాన్ లో ఇప్పుడు బిల్డప్ ఎక్కువ, కంటెంట్ తక్కువ అని అనేక మంది అభిప్రాయపడుతున్నారు. ఎన్నో అంచనాలు క్రియేట్ చేసినా.. వీక్ మూవీగా మారిందని చెబుతున్నారు. మోహన్ లాల్ కు ఉన్న క్రేజ్ వల్ల మాలీవుడ్, ఓవర్సీస్ లో వసూళ్లు గట్టిగానే వస్తున్నాయని అంటున్నారు. అదే మూవీ బాగుంటే బ్లాక్ బస్టర్ రేంజ్ లో దూసుకుపోయేదని అంచనా వేస్తున్నారు. అయితే మాలీవుడ్ తోపాటు ఓవర్సీస్ లో ఎంపురాన్ కు కలెక్షన్లు బాగానే వస్తున్నాయన్నమాట. కానీ కంటెంట్ పరంగా చూసుకుంటే మాత్రం విక్రమ్ వీర ధీర శూరనే టాప్ అని అనేక మంది అభిప్రాయపడుతున్నారు. ఆ తర్వాత రాబిన్ హుడ్, మ్యాడ్ స్క్వేర్ అని చెబుతున్నారు. మరి మీరు ఏ ఏ సినిమాలు చూశారు? మీకు ఏది నచ్చింది?



## బుచ్చిబాబుకు 'మెగా' క్లాస్?






ఉప్పెన సినిమాతో సెన్సేషన్ క్రియేట్ చేసిన దర్శకుడు బుచ్చిబాబు సానా. అతడికది తొలి చిత్రం. అందులో నటించిన హీరో హీరోయిన్లు కూడా కొత్త వాళ్లు. అయినా ఆ చిత్రం వంద కోట్లకు పైగా వసూళ్లు సాధించింది. దీంతో బుచ్చిబాబుతో సినిమా చేయడానికి పెద్ద స్టార్లు రెడీ అయ్యారు. ముందు జూనియర్ ఎన్టీఆర్‌తో తన సినిమా ఓకే అయింది. కానీ ఏవో కారణాలతో అది ముందుకు కదల్లేదు. ఐతేనేం రామ్ చరణ్‌తో 'పెద్ది' సినిమా పట్టాలెక్కింది. ఈ సినిమా కథ గురించి విజయ్ సేతుపతి, శివరాజ్ కుమార్ లాంటి వాళ్లు ఒక రేంజిలో ఎలివేషన్ ఇవ్వడంతో మెగా అభిమానులు ఎంతో ఎగ్జైట్ అయ్యారు. కానీ మొన్న రామ్ చరణ్ పుట్టిన రోజు కానుకగా రిలీజ్ చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్లు మాత్రం అంచనాలకు తగ్గట్లు లేవనే అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. 'పుష్ప'లో బన్నీ లుక్‌కు దగ్గరగా చరణ్ లుక్ కనిపించడంతో అసంతృప్తి తప్పలేదు. 'పెద్ది' ఫస్ట్ లుక్స్‌కు సోషల్ మీడియాలో ఎక్కువగా నెగెటివ్ ఫీడ్ బ్యాక్ వచ్చిందని మెగా ఫ్యామిలీ పీఆర్ టీం గుర్తించింది. ఈ నేపథ్యంలో చిరు-చరణ్ క్యాంప్ నుంచి అసంతృప్తి తప్పలేదని తెలుస్తోంది. ఫస్ట్ లుక్ రిలీజయ్యాక బుచ్చిబాబుకు 'మెగా' క్లాస్ తప్పలేదని సమాచారం. చిరు సైతం ఈ లుక్స్ విషయంలో అసంతృప్తి వ్యక్తం చేశాడట. ఐతే సుకుమార్, చరణ్ సహా అందరికీ చూపించి వాళ్లు ఓకే అన్నాకే లుక్స్ రిలీజ్ చేసిన బుచ్చిబాబు.. ఇప్పుడు ఏం మాట్లాడాలో తెలియని స్థితికి చేరుకున్నాడట. ఐతే ఫస్ట్ లుక్స్ విషయంలో మిశ్రమ స్పందన నేపథ్యంలో అతను ఎక్కువ నిరాశపడకుండా టీజర్ గ్లింప్స్ మీద ఫోకస్ పెట్టాడు. 20 సెకన్ల నిడివితో ఉగాది కానుకగా ఆదివారం సాయంత్రం ఈ గ్లింప్స్ రిలీజ్ కానుంది. ఇంతకుముందు 'కల్కి' ఫస్ట్ లుక్ రిలీజైనపుడు ట్రోలింగ్ జరగ్గా.. టీజర్ వచ్చాక అదంతా కొట్టుకుపోయింది. అలాగే 'పెద్ది' టీజర్ గ్లింప్స్ వస్తే ఇప్పుడున్న నెగెటివిటీ అంతా పక్కకు వెళ్లిపోతుందని బుచ్చిబాబు ధీమాగా ఉన్నట్లు సమాచారం.

## 'దేవర' విలన్ ఖరీదైన దొంగతనం



బాలీవుడ్ స్టార్ సైఫ్ అలీ ఖాన్ ఇప్పటి వరకు ఎన్నో యాక్షన్ సినిమాల్లో హీరోగా నటించాడు. అంతే కాకుండా పలువురు హీరోలు నటించిన యాక్షన్ సినిమాల్లో కీలక పాత్రల్లో నటించడం ద్వారా యాక్షన్ హీరోగా, నటుడిగా పేరు సొంతం చేసుకున్నాడు. అయితే 'జ్యువెల్ థీఫ్' కోసం సైఫ్ చేసిన యాక్షన్ చాలా స్పెషల్ అని, ఆయన కెరీర్‌లోనే చాలా స్పెషల్‌గా నిలిచి పోతుందని యూనిట్ సభ్యులు చెబుతున్నారు. కూకీ గులాటీ, రాబీ గ్రెవాల్ సంయుక్తంగా రూపొందించిన 'జ్యువెల్ థీఫ్' సినిమా బాలీవుడ్ ప్రేక్షకుల్లో అంచనాలు పెంచుతోంది. థియేట్రికల్ రిలీజ్ స్కిప్ చేసిన మేకర్స్ డైరెక్ట్ ఓటీటీ రిలీజ్‌కి ప్లాన్ చేసిన విషయం తెల్సిందే. ఓటీటీ స్ట్రీమింగ్ కోసం సైఫ్ ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. హాలీవుడ్ సూపర్ హిట్ సిరీస్ మనీ హీస్ట్‌కు తెలుగు వర్షన్ అన్నట్లుగా 'జ్యువెల్ థీఫ్' సినిమా రూపొందింది అంటూ ప్రచారం చేస్తున్నారు. సైఫ్ అలీ ఖాన్ ఈమధ్య కాలంలో ఎక్కువగా క్యారెక్టర్ ఆర్టిస్టుగా, విలన్ పాత్రల్లోనే నటిస్తున్నాడు. కానీ ఈ సినిమాలో లీడ్ రోల్‌లో నటించడంతో ఆయన అభిమానులకు ఈ సినిమా చాలా స్పెషల్ కానుంది. కొన్ని కారణాల వల్ల ఈ సినిమాను థియేట్రికల్ రిలీజ్ స్కిప్ చేసి ఓటీటీ స్ట్రీమింగ్‌కి రెడీ చేశారు. సినిమా కథ మొత్తం ఒక ఖరీదైన వజ్రం దొంగతనం చుట్టూ తిరుగుతుంది. ఆ ఖరీదైన దొంగతనం చేసింది ఎవరు? చేయించింది ఎవరు అనే విషయాలు సినిమాకు మెయిన్ పాయింట్ కానున్నట్లు చెబుతున్నారు. సైఫ్ అలీ ఖాన్ గత ఏడాది తెలుగు ప్రేక్షకుల ముందుకు 'దేవర' సినిమాతో విలన్‌గా వచ్చిన విషయం తెల్సిందే.

సినిమా బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని సొంతం చేసుకుంది. దేవర సినిమాలో సైఫ్ అలీ ఖాన్ పోషించిన పాత్రకు మంచి మార్కులు దక్కాయి. అంతే కాకుండా దేవర పార్ట్ 2 లో సైఫ్ పాత్ర మరింత ఆసక్తికరంగా ఉండబోతుంది అంటూ మేకర్స్ చెబుతున్నారు. చాలా రోజుల తర్వాత సైఫ్ లీడ్ రోల్‌లో రూపొందిన సినిమా కావడంతో బాలీవుడ్‌లో ఒక వర్గం ప్రేక్షకులు పెద్దగా ఆసక్తి కనబర్చడం లేదు. కానీ సినిమా స్ట్రీమింగ్ మొదలు అయిన తర్వాత కచ్చితంగా సక్సెస్ టాక్ దక్కించుకుంటే అన్ని వర్గాల ప్రేక్షకులు చూసేందుకు ఆసక్తి చూపిస్తారని మేకర్స్ నమ్మకంగా ఉన్నారు. బాలీవుడ్‌లో ఇటీవల పఠాన్, వార్ వంటి సూపర్ హిట్ యాక్షన్ కమర్షియల్ సినిమాలను రూపొందించిన సిదార్థ్ ఆనంద్ 'జ్యువెల్ థీఫ్' సినిమాను భారీ బడ్జెట్‌తో నిర్మించాడు. ఆయన ఈ సినిమా కథపై వర్క్ చేశాడని, వార్ సినిమా రేంజ్‌లో భారీ యాక్షన్ సన్నివేశాలు ఈ సినిమాలో ఉంటాయనే నమ్మకంను ఇండస్ట్రీ వర్గాల వారు వ్యక్తం చేస్తున్నారు.ం

ఈ సినిమాలో సైఫ్ అలీ ఖాన్‌తో పాటు జైదీప్ అహ్లావత్, కునాల్ కపూర్, నికితా దత్తాలు కీలక పాత్రలో కనిపించబోతున్నారు. ఏప్రిల్ 25 నుంచి నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ కానుంది. ఇలాంటి భారీ యాక్షన్ థ్రిల్లర్ సినిమాలను థియేటర్‌లో చూస్తే బాగుంటుంది కదా అనే అభిప్రాయంను కొందరు వ్యక్తం చేస్తున్నారు. ఓటీటీలో సూపర్ హిట్ అయితే కనీసం వారం అయినా బిగ్ స్క్రీన్‌పై ఈ సినిమా స్క్రీనింగ్ అవుతుందేమో చూడాలి.

## కన్నప్పకు సడన్ బ్రేక్.. క్షమించండి అంటూ విష్ణు క్లారిటీ!

పాన్ ఇండియా స్థాయిలో అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందుతోన్న సినిమా కన్నప్ప. విష్ణు మంచు టైటిల్ రోల్ పోషిస్తున్న ఈ చిత్రంపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. శివుడి భక్తుడైన కన్నప్ప కథను భారీ బడ్జెట్, టాప్ టెక్నికల్ విలువలతో రూపొందించేందుకు ప్రయత్నిస్తున్నారు. అక్షయ్ కుమార్, ప్రభాస్ వంటి స్టార్ హీరోల ప్రత్యేక పాత్రలతో ఈ ప్రాజెక్ట్‌ను ఊహించని స్థాయిలో తీర్చిదిద్దేందుకు మేకర్స్ ఎంతో శ్రమిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్ కు మంచి రెస్పాన్స్ వచ్చింది. అలాగే శివుడి సాంగ్ తో పాటు మరో లవ్ సాంగ్ కూడా మంచి రెస్పాన్స్ అందుకుంటోంది. అలాగే ఎప్పటికప్పుడు పోస్టర్స్ తో కూడా పాజిటివ్ వైబ్స్ క్రియేట్ అయ్యేలా చేస్తున్నారు. తప్పకుండా సినిమా బాక్సాఫీస్ వద్ద సెన్సేషన్ క్రియేట్ చేస్తుందని మేకర్స్ నమ్మకంతో ఉన్నారు. అసలైన ప్లాన్ ప్రకారం కన్నప్ప ఏప్రిల్ 25న విడుదల కావాల్సింది. కానీ తాజాగా విష్ణు మంచు తన సోషల్ మీడియా ద్వారా అధికారికంగా ఒక ప్రకటనను జారీ చేశారు. ఇందులో ఆయన ఫ్యాన్స్‌కు ప్రేక్షకులకు ఓ సారీ చెప్పారు. "ఈ ప్రయాణం గొప్పదైంది. కానీ ఒక కీలక ఎపిసోడ్‌కి అవసరమైన %ఎఖీఙ% వర్క్ కోసం కొన్ని వారాలు టైం కావాలి. అందుకే రిలీజ్ కొద్దిగా వాయిదా వేస్తున్నాం," అని పేర్కొన్నారు.విష్ణు మాట్లాడుతూ, ఈ సినిమా లార్డ్ శివుడికి అంకితంగా తెరకెక్కుతోందని, అందుకే ప్రతీ ఫ్రేమ్‌ని అత్యున్నత ప్రమాణాలతో డిజైన్ చేస్తున్నామని చెప్పారు. పబ్లిక్‌లో ఉన్న అంచనాలకు తగ్గట్టుగా ఫినిషింగ్ ఇవ్వాలంటే కొన్ని విసిష్టమైన గ్రాఫిక్స్ వర్క్ అవసరం అవుతుందనీ, క్వాలిటీ విషయంలో రాజీ పడలేమని ఆయన స్పష్టంగా తెలిపారు. అదే ఈ ఆలస్యానికి కారణమని తెలిపారు. ఈ ప్రకటనతో ఒక్కసారిగా ప్రేక్షకులలో కొంత నిరాశ నెలకొన్నా, కథనంగా చూస్తే విష్ణు తీసుకున్న ఈ నిర్ణయం సాహసోపేతమైనదే. పర్ఫెక్ట్ కంటెంట్ తో, ప్రేక్షకులకు మరిచిపోలేని విజువల్ ట్రీట్ అందించాలనే ఉద్దేశంతో విష్ణు టీం పనిచేస్తోంది. మొత్తానికి, కన్నప్ప ఆలస్యం అయిందన్న వార్తతో పాటు ఒక ధృఢమైన నమ్మకాన్ని విష్ణు తన పోస్ట్ ద్వారా ఇస్తున్నాడు. అది ఎంత ఆలస్యమైనా, ఫలితం మాత్రం అద్భుతంగానే ఉంటుందని తెలిపారు. ఇక త్వరలోనే మేకర్స్ కొత్త విడుదల తేదీని ప్రకటించనున్నారు.





Dear Fans
Well-Wishers
and
Movie Lovers

Bringing #KANNAPPA to life has been an incredible journey, and we are committed to delivering a cinematic spectacle that meets the Highest Standards. To ensure this, we need a few more weeks to perfect a key episode requiring extensive VFX work. This means the release of the project will be a bit delayed.

We sincerely regret the wait and understand the anticipation surrounding this film. I truly appreciate your patience and support it means everything to us. Kannappa is a tribute to Lord Shiva's greatest devotee, and we want to present it in the most extraordinary way possible.

Our team is working tirelessly and we promise it will be worth it. We'll be back soon with an update and the New Release Date!

Thank you for standing with us.

Har Har Mahadev
Vishnu Manchu

KANNAPPA

## కిల్లింగ్ లుక్స్‌తో మిల్కీ బ్యూటీ



తమన్నా ఇండస్ట్రీలో అడుగు పెట్టి రెండు దశాబ్దాలు కావస్తుంది. 2005లో శ్రీ సినిమాతో టాలీవుడ్ ప్రేక్షకులకు పరిచయం అయిన ముద్దుగుమ్మ అప్పటి నుంచి ఇప్పటి వరకు ఎన్నో సూపర్ హిట్ సినిమాల్లో నటించడంతో పాటు ఎన్నో ప్రత్యేక పాటల్లోనూ నటించిన విషయం తెల్సిందే. హీరోయిన్‌గా మిల్కీ బ్యూటీ ఈమధ్య కాస్త స్లో అయినప్పటికీ సోషల్ మీడియాలో మాత్రం క్రేజ్ ఏమాత్రం తగ్గలేదు. ఈమె ఇప్పటికీ వరుసగా సినిమాలు చేయడంతో పాటు వెబ్ సిరీస్‌ల్లో నటించడంతో పాటు మ్యూజిక్ వీడియోలను సైతం వదలడం లేదు. ఈమె చేసిన ఐటెం సాంగ్స్‌కి మంచి స్పందన వచ్చిన నేపథ్యంలో ముందు ముందు మరిన్ని చేసే అవకాశాలు ఉన్నాయి. సినిమాలు, వెబ్ సిరీస్‌లు ఇలా అన్ని చోట్ల తన ప్రతిభను చూపిస్తూ తమన్నా ప్రేక్షకులకు వినోదాన్ని పంచుతూనే ఉంది. ఆకట్టుకునే అందంతో పాటు మంచి ఫిజిక్‌తో సినిమాల్లో నటించడం ద్వారా ప్రేక్షకులకు వినోదాన్ని పంచుతూ వస్తుంది. స్కిన్ షో చేసిన పాత్రలతోనే కాకుండా నటనకు ఆస్కారం ఉన్న పాత్రల్లోనూ నటించడం ద్వారా తమన్నాకు మంచి గుర్తింపు దక్కింది. ప్రస్తుతం ఈమె ఓదెల 2 సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు రెడీ అవుతోంది. ఆ సినిమాలో లేడీ అఘోరి పాత్రలో నటించడం ద్వారా సర్‌ప్రైజ్ చేయబోతుంది. అఘోరి పాత్రలో నటించేందుకు తమన్నా ఎలా ఒప్పుకుందంటూ కొందరు ఆశ్చర్యం వ్యక్తం



చేస్తున్నారు. సినిమాలతో ఎంత బిజీగా ఉన్నప్పటికీ ఇలాంటి ఫోటో షూట్స్‌తో తమన్నా సోషల్ మీడియాలో సందడి చేస్తూనే ఉంటుంది. ఈసారి మిల్కీ బ్యూటీ కవ్వించే చూపులతో చంపేస్తోంది. వయసు పెరిగినా కొద్దీ తమన్నా మరింత అందంగా కనిపిస్తుందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ఈ స్థాయిలో మిల్కీ బ్యూటీ అందంగా కనిపిస్తున్న నేపథ్యంలో స్టార్ హీరోలు ఈమెను ఎందుకు పట్టించుకోవడం లేదు అంటూ కొందరు ఆమె అభిమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరో పదేళ్ల పాటు తమన్నా వరుసగా సినిమాలు చేసేంత సత్తా ఉంది. స్టార్ హీరోలకు పోటీగా ఆమె డాన్స్ చేయగలదు, కొత్త హీరోయిన్స్‌కి పోటీగా అందంగా కనిపించగలదు అంటూ ఈ ఫోటోలు చూస్తే నిరూపితం అవుతుందని నెటిజన్స్ అంటున్నారు. మిల్కీ బ్యూటీ తమన్నా ముందు ముందు బాలీవుడ్‌లోనూ బిజీ కావడం కోసం ప్రయత్నాలు చేస్తుంది. వెబ్ సిరీస్‌ల్లో నటించడం ద్వారా నటిగా తనలోని కొత్త యాంగిల్‌ను ప్రేక్షకుల ముందు పెట్టే ప్రయత్నాలు చేస్తుంది. మొత్తంగా తమన్నా ఇండస్ట్రీలో మరో పదేళ్ల పాటు ఇదే జోష్‌తో కొనసాగే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. అందమైన తమన్నా ఫోటోలు ఎప్పుడు ఇన్‌స్టాలో షేర్ చేసినా వైరల్ అవుతాయి. ఈసారి కూడా మిల్కీ బ్యూటీ తమన్నా తన అందంతో వైరల్ అవుతోంది. ఆకట్టుకునే అందంతో పాటు స్టైలింగ్ విషయంలో తమన్నా ఎప్పుడూ జాగ్రత్తగా ఉంటుంది. ఈసారి కూడా బ్లాక్ డ్రెస్‌లో మెరిసి పోతున్న తమన్నాకి నెటిజన్స్ ఫిదా అవుతున్నారు.

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, Printed at M/S MARPU PUBLICATION,# /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15, NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.). Cell:9398156948,REG.RNI: APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com